

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 248 పేజీలు: 12 వెల: 6.50


ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే: ఖమేనీ

సిఎం నివాసం ఖాళీ చేసిన కేజ్రీవాల్

9వ

## దద్దరిల్లిన దండకారణ్యం

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



### 36 మంది నక్సల్స్ హతం

వార్షికోత్సవాల వేళ మావోయిస్టులకు ఎదురు దెబ్బ

ఏకె 47, పెద్ద సంఖ్యలో తుపాకులు, మందుగుండు స్వాధీనం

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఘటన

మృతుల సంఖ్య పెరిగే అవకాశం



**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని మావోయిస్టులకు కంచుకోట ప్రాంతమైన అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకర పోరు జరిగింది. ఈ పోరులో సుమారు 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొంతమంది మావోయిస్టులకు గాయాలైనట్లు తెలిసింది. మావోయిస్టులు 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంలో ఆ దిశగా అడుగులు వేశారు. దండకారణ్యంలోని అటవీ ప్రాంతాలలో భారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ క్రమంలో అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో మావోల డెన్‌పై దాడికి దాగారు. ఛత్తీస్‌ఘడ్ లోని మావోయిస్టులపై మరోసారి భద్రతా బలగాలు విరుచుకుపడ్డాయి. నారాయణ్‌పూర్ దంతెవాడజిల్లా సరిహద్దు అటవీప్రాంతమైన అబూజ్‌మడ్ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో నారా యణపూర్ దంతెవాడజిల్లాలకు చెందిన సీఆర్‌పీఎఫ్ కోబ్రాడీఆర్జీ బస్తర్ ఫైటర్స్ >>2

### మావోయిస్టు ఖిల్లాను బద్దలు కొట్టిన పోలీసు బలగాలు

## తిరుమల లడ్డూపై స్వతంత్ర 'సిట్'



### కల్తీ నెయ్యి వివాదంపై తాజా దర్యాప్తు

ఐదుగురు సభ్యులతో ఏర్పాటుకు సుప్రీం కోర్టు ఆదేశం

సిబిఐ నుంచి ఇద్దరు, ఎపి ప్రభుత్వం నుంచి ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ నుంచి ఒకరు

సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి. జస్టిస్ కెవి విశ్వనాథ్‌న్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సిబిఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకు >>2

## మన్యం జిల్లాలో వ్యాపించిన అతిసార ఇద్దరు మృతి?

**పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబరు 4 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో అతిసార వ్యాధి విజృంభిస్తోంది. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో అతిసార వ్యాధితో ఇద్దరు మృతి చెందినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన సీతన్న, బంగారమ్మ అనే వృద్ధులు అతిసార వ్యాధిన బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందారని గ్రామస్తులు చెబుతున్నారు. వీరికి మంగళవారం వాంతులు, విరోచనాలు అవడంతో చికిత్స నిమిత్తం సాలూరు ఆస్పత్రికి తరలించారు. అయితే, మరింత మెరుగైన వైద్యం కోసం ఇరువురినీ విశాఖలోని కేజీహెచ్‌కి తరలించారని కూడా గ్రామస్తులు చెబు తున్నారు. కాగా ఇరువురూ చికిత్స పొందుతూ మృతి చెందడంతో >>2

## 1.75 లక్షల ఉద్యోగాలు లక్ష్యంతో

# 175 మైక్రో పార్కులు

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతి ఆదాయం,అర్జన విధానాలను పటిష్టం చేసుకున్నప్పుడే సాధ్యమవుతుందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఉండవల్లిలోని తన కార్యాలయంలో ఎంఎస్ఎంఈ నూతన పాలసీ, ఆదాయ ఆర్జనల శాఖలు,ధాన్యం సేకరణలపై వరుస సమీక్షలు నిర్వహించారు.ప్రభుత్వం ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సం దర్భంగా ఆయన చర్చింరారు..జీఎస్టీ వసూళ్ళ విషయంలో అలసత్వం వద్దన్నారు..జీఎస్టీ ఎగవేత జరుగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.జీఎస్టీ క్లైమ్‌ల విషయంలోను అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఎక్సైజ్,గనుల వంటి శాఖలను అప్పటినేతలు తమ సొంత ఆదాయాలును పెంచుకునేలా వ్యవహరించారన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేని పాలసీలను అమలు చేస్తునే, ఆదాయం పెంచేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేసారు. ఆదాయార్జన శాఖల్లో ఉన్నలూప్ హోల్స్‌ను సరిచేసుకుంటే మరింత ఆదాయంబబ వస్తుందని అభిప్రాయపడ్డారు.ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలో ప్రభుత్వం పూర్తి మార్పులు తీసుకుని వస్తోందని >>2



శుక్రవారం ఎంఎస్ఎంఇ నూతన పాలసీపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు కొండపల్లి, భరత్

ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పథకాలు

జిఎస్టీ వసూళ్లలో అలసత్వం వద్దు

రాష్ట్ర స్థాయిలో ఐదు గ్లోబల్ ట్రేడ్ సెంటర్ల ఏర్పాటు

ఎంఎస్ఎంఇ కొత్తపాలసీపై సమీక్షలో సిఎం చంద్రబాబు

## లిక్కర్ షాపుల కోసం 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు వచ్చాయి. నోటిఫికేషన్ జారీ చేసిన మొదటిరోజైన మంగళవారం 200రాగా గత రెండు రోజుల్లో 2800కు పైగా అందాయి. ఇప్పటి వరకు రుసుముల రూపంలో రూ.60 కోట్లు సమకూరాయి. ఈ నెల తొమ్మిది వరకు గడువు ఉండగా చివరి 3 రోజుల్లో ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశముంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3396 మద్యం దుకాణాలు 12 స్మార్ట్ స్టోర్స్‌లకు లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ సోమవారం అర్థరాత్రి నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. విశాఖలో గరిష్టంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అత్యల్పం ఎక్సైజ్ శాఖ నోటిపై చేసిన 3396 దుకాణాల్లో 2261 మండలాల్లోనే ఏర్పాటు చేయనుంది. నగరపాలక సంస్థల పరిధిలో 511 పురపాలక సంఘాల్లో 499 నగర పంచాయతీల్లో 125 చొప్పున నోటిపై చేసింది. అత్యధికంగా విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలో 136, గుంటూరు 52 చొప్పున ప్రకటించింది. >>2

## క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా రవినాయుడు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనను ఈ స్థాయికి ప్రోత్సహించి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికారంసంస్థ చైర్మన్‌గా అనిమిని రవి నాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ క్రీడా ప్రాంగణ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. బాధ్యతతో ముందుకు సాగుతానని ఈ గౌరవం నాతో భాగస్వాములైన వారందరికీ దక్కిన గౌరవమని చైర్మన్ తెలిపారు. తన వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కకిరి కృతజ్ఞతలు తెలిపారు. ఒక పక్కన అవినీతిపై ఉక్కు పదం మోపుతూ మరో పక్కన క్రీడల అభివృద్ధికి పాటుపడతానని అదేవిధంగా ఎవరైతే క్రీడారంగంలో రాణించలేక ఇబ్బంది పడుతున్నారో వాళ్లందర్నీ గుర్తించి రాష్ట్ర జాతీయ స్థాయిలో ముందుకు సాగేలా మంచి శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతిభావంతులను వెలికి తీస్తామని >>2

## రాజధాని అమరావతికి

# కొత్త రైల్వే లైన్

టిడిపి ఎంపీల భేటీలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఆర్థిక సంవత్సరంలో అన్ని విభాగాల్లో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని రైల్వేస్ జీఎం అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ద.మ.రైల్వేపరిధిలో ప్రస్తుతం రూ.21వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయన్నారు. విజయవాడలోని రైల్వే ఈటీటీసీ కేంద్రంలో ఏపీలో రైల్వే పెండింగ్ ప్రాజె >>2




శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపీలు కేశినేని చిన్ని,వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నాగరాజు

## దర్యాప్తునకు సహకరించండి

### సజ్జలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై మూకుమ్మడి దాడి కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ వైకాపా నేత, గత ప్రభుత్వంలో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ధర్మాసనం అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దర్యాప్తునకు సహకరించాలని సజ్జలను హైకోర్టు ఆదేశించింది. ప్రధాన బెయిల్‌పై విచారణ ఈ నెల 25కి వాయిదా పడింది. తెదేపా కార్యాలయంపై దాడి ఘటనలో నాకు ఎలాంటి సంబంధమూ లేదు. ఈ కేసులో సహ నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా నన్ను 120వ నిందితుడిగా చేర్చారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాడ్డక వైకాపా నేతలు, కార్యకర్తలను వేధిస్తున్నారు. అదే క్రమంలో నాపైనా కేసు పెట్టారు >>2

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### వైభవంగా బ్రహ్మోత్సవాలు



శుక్రవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**తిరుమల,అక్టోబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకొండపై నిరంతరం గోవిందనామంమాత్రమే ప్రతి ధ్వనించాలని, స్వామి వారి పవిత్రతను కాపాడటానికి ఎప్పుడూ ముందుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. భక్తుల కోసం టిటిడి అధికారులు అనేక కార్యక్రమాలు, అభివృద్ధి సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. అన్నప్రసాదం, పారిశుధ్యం వంటి సౌకర్యాలు మెరుగపరిచార్నారు. రాష్ట్రప్రజలపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించానన్నారు. ఇష్టదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారు ఎంతో మహిమగల దేవుడని, ఆయన కొలువైన తిరుమల పవిత్రతకు భంగం కలగకుండా ఇక్కడి సంప్రదాయాలు కొనసాగిస్తున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం రాత్రి శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలయ సాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత బేడి ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ స్వామివారిని దర్శించుకుని వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ తలపాగా చుట్టారు. స్వామివారి పట్టువస్త్రాలను భక్తితో సిఎం చంద్రబాబు దంపతులుతలపైపెట్టుకుని శ్రీవారి ఆలయంకు చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. ఆద్యంతం ముఖ్య మంత్రి స్వామి ఆలయంలో భక్తి భావంతో గడిపారు. అనంతరం రంగనా >>2

## జత్వానీ కేసు దర్యాప్తులో కొత్త విషయాలు బయటకు



### హైకోర్టుకు తెలిపిన అడ్వొకేట్ జనరల్

**విజయవాడ, అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆదారంగా నమోదు చేసిన కేసు దర్యాప్తులో కొత్త విషయాలు బయకు వస్తున్నట్లు అడ్వోకేట్ జనరల్: దమ్మలపాటి శ్రీనివాస్ హైకోర్టు కు తెలిపారు. ముందస్తుబెయిలు కోసం ఊపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా విశాల్ గున్ని తదితరులు దాఖలు చేసిన పిటిషన్లలో పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామన్నారు. అందుకు సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 15 కు వాయిదా వేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ పిటిషనర్ల అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించారు. తనపై అక్రమ కేసు బనాయించడంతోపాటు అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేశారంటూ కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు ఈ ఏడాది సెప్టెంబరు 13న నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం ఐపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా , విశాల్ గున్ని ఏసీపి కె.హనుమంతరావు, సీఐ ఎం.సత్యనారాయణ,

హైకోర్టు న్యాయవాది ఇనకొల్లు వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

5-10pg2exHMNWJQE.qxd:5-10pg2exHMNWJQE.qxd 01/01/01 9:50 AM Page 1





శుక్రవారం రాజస్థాన్‌లోని మౌంట్ అబూలో బ్రహ్మకుమారీల కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# లడ్డూపై స్వతంత్ర 'సిట్'

>> న్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. మొత్తం అంశాన్ని పరిశీలించాను. ఇది భక్తుల మనోభావాలకు చెందిన విషయం, దర్యాప్తు కొనసాగాలని కోరుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. అయితే స్వతంత్ర విచారణ కోరుకుంటున్నారు. కాబట్టి సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణ ఉంటే మరింత విశ్వాసం పెరుగుతుంది అని చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన వైకాపా ఎంపీ, టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనపై విజిలెన్స్ విచారణ అంశాన్ని దాచిపెట్టారు. విజిలెన్స్ విభాగం నుంచి వచ్చిన నోటీసులు. దానిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు ఆయన చెప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు దీంతో వైవీ సుబ్బారెడ్డి తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని సూచించింది. కోర్టులను రాజకీయ వేదికలుగా వినియోగించవద్దని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటుకు ధర్మాసనం విముఖత వ్యక్తం చేసింది. ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విక్రమ్ సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్ర తరపున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. ఆ ప్రకారం 3.30కి ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున ఈ కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30 కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి, కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించడానికి అంగీకరిస్తూ వాయిదా వేశారు. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను అనుసరించి నూతనంగా స్వతంత్ర విచారణ కోసంగా సిట్‌ను ఈ రాత్రికే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది.

# 36 మంది నక్సల్స్ హతం

>> బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు సమావేశం అయిన ప్రాంతానికి చేరుకోవడంతో భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు కాల్పులకు దిగడంతో ప్రతిగా భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురు మధ్య సుమారు రెండు గంటలకు పైగా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలించిన పోలీసులు 36 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. ఒక ఏకే47, ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఇతర ఆయుధాలు, మందుగుండి సామాగ్రి నిత్యావసర వస్తువులు లభించాయి. ఈ ఎదురుకాల్పుల్లో మరికొంతమంది మృతిదేహాలు లభించే అవకాశం ఉందని నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ మీడియాకు తెలిపారు. తప్పించుకున్న మావోల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, మరికొంతమంది గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ రేంజీ ఐజీ సుందర్‌రాజ్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షి స్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు మండలం అయిన ఎటపాక మండలంలో మావోయిస్టు వాల్‌పోస్టర్‌లు కలకలం రేపాయి.

# 175 మైక్రో పార్కులు

>> చంద్రబాబునాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ధాన్యం కొనుగోళ్ళు చేసిన గత ప్రభుత్వం చెల్లింపులు జరపలేదన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. రైతులకు ధాన్యం సేకరణ సొమ్ము చెల్లింపులోనూ తీవ్ర జాప్యం చేశారని దీని వల్ల అన్న దాతలు ఇబ్బందులు పడ్డారని సీఎం అన్నారు. వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను తీవ్ర ఇక్కట్ల పాలుచేశారని సీఎం అన్నారు. 2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు. పౌరసరఫరాలు, ధాన్యం సేకరణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఇందులో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ , సివిల్, సప్లైశాఖ, మార్కెటింగ్ శాఖ సమన్వయంతో పని చేస్తే ధరల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. . గత తెలుగుదేశం హయాంలో రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేవాళ్లమని, గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని, వాటిని మళ్లీ పునరుద్ధరించాలని అన్నారు. బియ్యం డోర్ డెలివరీ అంటూ చేపట్టిన విధానం కూడా లోపభూయిష్టంగా సాగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని వీధి చివర వాహనం పెట్టి మాత్రమే పంపిణీ చేశారని అధికారులు సీఎంకు వివరించారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ.1,844 కోట్లతో 9260 వాహనాలు కొనుగోలు చేశారని అయితే ఆ లక్ష్యం నెరవేరలేదని అధికారులు చెప్పారు. ఈ వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్‌కు వాడుకున్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. వీటి విషయంలో ఎలా వ్యవహరించారు. రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై పలు ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా తీశారు. భూములు విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్‌మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్‌లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సి న బాధ్యత మనం దరిపై ఉందని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కి తీసుకురావాలన్నారు. క్రీసిటీ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. ఎంఎస్ఎంఈ నూతన పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేస్తూ ఈ విధానం ద్వారా యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ఒక కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త నినాదంతో ముందుకు సాగుదాం అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశ వ్యవస్థాపక సామర్థ్యాన్ని ఆవిష్కరిద్దామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను అంతర్జాతీయ స్థితిలో నిలిపేందుకు రాష్ట్రస్థాయిలో అయిదు గ్లోబల్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేద్దామన్నారు. 1.75లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో రాష్ట్రంలో 175 మైక్రో పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా సమీక్షల్లో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్,. టీజీ భరత్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

>> యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, మంత్రి రామనారాయణరెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటం బహుకరించారు. కాగా ముఖ్యమంత్రి కార్యక్రమంలో తొలినుండి మీడియాను పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ అత్యుత్సాహంతో దూరం చేసి భక్తులను ఇబ్బందులకు గురిచేసింది. చంద్రబాబు కార్యక్రమంలో ఇది వరకు ఎప్పుడూ లేనంతగా అధికారులు ఓవర్ యాక్షన్ చేయడం కొసమెరుపు.

## దర్యాప్తునకు సహకరించండి

>> సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నోటీసు నిబంధల ప్రకారం నేను రక్షణ పొందకుండా అడ్డుకునేందుకు హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చారు. నేను అమాయకుడిని, కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటాను. ముందస్తు బెయిలు మంజూరు చేయండి అని పిటిషన్‌లో సజ్జల పేర్కొన్నారు.

# పెద్దశేషునిపై పరమాత్ముడు అభయం

## తొలివాహనసేవలో సిఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం రాత్రి మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు. రాత్రి 9గంటలకు వాహనమండపంవద్ద పెద్దశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకున్న అక్కడ నుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు తొలివా హనసేవలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు.

## ఇద్దరు మృతి ?

>> గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి. ఇదే విషయమై పాచిపెంట పీహెచ్‌సీ వైద్యాధికారి జీవి రమణను వివరణ కోరగా ఇరువురూ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారే తప్పించివాంతులు, విరోచనాలతో కాదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి విజయ పార్వతి విశ్వనాథ పురం గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

## క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్‌గా రవినాయుడు

>> శాప్ చైర్మన్ తెలిపారు. ప్రతి సోమవారం శాప్ కార్యాలయంలో విడిగా గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ ఎండీగిరిష, మంత్రి కొల్లురవీంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ పలువురు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల్లో 3వేల దరఖాస్తులు

>> జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా తిరుపతిలో 227 అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 40 దుకాణాలు నోటిపై చేసింది.

## మాజీ ఎంపి నందిగం సురేష్‌కు బెయిల్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల మాజీం ఎంపీ నందిగం సురేష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగినదాడి కేసులో బాపట్ల మాజీ ఎంపీకి హైకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. సురేష్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. అయితే మాజీ ఎంపీ సురేష్‌పై ఉన్న హత్య కేసుపై తుళ్ళూరు పోలీసులు పీటీ వారెంట్‌ను దాఖలు చేశారు. తుళ్ళూరు పోలీసులు వేసిన పీటీ వారెంట్‌కు ట్రయల్ కోర్టు అనుమతించింది.

# సుప్రీం కోర్టు తీర్పును జగన్ వక్రీకరించారు: మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,అక్టోబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అబద్దాలు చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల ప్రాశస్త్యం గురించి గతంలో ఎప్పుడైనా మాట్లాడారా? నెయ్యి టెండర్ల విధానాన్ని సర్వనాశనం చేశారు. వైకాపా పాలనలో తిరుమల అప



విత్రమైంది. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందని కొండకు వెళ్ళని వ్యక్తి జగన్. వెంకన్నను నమ్ముతున్నానని ఒక్క మాట కూడ చెప్పలేదు. తిరుమలలో అద్భుతమైన వ్యవస్థను కాపాడారా? తిరుమల వెళ్లేందుకు బద్దకించి ఇంట్లోనే ఆలయం సెట్ వేశారు. సుప్రీం ఆదేశాలను వక్రీకరించగల సమర్థుడు జగన్. తీర్పు కాపీ రాకముందే ప్రెస్‌మీట్ పెట్టి వక్రీకరించారు. జగన్ చెప్పేవన్నీ జనం నమ్ముతారను కోవడం ఆయన భ్రమ. విచారణ పూర్తయితే దోషులు బయటకు వస్తారు అని కేశవ్ అన్నారు. గత ప్రభుత్వం అందిన కాడికి అన్ని రంగాల్లో ఆర్థిక అరాచకత్వానికి పాల్పడిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రభుత్వ అతి జోక్యం చేసుకుందన్నారు. దేవుడి విషయంలో రాజకీయాలు వద్దని సుప్రీం కోర్టు మాజీ సీఎం జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించిందను కుంటున్నామన్నారు. మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో దుర్మార్గాలకు ఆజ్యుడు. ఆయనకు నీతినిజాయితీ గురించి మాట్లాడే హక్కు ఎక్కడదన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతుంది జగన్నా, ఆయన పార్టీనేతలా ప్రభుత్వమా? అలోచించాల న్నారు. నెయ్యిలో కల్తీ జరిగింది కాబట్టే సీఎం చంద్రబాబు ఆ దిశలో వ్యాఖ్యానించారన్నారు. అది ఎలా అసత్యమో జగన్ నిరూపించాలన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 757704
2nd Prize Rs.7000/- 25810
3rd Prize Rs.3500/-
05054 07161 19146 19855 25468
31880 68407 68817 73545 94909
4th Prize Rs.200/-
0403 0818 0836 4298 4590
4728 7582 9070 9071 9791
5th Prize Rs.100/-
0104 1257 2251 4154 4839
4865 5995 6704 9379 9498
6th Prize Rs.50/-
0039 1281 4047 5301 6771 8520
0087 1439 4089 5344 6787 8555
0113 1648 4210 5565 6789 8568
0125 1683 4306 5783 6816 8706
0258 1762 4337 5921 7055 8858
0311 1863 4362 5950 7098 8899
0312 2099 4417 6025 7118 8904
0333 2185 4572 6074 7174 9496
0381 2343 4635 6113 7361 9552
0481 2765 4639 6180 7503 9568
0585 3008 4642 6295 7565 9796
0646 3261 4976 6368 7623 9799
0695 3275 5076 6472 7803 9833
0730 3474 5116 6540 7883 9955
0936 3509 5244 6614 8246 9964
0998 3712 5272 6652 8353
1106 3808 5292 6697 8498

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 813018
2nd Prize Rs.7000/- 79137
3rd Prize Rs.3500/-
02765 06857 08800 09788 29537
34464 43021 47806 51524 79362
4th Prize Rs.200/-
0339 2261 2426 5625 6947
7034 7884 8027 8748 9533
5th Prize Rs.100/-
0477 0596 1394 1797 3755
5052 7056 8036 9051 9861
6th Prize Rs.50/-
0084 1504 3080 5129 7088 8109
0090 1518 3214 5436 7097 8293
0179 1618 3302 5453 7223 8578
0405 1655 3381 5486 7252 8701
0582 1720 3489 5509 7287 8923
0681 1726 3513 5674 7389 8959
0718 1905 3634 5786 7421 9021
0755 2282 3772 5798 7431 9023
0813 2350 4204 6041 7436 9030
0821 2371 4305 6114 7566 9199
1006 2372 4418 6322 7613 9274
1111 2665 4430 6477 7622 9308
1116 2725 4542 6550 7732 9605
1151 2804 4720 6665 7744 9748
1175 2882 4734 6842 7843 9883
1364 2901 4743 6908 7864
1459 2997 5070 7059 7974

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 461381
2nd Prize Rs.7000/- 98039
3rd Prize Rs.3500/-
13395 13926 21008 38457 63553
67747 72861 75352 83468 92961
4th Prize Rs.200/-
0275 3161 3580 4095 4478
5733 6463 7873 7880 8784
5th Prize Rs.100/-
1177 2940 3656 3705 4040
5457 5796 6293 7622 8198
6th Prize Rs.50/-
0040 1334 3505 5424 6965 8380
0110 1379 3545 5512 6976 8382
0122 1884 3654 5672 7198 8446
0157 1937 3682 5756 7213 8606
0400 1954 3683 5771 7396 8754
0449 1998 3998 5893 7407 8842
0596 2141 4053 5910 7420 8881
0639 2265 4185 5960 7447 8902
0662 2354 4266 6207 7588 9025
0727 2418 4444 6247 7771 9036
0806 2618 4511 6329 7787 9140
0837 2688 4680 6336 7823 9427
0871 2868 4759 6343 7857 9486
1129 2890 5046 6376 7936 9539
1221 2943 5059 6632 8116 9961
1222 3169 5244 6703 8224
1237 3463 5263 6836 8257

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 577638
2nd Prize Rs.7000/- 67559
3rd Prize Rs.3500/-
01637 22333 23909 37261 55091
56168 58214 63292 64658 95384
4th Prize Rs.200/-
1520 1617 2719 4420 6292
7523 8022 8272 8690 8991
5th Prize Rs.100/-
0094 0642 4540 4813 7137
8966 9235 9261 9346 9364
6th Prize Rs.50/-
0122 1842 4260 5843 7339 8993
0146 2131 4322 5961 7368 9021
0165 2254 4580 6110 7380 9076
0179 2520 4608 6122 7396 9122
0240 2571 4628 6224 7507 9145
0339 2588 4924 6397 7750 9317
0409 2725 5094 6548 7772 9377
0414 2780 5133 6660 7816 9466
0790 2845 5170 6673 8006 9623
0915 3086 5228 6678 8129 9625
0942 3186 5325 6764 8230 9775
0982 3336 5399 6794 8303 9882
1420 3468 5461 6916 8361 9921
1490 3650 5671 7152 8582 9923
1497 3673 5766 7186 8725 9998
1609 3894 5771 7276 8736
1755 4146 5773 7280 8890

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 296724
2nd Prize Rs.7000/- 83692
3rd Prize Rs.3500/-
10297 20254 45956 55493 68410
71543 78266 80173 88061 96607
4th Prize Rs.200/-
2988 6092 7149 7517 7886
8481 9021 9114 9855 9862
5th Prize Rs.100/-
0129 1051 1335 2427 2597
3537 3932 5776 5859 5897
6th Prize Rs.50/-
0014 1293 2584 3793 6171 8190
0065 1301 2642 3813 6196 8566
0171 1740 2777 3957 6429 8597
0189 1805 2888 4110 6539 8664
0195 1828 2957 4468 6639 8841
0270 1844 3050 4508 6667 8857
0366 1856 3075 4626 6717 8913
0540 1889 3194 4694 6837 8917
0599 2040 3301 4828 6851 9157
0862 2048 3441 4898 6990 9317
0904 2071 3463 5024 7669 9695
1027 2093 3480 5418 7694 9712
1034 2121 3502 5459 7923 9739
1057 2164 3647 5867 7984 9766
1084 2347 3659 5899 8120 9922
1090 2412 3703 6150 8129
1240 2476 3786 6165 8179

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 178582
2nd Prize Rs.7000/- 90897
3rd Prize Rs.3500/-
06877 13026 17669 21226 30291
62539 78108 86165 92487 99104
4th Prize Rs.200/-
1302 1853 2856 4138 4227
4350 4802 7808 8866 9344
5th Prize Rs.100/-
0577 2008 4025 4204 4583
6466 7235 9000 9345 9539
6th Prize Rs.50/-
0011 1435 2918 4433 6321 7928
0217 1633 2930 4867 6406 8318
0327 1804 3178 5069 6535 8377
0364 2076 3311 5098 6701 8532
0443 2136 3468 5149 6732 8569
0474 2146 3603 5193 6818 8580
0508 2322 3617 5230 6841 8691
0648 2408 3656 5231 6993 8756
0784 2515 3684 5374 7228 9040
0788 2699 3767 5440 7320 9054
0829 2707 3779 5478 7356 9106
0871 2736 3873 5764 7388 9287
0936 2749 4014 5841 7422 9654
1056 2759 4029 5885 7489 9734
1280 2805 4054 5920 7827 9869
1317 2872 4385 5923 7884
1325 2877 4409 6234 7918

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 955341
2nd Prize Rs.7000/- 07920
3rd Prize Rs.3500/-
05616 21447 27679 32567 68861
71297 75212 87534 98378 99571
4th Prize Rs.200/-
0194 0323 0996 2365 4147
4932 7028 7105 7186 7486
5th Prize Rs.100/-
0046 0687 1812 2322 2402
2564 3169 3661 5240 7907
6th Prize Rs.50/-
0004 1499 3590 5342 7222 8850
0010 1628 3634 5527 7228 8875
0013 1705 3712 5612 7270 8971
0140 2008 3827 5617 7339 9152
0297 2258 3981 5714 7428 9201
0326 2291 4034 5836 7590 9352
0372 2476 4162 5908 7674 9356
0438 2636 4184 5963 7676 9572
0455 2736 4490 6065 7755 9612
0658 2811 4594 6158 7793 9655
0897 2851 4685 6265 7805 9669
0943 2877 4710 6311 8073 9778
1007 2903 4870 6422 8248 9817
1227 2929 4950 6530 8278 9946
1325 3060 4959 6870 8597 9955
1416 3159 5017 7112 8622
1495 3314 5182 7217 8787

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 156281
2nd Prize Rs.7000/- 57884
3rd Prize Rs.3500/-
02792 11564 22570 45272 62989
72872 86262 88524 94353 97115
4th Prize Rs.200/-
1229 4234 4368 5486 5750
6695 7388 9125 9579 9600
5th Prize Rs.100/-
0462 0558 2258 5421 5660
7376 9117 9570 9684 9996
6th Prize Rs.50/-
0195 2011 3657 5417 7162 8582
0198 2112 3681 5504 7198 8783
0270 2141 3763 5509 7278 8859
0274 2334 3793 5622 7297 8878
0326 2563 3918 5700 7587 8918
0337 2606 4309 6056 7613 8974
0341 2621 4452 6148 7758 8980
0412 2632 4497 6167 7771 9382
0576 2728 4584 6173 7786 9602
0586 2863 4731 6187 7882 9621
0780 2975 4782 6282 7898 9675
0996 3069 4814 6365 8025 9820
1199 3256 5049 6394 8147 9870
1275 3402 5178 6527 8273 9889
1285 3472 5183 6541 8448 9941
1557 3532 5246 7042 8464
1670 3540 5264 7071 8580

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 147994
2nd Prize Rs.7000/- 80028
3rd Prize Rs.3500/-
02592 15118 23434 47585 50754
65843 71458 77102 93828 95780
4th Prize Rs.200/-
0054 1525 1552 4161 5365
5812 7502 8193 8330 9502
5th Prize Rs.100/-
1059 2191 2427 3859 4368
5025 5956 7019 8392 8830
6th Prize Rs.50/-
0096 1704 3202 4365 6106 8247
0123 1724 3208 4369 6346 8554
0184 1930 3215 4388 6807 8636
0213 1931 3458 4575 6811 8736
0273 1950 3478 4656 6862 8778
0287 1997 3543 4950 6981 8843
0303 2177 3575 4976 6983 8972
0387 2180 3616 5153 7264 9085
0816 2195 3698 5249 7456 9116
0918 2369 4038 5457 7459 9230
0949 2513 4040 5468 7478 9475
0958 2699 4124 5475 7548 9542
1056 2816 4168 5616 7728 9572
1076 2835 4177 5850 7748 9626
1099 2933 4264 5896 7851 9943
1335 3082 4308 6030 7896
1646 3153 4339 6093 8062

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 653372
2nd Prize Rs.7000/- 48267
3rd Prize Rs.3500/-
14422 16612 16868 31585 45528
52468 58081 78814 85318 97619
4th Prize Rs.200/-
0029 3403 4306 5058 5115
5402 5739 7168 8765 9942
5th Prize Rs.100/-
0727 1223 1688 2008 2296
2362 6494 6529 7275 8960
6th Prize Rs.50/-
0046 1787 3532 5281 6683 8567
0166 1820 3707 5330 6855 8703
0175 1888 3762 5373 6897 8894
0179 1996 3942 5384 6988 8997
0314 2048 4089 5644 7289 9072
0498 2111 4121 5714 7333 9158
0594 2177 4256 5796 7417 9161
0678 2375 4290 5970 7657 9244
0796 2538 4374 6036 7796 9301
0926 2648 4379 6074 7965 9423
1000 2689 4796 6376 8173 9461
1147 2805 4906 6387 8194 9502
1257 3322 4958 6507 8264 9632
1258 3380 4960 6596 8372 9710
1595 3444 5053 6646 8444 9879
1723 3466 5086 6673 8559
1767 3482 5198 6677 8561

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 735345
2nd Prize Rs.7000/- 68202
3rd Prize Rs.3500/-
13859 24856 35697 46120 46635
57407 79229 81319 81972 92561
4th Prize Rs.200/-
0356 0685 1041 1088 1977
1985 3379 4466 8816 8951
5th Prize Rs.100/-
0408 0550 0859 0959 1523
1692 5133 6384 6929 8868
6th Prize Rs.50/-
0032 2097 4521 6073 7555 9218
0171 2206 4551 6139 7613 9280
0173 2257 4574 6194 7879 9295
0180 2356 4662 6215 8121 9348
0208 2436 4947 6639 8317 9376
0226 2661 4954 6886 8404 9439
0572 2755 4964 6920 8523 9490
0598 3094 4973 6923 8543 9522
0650 3365 5189 6958 8595 9676
0658 3456 5221 7024 8597 9684
0997 3980 5237 7116 8696 9718
1511 4061 5279 7120 8699 9845
1619 4217 5542 7176 8797 9901
1643 4238 5676 7194 9090 9959
1689 4251 5753 7369 9106 9960
1751 4252 5905 7505 9196
2050 4477 6060 7527 9207

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 434237
2nd Prize Rs.7000/- 45725
3rd Prize Rs.3500/-
12847 23647 34493 45268 56842
78727 89221 89637 91364 91923
4th Prize Rs.200/-
0311 1388 2471 4430 5731
6033 6761 7830 9131 9814
5th Prize Rs.100/-
0357 0507 1389 2058 2673
2729 3431 3568 6585 9312
6th Prize Rs.50/-
0168 1679 3069 5097 6704 8373
0185 1680 3278 5222 6779 8386
0210 1719 3428 5340 6819 8441
0234 1772 3718 5368 6859 8502
0332 1916 3968 5389 6925 8591
0564 2008 3985 5485 7503 8687
0572 2413 4206 5667 7655 8879
0609 2552 4254 5795 7706 9059
0801 2591 4505 5969 7730 9068
0823 2594 4516 6059 7866 9433
0936 2635 4547 6297 7924 9492
1043 2785 4555 6309 8024 9665
1090 2821 4778 6316 8116 9849
1170 2840 4821 6367 8144 9864
1568 2848 4939 6450 8175 9925
1589 2898 4997 6513 8281
1609 3034 4999 6561 8352

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ లో ఆయన పోస్ట్ చేశారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సీబీఐ ఏపీ పోలీస్ ఎఫ్ఎస్ఎస్ఏఐ సభ్యులతో సిట్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం.

సత్యమేవ జయతే ఓం నమో వెంకటేశాయ అని సీఎం పేర్కొన్నారు.

## రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసాలను రెచ్చగొడుతున్నారు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ దుర్బుద్ధితోనే మత విశ్వాసాలను ఎలా రెచ్చగొట్టారో సుప్రీం కోర్టు అర్థం చేసుకుందని మాజీ సీఎం, వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు లడ్డూ విషయంలో రాజకీయ నాటకాల చేయవద్దని గట్టిగా వ్యాఖ్యానించిందన్నారు. ఇంత జరిగినా టీడీపీ ఇప్పటికి లడ్డూ కల్తీ అంటూ అసత్య ప్రచారం సాగిస్తుందన్నారు. టీడీపీ నేతల నిజ స్వరూపాన్ని సుప్రీం కోర్టు ఎత్తిచూపింది, చంద్రబాబు రాజకీయ దురుద్దేశాలు ఎలా ఉంటాయో ఇప్పుడైన గ్రహించాలన్నారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసినట్టుగా చంద్రబాబు అసత్య ప్రచారం చేసారన్నారు. ఈ విషయంలో



న్యాయస్థానం ఆయనకు మొట్టి కాయలు వేసింది. చంద్రబాబు స్వయంగా వేసుకున్న సిట్‌ను సుప్రీం కోర్టు రద్దు చేసిందన్నారు. దేవుడంటే భక్తి ఉంటే ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. చంద్రబాబుకు భయం, భక్తి రెండు లేవు, ఆయనకు అవి ఉంటే ఇప్పటికైనా పశ్చాత్తాపం రావాలన్నారు. చెప్పిన అబద్ధాన్నే మళ్ళీ చెబుతున్నారు. ఇప్పటికి టీడీపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు.

## పాక్‌లో ఇంటర్నెట్‌సేవలు బంద్

**ఇస్లామాబాద్, అక్టోబరు 4:** పాకిస్థాన్ వ్యాప్తంగా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కి మద్దతుగా ఆయన విడుదలను కోరుతూ పెద్ద ఎత్తున ఆందోలనచేసే అవకాశం ఉండటంతో అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లుచేసింది. ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులురాజధాని ఇస్లామాబాద్‌లోకి రాకుండా నిరోధించేందుకు శుక్రవారం బందో బస్తు నియంత్రణ చర్యలుచేపట్టారు. అంతేకా కుండాఇంటర్నెట్ సేవలు కూడా బంద్‌చేసారు.

# రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్

>> ట్లపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలుగుదేశం ఎంపీలు కేశినేని శివ నాద (చిన్ని) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,పంచలింగాల నాగరాజుతో అరుణ్‌కుమార్ సమావేశమయ్యారు. అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఏపీకి సంబంధించి 73 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ పద్దతిలో అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటివరకు 257 ఆర్ యూబీలను తొలగించాం. రైళ్లు డీ కొట్టకుండా ఏపీలో నిర్ణీత కిలోమీటర్ల మేర కవచ్‌ను అమలు చేస్తున్నాం. గతేడాది 35 రైల్వే ప్రవేశపెట్టగా వాటిలో 6వందేభారత్ రైళ్లున్నాయి. 2024-25 రైల్వే బడ్జెట్‌లో ద.మ.రైల్వేకి రూ.9154 కోట్లు మంజూరయ్యాయి. రాజధాని అమరావతి కోసం ఎర్రుపాలెం అమరావతి నంబూరు రైల్వే లైన్ సర్వే పూర్తైంది. రైల్వే బోర్డు ఆమోదం తెలిపి నిధులు కేటాయించగానే కొత్త రైల్వే లైన్ పనులు ప్రారంభిస్తాం. ఎంపీలతో సానుకూల వాతావరణంలో సమావేశం జరిగిందని వారు ఇచ్చిన ప్రతిపాదనలను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్తానన్నారు. విజయవాడలో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు చేపట్టాల్సి న చర్యలపై అధికారులతో కమిటీ నియమించామన్నారు. మచిలీపట్నం బాపట్ల రేపల్లె లైన్ కోసం ఎంపీలు ప్రతిపాదనలు ఇచ్చారన్నారు.

విజయవాడలో ప్రధాన స్టేషన్‌ను అనుబందంగా శాటిలైట్ స్టేషన్లను అభివృద్ధి చేస్తామని వాటిలో ప్రధానంగా గుణదల, రాయనపాడు స్టేషన్లను శాటిలైట్ స్టేషన్లుగా అభివృధి చేస్తున్నామని జీఎం తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి,
స్వాతి రా.9.02,
వర్జ్యం రా.3.45-5.32
దు.ఉ.6.06-7.42,
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.3.15-4.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఆశ్చర్యకరంగా ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** అందరిని మాటలతో ఆకట్టుకొని ముందుకు సాగుతారు. పారిశ్రామిక రంగాల వారికి విజయ వంతమైన కాలం.

**కర్కాటకం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. పోటీపరీక్షలలో అనుకూలంగా వుండును.

**సింహం:** వివాహయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వస్తు,వస్త్రాలాభాలు.

**కన్య :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**తుల :** శ్రమ ఫలించే సమయం. సంతానం ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కుంభం:** సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెయన్‌టియుకి శ్రీకాళహస్తీశ్వరుని స్కిట్ కళాశాల అప్పగింత

## కమిటీ పరిశీలన రాబోవు విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త** దేవాదాయశాఖ 1999లో ప్రతిష్టాత్మకంగా ఉమ్మడి తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన ఇంజనీరింగ్ కళాశాల 2019 నుంచి మూసివేసారని అయితే దానికి పూర్వవైభవం తీసుకురావటానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, 2023లో జరిగిన నారాలోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు స్కిట్ పరిస్థితిని పరిశీలించుటకు అనంతపురం జెయన్‌టి యు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో కమిటి ఏర్పాటు చేసారు. ఈ కమిటి శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాలలో పర్యటించి పరిశీలించారు. క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్ రావు, కార్యదర్శి నజీర్, జెయన్‌టియుకు చెందిన రిజిస్ట్రార్ కృష్ణయ్య, జెఎన్‌టియు ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఉప ప్రిన్సిపల్ రమణారెడ్డి, స్థానిక ప్రిన్సిపల్ దేవేంద్రనాథ్‌రెడ్డిపాల్గొన్నారు.

**మాట నిలుపుకునే ప్రభుత్వం: ఎంఎల్‌ఏ**

:శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను గత ప్రభుత్వం ఐదేళ్ళ పాటు పరిపాలించింది కానీ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను గురించి పట్టించుకోలేదని అయితే దాంతో కళాశాల ల్యాబ్‌లు మూత పడి తుప్పుపట్టాయన్నారు. తాను ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చిన మాట మేరకు ఒక్క సారి యువ నాయకుడు నారాలోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారని ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారన్నారు. ఆ కమిటి నేడు పరిశీలించిందన్నారు. మాట నిలుపుకునే ప్రభుత్వం చంద్రబాబుదన్నారు. ఇంజనీరింగ్ కళాశాల దేవాదాయశాఖ పర్యవేక్షణలో ఉంది కాబట్టి మూడు దశల్లో అప్పగింత కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. పునఃప్రారంభానికి ప్రభుత్వం నిధులు సమకూర్చుటకు నివేదిక అందిస్తామన్నారు. అలాగే రెండవ దశలో దేవస్థానం నుంచి మంచి పనులకు ఎంత వరకు నిధులు అందించగలమో ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 'మానసిక పుత్రిక'అని దానికి పూర్వవైభవం తీసుకురావటానికి వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్మృతులు చిరస్థాయి అన్నారు. రెండు మూడు నెలల్లో నివేదికలు సిద్ధం చేయ టానికి అభ్యర్థించామన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్‌రావు

జెయన్‌టియు క్యాంపస్ ఇన్సిట్యూట్‌గా స్కిట్: కమిటి చైర్మెన్ శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను రాబోవు రోజుల్లో జెయన్‌టియు క్యాంపస్ ఇన్సిట్యూట్‌గా మార్చటానికి విధి విధానాలు రూపొందించుటకు ప్రభుత్వం తనను కమిటి చైర్మెన్‌గా నియమించారని ఉన్నత విద్యాశాఖ వైస్ చైర్మెన్ రామమోహన్‌రావు వివరించారు. ఈ మేరకు తాను కమిటి సభ్యులు శుక్రవారం కళాశాల ఆవరణలో క్యాంపస్‌ను పరిశీలించామన్నారు. ఇక్కడ భవనాల పరిస్థితి ఏమిటి? వాటి జీవిత పరిస్థితి ఏమిటి? అనేది అధ్యయనం చేసామన్నారు. తాము నివేదికను ప్రభుత్వానికి అందిస్తా మన్నారు. ప్రభుత్వం దేవాదాయశాఖకు పంపుతుందన్నారు. నియమ నిబంధనలకు లోబడి చర్యలు తీసుకుంటామన్నారు. రాబోవు కాలంలో 'అనంతపురం జెయన్‌టియు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల' అని కొనసాగుతుం దన్నారు. అనంతపురంలో ఉన్న అన్ని సదుపాయాలుంటాయని వివరించారు. కళాశాల పరిసరాలు 50 కిలో మీటర్ల వరకు నిరుపేద విద్యార్థులకు సాంకేతిక విద్య అందించే కళాశాల లేదని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి తమ దృష్టికి తెచ్చారని ఈ మేరకు తాము కూడా పరిశీలించా మన్నారు. ప్రస్తుతం ఈ కళాశాలకు ఉన్న ఐదు కోర్సులే కాకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉందన్నారు.



## బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన సిఎం చంద్రబాబుకు సాదర స్వాగతం

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబునాయుడు దంపతులు తిరుమలకు వచ్చారు. ఇక్కడ పద్మావతి అతిదిగృహం వద్ద రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, వసతి కల్పన అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.


గుంతకల్లు డార్ఎం కార్యాలయం (ఇమేజ్‌ఫోటో)

## సీమలో 14,850 మంది రైల్వే సిబ్బందికి రూ.24.33 కోట్ల బోనస్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 4 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.24.33 కోట లరూపాయల బోనస్‌ను చెల్లించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రతిఏటా దసరాపండుగ సమయంలో రైల్వేలో పని చే సే నాన్-గెజిటెడ్ సిబ్బందికి ఉత్పాదకతతో కూడిన బోనస్ చెల్లించడం ఆనవాయితీ. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బోనస్‌ను గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేయడంతో, శుక్రవారం రైల్వే బోర్డు వేతన సంఘం విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందీప్‌పాల్ బోనస్ చెల్లింపులకు సంబంధించిన ఆదేశాలను (ఆర్‌బిఇ నెంబర్, 91/2024, తేది 04-10-2024) జారీ చేశారు. దీంతో జోనల్ అధికారులు, గుంతకల్లు డిఆర్ఎం ఎం. విజయ్‌కుమార్, అదనపు డిఆర్ఎం యం. సుధాకర్‌ల ఆదేశాల మేరకు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగడాలని వి.రామిరెడ్డిల ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపులకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విభాగాల సిబ్బంది, రైల్వేలోని 17 విభాగాలకు చెందిన 151 బిల్ యూనిట్‌లలో పని చేస్తున్న దాదాపు 14,850 మంది సిబ్బందికి, ఒక్కొక్కరికి రూ.17,951ల చొప్పున మొత్తం 24 కోట్ల, 33 లక్షల, 30వేల, 242 రూపాయలకుపైగా బోనస్ చెల్లించేందుకు పర్సనల్, అకౌంట్స్ విభాగాల ప్రత్యేక సెల్ సిబ్బంది రేయింబవళ్లు పని చేస్తున్నారు. వీలైనంత త్వరగా కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్‌ను జమా చేయనున్నట్లు సంబంధిత

## ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు, అలంకరణలతో అమ్మవార్లు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు మిన్నుముట్టుతున్నాయి. చక్కటి అలంకరణలతో భక్తులను అకట్టుకుంటున్నాయి. గురువారం నుంచి దసరా సంబరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పట్టణంలోనూ చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంతేకాక ఇటీవల కాలంలో మహిళలు ఓంశక్తి మాల ధరించి నిత్యపూజల్లో పునీతమౌతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణంలోనూ పరిసరాల్లో వెలసిన అమ్మవారి ఆలయాల్లో విశేషంగా మహిళా భక్తులు పాల్గొంటున్నారు. ముత్యాలమ్మగుడి వీధిలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో రద్దీ కనబడింది. శుక్రవారం కావటంతో ఆలయాల్లో మహిళలు విశేషంగా హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇందులో బొమ్మలను ఏర్పాటు చేశారు. రక రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. సుమారు 108పైగా రకాల బొమ్మలను ఇక్కడ ఏర్పాటు చేశారు. చక్కటి విద్యుత్ దీపాలంకరణ జరిపారు. అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు.

## బ్రహ్మోత్సవాల వేళ విరిగిన ధ్వజస్తంభం కొక్కీ!

**- అపశ్రుతిగా భక్తులు భావన**
**- అపచారం జరగలేదంటున్న టిటిడి**

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలో ఏటా తొమ్మిదిరోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో ఇదివరకు ఎన్నడూ చోటుచేసుకోని విధంగా అపశృతి ఎదురైంది. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధమవుతున్న వేళ శుక్రవారం సాయంత్రం జరిగిన ధ్వజారోహణం ఘట్టానికి ఆలయం లోపల ఉన్న బంగారు ధ్వజస్తంభంపై భాగాన గరుడపటం వ్రేలాడదీయడానికి వినియోగించే కొక్కి విరిగిపోయింది. దీన్ని ఆ సమయంలో అర్చకులు, ఇంజనీరింగ్ సిబ్బంది గమనించడంతో వెంటనే మార్పుచేసేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఇదీ ఒక అపశృతిగా భక్తులు బావించారు. అయితే టిటిడి అధికారులు మాత్రం తొలిరోజు ధ్వజారోహణానికి ధ్వజస్తంభం గరుడధ్వజపటం ఎగురవేసే తాలూకు కొక్కి పాడవడంతో కొత్తది మార్పు చేశామని, ఇదీ అపచారం కాదని తెలిపారు. అంతేగాక ఉత్సవాలకు ముందు ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయడం, ఏమైనా భిన్నమైన వస్తువులు వుంటే వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి అమర్చడం జరుగుతుందన్నారు. దీన్ని అపచారం జరిగినట్లు చేస్తున్న ప్రచారం నమ్మవద్దని టిటిడి తెలిపింది.



## గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు


**తిరుపతి,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** మొగలి చెర్లగ్రామంలోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో దేవీనవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించారు. మందిరంలో అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ దంపతులు ప్రత్యేకంగా గాయత్రి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

అమ్మారి నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## వైఎస్సార్సీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తా

**- జగనన్న నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు - బూచేపల్లికి బ్రహ్మరథం**
**- వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ర్యాలీ**

**ఒంగోలు, ప్రభాతవార్త** వైసీపీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తనపై ఎంతో నమ్మకంతో జిల్లా వైఎస్సార్‌సీపీ బాధ్యతలు అప్పగించిన జగన్‌మోహన్‌రెడ్డికి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం చీమకుర్తి నుంచి భారీ ర్యాలీతో ఒంగోలు చేరుకున్నారు. అక్కడ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం చర్చి సెంటర్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో పాటు మాజీ మంత్రులు, వైసీపీ నాయకులు ఘన నివాళులర్పించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నగర వైసీపీ అధ్యక్షులు కటారి శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు పేర్ని నాని, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, కుందురు నాగార్జునరెడ్డి, వైసీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు, మాజీ నెట్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ పలువురు ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు నాకు ప్రోత్సాహాన్ని ఇచ్చిన జిల్లా మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు అందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. మీరందరి సహాయ సహకారాలతో ముందుకు పోతానని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. అధికారంలో లేని సమయంలో కష్టకాలంలో జగనన్న మాటను శిరోధార్యంగా భావించి ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్నానని, మీరందరి మద్దత తాడ్పాటును తనకు అందించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు వారి విశ్వాసం తాను పొందుతాననే నమ్మకం తనకు ఉందన్నారు. జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్తేజంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసేందుకు పార్టీ అధిష్టానం, జిల్లా నాయకత్వం పని చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వంపై పోరాడాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇందులో ఇబ్బందులు, ప్రలోభాలు, కేసులు ఉంటాయన్నారు. పోరాటంలో నష్టపోయిన ప్రతి ఒక్కరూ వైకాపా అన్ని విధాల తోడుగా ఉంటుందన్నారు. అందరం కలిసి పని చేసి రానున్న ఎన్నికల్లో గెలుచుకుందామన్నారు.



## సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం:మాజీ టిటిడి చైర్మన్లు వైవి, భూమన

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే వివాదంపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఫైవ్‌మెన్ కమిటీ విచారణ చేయాలని ఆదేశించడం స్వాగతిస్తున్నామని టిటిడి మాజీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. వాస్తవాలు ఇప్పుడు వెలుగులోకి వస్తాయన్నారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ గవాయ్ ఇచ్చిన తీర్పు సిబిఐ నుండి ఇద్దరు అధికారులు, రాష్ట్ర పోలీసుశాఖ నుండి ఇద్దరు అధికారులు, ఎఫ్ఎస్ఎఐనుండి ఒకరు విచారణకు నియ మించడం శుభపరిణా మమ న్నారు. రాష్ట్ర పోలీసు అధికారులతో నియమించిన సిట్ దర్యాప్తుతో నిర్ధోషులను ధోషులుగా చూపించే అవ కాశం ఉందనే అను మానాలు దానికి వ్యతిరేకించామన్నారు. తాను చైర్మన్‌గా ఉన్నపుడు ఏఆర్ డైరీనెయ్యి సర ఫరా చేయాలేదని భూమన, వైవి స్పష్టం చేశారు. కాగా ఇప్పుడు నియమితులైన ఫైవ్‌మెన కమిటీ త్వరలోనే పూర్తి స్థాయిలో ఏర్పాటై విచారణ చేయనుంది. భక్తుల విశ్వాసాలతో ముడిపడటం, రాజకీయాల కతీతంగా విచారణ చేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు.




# తిరుమల సమాచారం



## గరుడధ్వజపటం ఊరేగింపుతో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**- వైభవంగా ధ్వజారోహణం**

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు సకలదేవతలను ఆహ్వానిస్తూ గరుడధ్వజపటం ఊరేగిన అనంతరం శుక్రవారం సాయంత్రం ఆలయంలోపల ధ్వజస్తంభంపై అధిరోహింపజేశారు. దీంతో తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాలకు అష్టదిక్పాలకులను ఆహ్వానిస్తూ ఆలయ మాఢవీధుల్లో గరుడుడు ఊరేగాడు. వేంకటేశ్వరుని వాహనమైన గరుడుని చిత్రాన్ని కొత్తవస్త్రంమీద చిత్రీకరించి దీన్ని"గరుధ ధ్వజపటం"అంటారు. దీన్ని ధ్వజస్తంభంమీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేశారు. ఉత్సవమూర్తులైన శ్రీమలయప్ప స్వామి, శ్రీదేవిభూదేవుల సమక్షంలో గోధూళి లగ్నమైన మీనలగ్నంలో వేదపండితులు వేదమంత్రాలతో, మంగళవాద్యాలతో సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య బంగారు ధ్వజస్తంభంపై ఎగురవేశారు. దీంతో దేవదేవుని బ్రహ్మోత్సవాలకు ఆరంభం జరిగింది. ఈ ధ్వజారోహణం సందర్భంగా ముద్గలాన్నం(పెసరపులగం)నివేదించారు. ఈ ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానాన్ని కోరేవారికి సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. టిటిడి ఇఒ శ్యామలరావుకంకణభట్టర్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్ దీక్షితులు, విఎస్‌ఒ సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## భక్తుల సౌలభ్యంకోసం అధునాతన వంటశాలలు

**- నేడు సిఎం చంద్రబాబు ప్రారంభం**




**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తమ కోర్కెలు, కష్టాలు చెప్పుకుని దేవుని ఆశీస్సులందుకోవడానికి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత మెరుగ్గా, నాణ్యతగా అన్నప్రసాదాలు అందించేందుకు వీలుగా నూతనంగా ఆధునీకరించిన వంటశాలలను శనివారం ఉదయం సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. పాంచజన్యం విశ్రాంతి భవనం, వకుళమాత విశ్రాంతి భవనాల్లో అధునాతన పరికరాలతో వంటశాలలను తీర్చిదిద్దారు. ఇక్కడ అవసరమైన అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా నాణ్యతగా తయారుచేసేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. సిఎం చంద్రబాబు ప్రారంభించే ఈ వంటశాలలను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్‌ఒ శ్రీధర్, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామలరావు తనిఖీ చేశారు.

## తిరుమలేశుని బ్రహ్మోత్సవ వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయండి

**- టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు, వెంకయ్యచౌదరి**



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామివారి వైభవాన్ని మరింతగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు విస్తృతంగా అందించేందుకు మీడియాపాత్ర అమోఘమని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలేశుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు అవసరమైన మీడియా సెంటర్ శుక్రవారం ఉదయం రాంభగీచా అతిధిగృహంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఒ శ్రీధర్, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తొమ్మిది రోజులు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల విశేషాలను, వైబవాన్ని మరింతగా భక్తులకు చేరవేయాలని కోరారు. టిటిడి భక్తులకు అందజేస్తున్న పలు యాత్రికుల సౌకర్యాలను బయటి ప్రపంచానకి విస్తృతంగా తీసుకెళ్ళడంలో మీడియాపాత్ర ఉందన్నారు. మీ అమూల్యమైన సేవలను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు కల్పించామన్నారు. దేవుని చెంతకు రాలేని భక్తులకు కన్నుల పండువగా నిర్వహించే ఉత్సవాల వైభవాన్ని తెలియేయజేయడంలో మరింత విస్తృతంగా కృషి చేయాలని కోరారు. అనంతరం కల్యాణవేదికవద్ద ఏర్పాటుచేసిన ఫలపుష్ప ప్రదర్శనశాలను, స్వామివారి చిత్రమాలికల ప్రదర్శన ప్రారంభించి వీక్షించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.69.37 లక్షల విలువ గల పనులకు నిట్ నెం.63 నుండి 65/ఇ.ఇ./ఆర్ & బి/నరసరావుపేట/2024-25, తేది: 01.10.2024 ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. తదుపరి వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in 09.10.2024, మ.3.00 గం.ల నుండి 23.10.2024, మ.3.00 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజన్, నరసరావుపేట
DIPR.No.14210/CL/Advt/1/1/2022-23, తేది: 04.10.2024

వార్త

కోరికలు తీర్చుకునేందుకు, పనులు సానుకూలమయ్యేందుకు దైవాన్ని కొలిచే భక్తి భక్తికాదు. మనసును దైవమందు నిలపడానికి చేసే ప్రయత్నమే భక్తి.

-ఆర్. స్టీలీ

# పొల్లుమాటలతో దిగజారుతున్న ప్రతిష్ట

**ఒక పార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా వ్యక్తిగతంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్షపెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత దూషణలు గుప్పిస్తున్నారంటే ఏమనుకోవాలి. ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకున్నప్పుడు మళ్లీ విడిపోతామనే కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తించుకుంటే ఎవరి పరిధిలో వారు ఉంటారు. ఇది పార్టీ నేతలకైనా, వ్యక్తులకైనా వర్తిస్తుంది.**

దామెర్ల సాయిబాబ

కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు. ఒకవేళ విరిగినా చికిత్స చేయించుకొని బతికించుకోవచ్చు. కానీ మాట జారితే వెనక్కి తీసుకోలేం. ఆ తర్వాత చేయగలిగిందేమీ ఉండదు. అందులోనూ కీలకపదవుల్లో ఉన్నవారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాధ్యతలు, అంతస్తులు అధికారం పెరిగేకొద్దీ మాట లకు విలువ పెరుగుతుంది. వారు మాట్లాడే ప్రతి మాటకు ఎంతో గౌరవం ఉంటుంది. ఎవరు ఎంత రెచ్చగొట్టినా, ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా కీలక బాధ్యతలు నిర్వహించే వ్యక్తులు ఎంతో సంయమనంతో వ్యవహరించా లి.బాధ్యతాయుతంగా మాట్లాడాలి. ఇటీవల కొందరు నేతల మాటలకు అదుపు లేకుండాపోతున్నది. ఏమి మాట్లాడుతు న్నారో, ఎలాంటి భాష మాట్లాడుతున్నారో వారికే తెలియ కుండాపోతున్నది. కీలక పదవుల్లో ఉన్నవారు సైతం రెచ్చ గొట్టే విధంగా కొన్ని సందర్భాల్లో బూతులు మాట్లాడటానికి కూడా వెనుకాడడం లేదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా కొందరు నేతలు వాడుతున్న భాష సభ్యసమాజం తలదించుకునేలా చేస్తుంది. పత్రికల్లో రాయలేని భాష మాట్లాడుతున్నారు. అయితే గతంలో అలాంటి వారు వాడిన భాషను పత్రికలు ప్రచురించకపోవడంతో ప్రజలకు అంతగా తెలిసే అవకాశం లేదు. కానీ ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత యధాతథంగా కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా ప్రసారం అవుతున్నాయి. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో కూర్చొని టీవీ చూడలేని, వినలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.సోషల్ మీడియా వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిపోతున్నది. వీరా మన ప్రజాప్రతినిధులు అంటూ ముక్కున వేలేసుకుంటున్న వారెందరో ఉన్నారు. అసలు రాజకీయంగా బూతులు మాట్లాడలేకపోతే నాయకులం కాలేమన్న భావన కొందరిలో పెరిగిపోతుండడం వల్లనే ఈ దురదృష్ట పరిస్థితులు దాపురిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.గౌరవంగా బతుకుతున్న మహిళలను కూడా ఈ రాజకీయాల్లోకి లాగుతున్నారు.ఇలా ఒకరినొకరు తీవ్ర పద జాలాలతో వ్యక్తిగతంగాదూషించుకున్న తర్వాత ఏదో సందర్భంలో కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా, ఆహ్లాదకరంగా నవ్వుతూ మాట్లాడుకోవడం చూస్తున్న వారు ఏమనుకుంటారో అనేది ఒక్కసారి ఆలోచించాలి. రాజకీయంగా వేసే అడుగులు, విమర్శలు రాజకీయాలకే పరిమితం కావాలి. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయ న్నది, సమీకరణలు ఎలా మారు తాయో, ఎప్పుడు ఏ పార్టీకి కప్పదాట్లకు పాల్పడుతారో ఊహకందని పరిస్థితులు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా కూడా నెలకొన్న పరిస్థితులు ఏ పార్టీతో ఎవరు పొత్తుపెట్టు కుంటారో, ఏ పార్టీతో ఒప్పందం చేసుకుంటారో వీటన్నింటిని మించి రహస్య ఒప్పందాల గూర్చి చెప్పలేని, ఊహించలేని పరిస్థితి. కత్తులు దూసుకున్నవారే కలిసిపోతుంటారు. చొక్కాలు మార్చినట్టుగా పార్టీలు మారుస్తున్న ఈరోజుల్లో నైతిక విలువల గురించి ఆలోచించడంలో అర్థంలేదు. వందలసంఖ్యలో కార్యకర్తలను తీసుకొచ్చి పార్టీ కండువాను కప్పుతున్నారు. ఎంత మందిని తమతోపాటు పార్టీని మార్పించి కండు వాలు కప్పితే అంత గొప్పగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి.పార్టీ నేతలు కూడా దీన్ని ప్రోత్సహిస్తున్నారు. గతంలో పార్టీలు మారే సంప్రదాయం లేదని చెప్పడం లేదు. అప్పుడు కూడా ఈ సంస్కృతి కొద్దోగొప్పో ఉంది. ఆనాడు పార్టీలు మార్చాలను కుంటే ప్రజలు ఏమనుకుంటారో, తమను భుజాన పెట్టు కొని మోసిన పార్టీ కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలనే జంకుభయం ఉండేది. సిద్ధాంతపరంగా వ్యతిరేకించి పార్టీలు మార్చిన వారుసైతం కార్యకర్తల సమావేశం

## ఒక్క మాట

ఏర్పాటు చేసివారితో చర్చించి తాము ఎందుకు పార్టీని మార్చాల్సి వచ్చిందో వివరించి తామున్న పార్టీద్వారా ఇచ్చిన పదవులను,హోదాలను తృణప్రాయంగా త్యజించి పార్టీని మార్చేవారు. ఇప్పుడు వేళ్లమీద లెక్కపెట్ట గలిగినవారు మాత్రమే ఇలాంటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఈ కప్పదాట్లకు చట్టంలో ఉన్న లొసుగులు కూడా కారణంగా చెప్పొచ్చు.గతంలో పార్టీ ఫిరాయింపులు ఎక్కువగా ఉన్నప్పుడు దాన్ని అడ్డుకునేందుకు రాజ్యాంగ సవరణే చేశారు. పార్లమెంటు,అసెంబ్లీ సభ్యుల అనర్హత సీట్ల ఖాళీకి సంబంధించి రాజ్యాంగంలోనే 101, 102, 190, 191 అధికరణను సవరించారు. పార్టీ ఫిరాయింపుల నిషేధానికి రాజ్యాంగంలో కొత్తగా పదో షెడ్యూల్ను చేర్చారు.ఒకపార్టీ తరపున ఎన్నికైన తర్వాత మరో పార్టీలోకి చేరినా సొంత పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా ఓటు వేసినా,విప్‌ను ధిక్కరించి ఓటింగ్ లో పాల్గొనకపోయినా ఆ సభ్యుడు అనర్హుడవుతాడని పదో షెడ్యూల్ స్పష్టం చేస్తోంది. ఆ తర్వాత అనేక రాష్ట్రాలు పదో షెడ్యూల్ అమలుకు చట్టాన్నిచేశాయి. పదో షెడ్యూల్లోని ఒక నిబంధన ప్రకారం ఒక రాజకీయ పార్టీ నుంచి శాసన సభకు ఎన్నికైన సభ్యుల్లో మూడోవంతు సభ్యులు విడిపోయి ప్రత్యేకంగా ఒక పార్టీగా ఏర్పడితే వారికి ఫిరాయింపు చట్టం వర్తించదు. కానీ ఈ నిబంధనను అడ్డం పెట్టుకొని కప్పదాట్లు పెరగడంతో దీన్ని అడ్డుకునేందుకు 2003లో 91రాజ్యాంగ సవరణ చట్టంద్వారా తొలగించారు. కానీ ఒక పార్టీ మరొకపార్టీలో విలీనం అయితే మొదటి పార్టీలోని మూడింట రెండువంతుల మంది విలీనానికిఆమోదముద్ర వేస్తే ఆ సభ్యులపై అనర్హతవేటు పడదు. ఇలాంటి లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వాలనే కూల్చివేస్తున్నారు. పదో షెడ్యూల్ కింద తీసుకునే చర్యలపై న్యాయస్థానాలకు విచారణ అధికారం ఉండదని ఆదిలో పేర్కొన్నా అది 368 వ రాజ్యాంగ అధికరణలో రెండో క్లాజుకు విరుద్ధమని సుప్రీంకోర్టు ఆ తర్వాత స్పష్టంచేసింది. మొత్తం మీద ఈ చట్టాలుకానీ నిబంధనలు కానీ ఫిరాయింపులను నిరోధించ లేకపోతున్నాయి. పలానా సభ్యులు పార్టీని ఫిరాయించారని సభాపతులకు తెలియ చేసినా దానిపై ఎటూ తేల్చకుండా నానబెట్టడంతో చట్టం నిరుపయోగంగా మారుతున్నది. స్పీకర్ ఎంతకూ నిర్ణయాలు తీసుకోవడం లేదని, కల్పించుకోవాలని న్యాయ స్థానాలను ఆశ్రయించారు. మణిపూర్‌లో కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి బిజెపిలోకి ఫిరాయించిన శాసనసభ్యుడిపై అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ 2017లో స్పీకర్‌కు పలు పిటిషన్లు అందాయి. దీంట్లో జోక్యం చేసుకున్న సుప్రీం కోర్టు నాలుగు వారాల్లో పరిష్కరించాలని స్పీకర్‌ను కోరింది. ఇక తెలంగాణలో బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయిం చిన ముగ్గురు శాసన సభ్యులను అనర్హులుగా ప్రకటించాల న్న పిటిషన్లను నాలుగు వారాల్లో పరిష్కరించాలని గత నెల తొమ్మిదోతేదీన తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అలా జరగకపోతే ఈ వివాదాన్ని తామే సుమోటోగా స్వీకరించి తేలుస్తామని స్పష్టంచేసింది. స్పీకర్లు నిర్ణయం తీసుకోకుండా ఏళ్ల తరబడి కాలం గడపడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. వారికి నిర్దిష్టమైన కాలపరిమితులు నిర్ణయిస్తే సమస్యకుకొంతవరకు పరిష్కారం లభించవచ్చు. ఏదిఏమైనా చట్టాలు ఎన్నిచేసినా ఈ కప్పదాట్లు ఆగడం లేదు.ఆ విషయం అలా వదిలిపెడితే ఒక పార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా వ్యక్తిగతంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు, విమర్శలు చేసి మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్షపెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత దూషణలు గుప్పిస్తున్నారంటే ఏమను కోవాలి. ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి. అలాగే కలుసుకున్నప్పుడు మళ్లీ విడిపోతామనే కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తించుకుంటే ఎవరి పరిధిలో వారు ఉంటారు. ఇది పార్టీ నేతలకైనా, వ్యక్తులకైనా వర్తిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో పొల్లు మాటలతో తమ ప్రతిష్టను తామే దిగజార్చుకుంటున్నారు. చోటామోటా నాయకులు సైతం తమ స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. ఇలాంటి భాష వాడినప్పుడు బహిరంగ సభల్లో కేరింతలతో పాటు చప్పట్లు కొట్టవచ్చు. ఆ చప్పట్ల కోసమే కొందరు నేతలు అలాంటి భాషను మాట్లాడుతుండవచ్చు. ఇది సభ్యతా సంస్కారం కాదు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు అలాంటి భాష మాట్లాడడం ఏమాత్రం సమంజసంకాదు. ఈ దుస్సంస్కృతి గ్రామాలకు కూడా విస్తరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో పెద్దలు ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి. ముఖ్యంగా కప్పదాట్లను నియంత్రించేందుకు చట్టాల్లో ఉన్న లొసుగులను సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ●

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి మన రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికి ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు, పెడుతూనే ఉన్నారు. అయినా ఆశించిన ఫలితాలు చేకూరలేదు. ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగుతూనే ఉంది.కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత రెండు, మూడు నెలలుగా విజృంభించిన విషజ్వరాలు ముఖ్యంగా సన్నజనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. నిన్న, మొన్నటివరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోతున్నాయి. గుండెజబ్బులకు వయసుతో తేడా లేకుండా చిన్నాపెద్ద అందరూ గురవుతున్నారు.వ్యాధి నిర్ధారణ కోసమే వేలాది రూపాయలుఖర్చు చేయాల్సిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు.గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల జ్వరాలు ప్రజారోగ్యంపై దాడి చేస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో తదితర విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు.ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలియనివి కావు. అయినా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేకపోతున్నారు. కార ణాలు ఏమిటి? కారకులు ఎవరు? పరిశీలించాల్సిన సమయం ఇది. రోగ నిరోధక శక్తి ఒక్కరోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు అర్థాకలితో అలమటించేవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి.నీటి, వాయు కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ వస్తుందంటే కొన్ని నగరాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. ఢిల్లీలో వాయుకాలుష్యం కారణంగా గత యేడాది పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీయే కాదు భారత దేశంలోని అనేక నగరాలు, పట్టణాలు వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. దీనికితోడు వాహన కాలుష్యం కూడా తోడవుతున్నది. అన్నింటికంటే మించి కేన్సర్ వ్యాధి మానవాళిపై పంజావిసరడం ఆందోళన కలిగిస్తున్నది. దీనిబారిన పడి లక్షలాది మంది ఆర్థికంగా చితికిపోతుంటే మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందకప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.దేశంలో 2022లో పద్నాలుగులక్షల అరవైనాలుగువేల కేన్సర్ కేసులు నమోదు కాగా అది మరో మూడేళ్ల నాటికి పదిహేను లక్షల డెబ్బైవేల వరకు పెరగవచ్చునని భారత వైద్యపరిశోధన మండలి కేన్సర్ నమోదు కార్యక్రమం నివేదిక వెల్లడించింది. యాభైయేళ్లు రాకముందే మహిళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండడానికి వారి జీవనశైలి, సంబంధిత అలవాట్లే ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను జీవన శైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్‌బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మరొకపక్క పెరుగుతున్న ధూమపానం కూడా ఈకేన్సర్‌ను పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. సిగరెట్ పొగ పీల్చేవారే కాదు, వారు పీల్చి వదిలిన పొగను పీలుస్తున్న చుట్టుపక్కల వారికి కూడా వ్యాధులు వ్యాపిస్తున్నాయి. అయితే దీనిపై సమగ్రమైన అవగాహన పెంచేందుకు అంతగా కృషి జరగడం లేదనే చెప్పొచ్చు. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హానికలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియందికాదు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా చెప్పుకునే పాలక పెద్దలు ఈ ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జన చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి.ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి.వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాలి. ప్రధానంగా ధూమపానం నిషేధం విషయంలో ద్వంద్వ వైఖరిని విడనాడాలి. మరొకపక్క ప్రభుత్వ వైద్యరంగంలో మౌలికవసతులను కల్పించడంతోపాటు అవసరం మేరకు డాక్టర్లను, సిబ్బందిని నియమించాలి.

తన ధననష్టాన్ని, తన మానసిక దురవస్థను, తన ఇంట్లోని కలహాల్ని, తనకు జరిగిన మోసాన్ని, అవమానాన్ని రహస్యంగానే ఉంచడం వివేకి లక్షణం.



బైరన్

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది. ఇచ్చి పుచ్చుకోవటాలు లేకుండా సంఘజీవితం ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### హద్దులు మీరుతున్న ఆరోపణలు

**ఇటీవల**కాలంలో రాజకీయ విభేదాలు లక్ష్యంగా చేసుకొని ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో నాయకులు హద్దు మీరుతూ విచక్షణారహితంగా మాట్లాడుతున్న మాటలు వివాదాస్పదం అవటమే కాకుండా సమాజంలో అందరినీ ప్రభావితం చేస్తున్నాయి.తాజాగా సినీనటులు నాగచైతన్య విడాకులకు కెటిఆర్‌ను ముడిపెడుతూ తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తెలుగు సినిమా పరిశ్రమతోపాటుగా ప్రజలందరూ చర్చించుకోవడంతో తీవ్ర దుమారం రేగింది. ఒక మహిళా మంత్రిగా బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యపదవిలో కొనసాగుతూ కేవలం ప్రత్యర్థులను దూషించడానికి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం మీడియా కవరేజీల కోసం ఊగాహానాల ఆధారంగా మహిళానటిపై ఇలాంటి ఆరోపణలు చేయడం ఏమాత్రం క్షమార్హంకాదు. ఏదైనా విషయాన్ని మాట్లాడేటప్పుడు ఒకటికి పదిసార్లు ఆలోచించి మాట్లాడాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### దసరాకు ప్రత్యేక బస్సులు నడపాలి

**దసరా** పండుగకు ఊర్లకు వెళ్లే వారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. తెలంగాణ ప్రజలకు ముఖ్యమైన పండుగ దసరా కావున ఎక్కువ మంది సొంతూర్లకు వెళ్తారు. అదే విధంగా స్కూల్, కాలేజీ పిల్లలకు సెలవులు ప్రకటించడంతో ఊరిబాట పడుతున్నారు. దీంతో ఎటు చూసినా బస్‌స్టాండ్‌లు ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్నాయి. వారి ప్రయాణం సురక్షితంగా, క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలంటే సరిపడా బస్సులు నడపాలి. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### ఇంటర్‌లో హిందీ భాష!

**మాతృభాష** తర్వాత ఎంతో ప్రాధాన్యత గల రాజభాష అయినటువంటి హిందీభాషాపరీక్షల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పాఠాలను తగ్గించడం, ఇరవై మార్కులకే పాస్ మార్కులుగా ఉంచడం సరైనది కానేకాదు. ఇంటర్మీడియేట్‌లో ఏమాత్రం పరిచయం లేని సంస్కృత భాషకు బదులు హిందీని ప్రవేశపెట్టాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### న్యాయస్థానాల ఆదేశాలు బేఖాతరు

**రాష్ట్రంలో** గత ప్రభుత్వ పాలనలో పలువురు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ అధికారులు అధికార దుర్వినియోగానికి, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వైనాలు వెలుగు చూస్తున్నాయి. అలాగే న్యాయస్థానాల ఆదేశాలను సైతం బేఖాతరు చేశారు. సభ్యసమాజం తలదించుకునేలా పలువురు మహిళలను వేధింపులకుగురిచేశారు. ఇందుకు అప్పటిపాలకులదే పూర్తి బాధ్యత. ఎందుకంటే ఈ అధికారులకు ప్రలోభాలు ఎరవేసి వారుచెప్పిన విధంగా పనిచేసే విధంగా వ్యూహం పన్ని మరీ ఇరికించారు. అలాప్రలోభాలకు లోబడిన అధికారులుఇప్పుడు జైళ్ల పాలయ్యే దుస్థితికి వచ్చారు.ఇప్పటికైనా ఈఅధికారులు అప్పటి పాలకుల అనైతిక, చట్ట విరుద్ధకార్యకలాపాలను వాస్తవాలను వెల్లడించాలి. ప్రస్తుత ప్రభుత్వం నేరాలకు పాల్పడిన సూత్రధారులను, పాత్రధారులనుగుర్తించి కఠినశిక్షలు పడేలాచర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రాజకీయ వివాదంగా తిరుపతి లడ్డూ

**తిరుపతి** లడ్డు వివాదం దాని చుట్టూ తిరుగుతున్న సామాజిక రాజకీయ వివాదాలు మొత్తానికి వెంకన్న బాబు భక్తులకు ఇటు సనాతన ధర్మ ప్రచారకులకు ఆవలంభించే భక్తులకు ఒక విధంగా మనోభావాలకు ఆటంకం కలిగించేలా ఉన్నాయి అనడంలో అనుమానం లేదు. రాజకీయ నాయకులు, సినిమా వాళ్లు కొందరు నాస్తిక వాదులు చేసేటువంటి ప్రసంగాలు, వీడియోలు,ఇంస్టాగ్రామ్‌లు మరింత రెచ్చగొడుతున్నాయి అనడంలో సందేహం లేదు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ చెప్పిన మాటలు మననంచేసుకొని అర్థంచేసుకొనిఏమాతానికైనా సమస్యను పరిష్కరించడంలో అందరి పాత్రఉంటేనే సెక్యూలరిజం అనవచ్చు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### హైడ్రాతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలు

**నగరంలో** రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుంది. జనాభాకి తగిన రోడ్లు కొరవడ్డాయి. జంట నగరాలలో అనేక ప్రాంతాల్లో రోడ్డు వైండింగ్ చేపట్టాలి. ఎన్నో ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ నేటికీ వాటి అమలు కాలేదు. ముఖ్యంగా నగరాలలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. గంటల తరబడి ప్రజల సమయంట్రాఫిక్ జామ్‌లో గడిచిపోతుంది. పెరిగే వాహనాలకు సరిపడ రోడ్ల విస్తరణ లేదు. ప్రభుత్వం తక్షణం నగరంలో రహదారులను విస్తరించాలి. దీనికి హైడ్రాను వినియోగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మూఢనమ్మకాల నిర్మూలనలో అవగాహన అవసరం

దుంగ జయరాం

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాజిల్లాలోని ఒక గ్రామంలో 15 సెప్టెంబరు 2024నాడు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో పోలీసు హెడ్ కానిస్టేబుల్‌తోసహా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులను కొట్టి చంపారు. అలాగే ఇదే కారణంతో రాష్ట్రంలో బలోదబజార్ భటపరా జిల్లాలో సెప్టెంబర్ 12నాడు 11 నెలల బాలుడితోసహా ఒక కుటుంబంలోని నలుగురు సభ్యులను హత్య చేశారు. ఇవన్నీ చేతబడి లేదా క్షుద్రపూజ చేస్తున్నారనే అనుమానంతో జరుగుతున్న హత్యలు. ఇవన్నీ మూఢనమ్మకాలు. ఇటువంటి దాడులు లేదా హత్యలను ఆపవలసిన బాధ్యత మనందరి మీద ఉంది.నమ్మకాలు, విశ్వాసాలు మనుషులను అభివృద్ధి పథంలో నడిపిస్తే మూఢనమ్మకాలు మనుషుల పతనానికి కారణమవుతాయి. కొన్ని గ్రామాల్లో చిల్లంగి, బాణామతి, క్షుద్ర విద్యలు వలన ఆయా ప్రదేశాల్లో మరణాలు, పంట నష్టాలు, కుటుంబాలలో మరణాలు లాంటివి జరుగుతాయని అపోహ ఉంది. వీటికి కారణం ఆయా ఊర్లలో ఉన్న వ్యక్తి లేదా కుటుంబం చేతబడి చేశారని నమ్మి వాళ్లపై భౌతికంగా దాడి చేయడమో లేదా హత్య చేయడమో చేస్తూ ఉంటారు. ఈ యేడాది జాతీయ నేర గణాంక సంస్థ విడుదల చేసిన నివేదిక 2022లో క్షుద్రవిద్యలు కలిగి ఉన్నారనో లేదా చేతబడి చేస్తున్నారనో ఒక మూఢనమ్మకంతో దేశవ్యాప్తంగా 85హత్యలు నమోదయ్యాయి. ఇటువంటి మరణాలు 25 నమోదు చేసి ఛత్తీస్‌గఢ్ మొదటిస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో 20,జార్ఖండ్‌లో 11,ఆంధ్రప్రదేశ్‌లో 8, మహారాష్ట్రలో 3,తెలంగాణ అస్సాం,కేరళలో చెరో ఒకటి ఇటువంటి హత్యలు జరిగాయి.దేశం మొత్తం మీద ఈ కారణాలతో2015 నుండి 2021 వరకు 663 మంది బలయ్యారు. ఇటువంటి హత్యలలో జార్ఖండ్ 19.45,ఒడిశా14.03, ఛత్తీస్‌గఢ్14.93, మధ్యప్రదేశ్ 17.04 శాతాలతో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. మంత్రి విద్య, క్షుద్ర ప్రేరేపిత నేరాలపై ప్రత్యేకంగా వ్యవహరించే కేంద్రప్రభుత్వ చట్టం ఏదీ మన దేశంలో లేదు. రాఘవ్ లఖన్‌పాల్ అనే యంపి 2016లో ఎంపి మంత్రగత్తెల నిరోధక బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినా కూడా ఆమోదం పొందలేదు.కొన్ని రాష్ట్రాలు వారికే పరిమితమైనట్లుగా చట్టాలు చేశాయి. బీహార్ అక్టోబరు 1999లో ప్రివెన్షన్ ఆఫ్ విచ్ (డైన్) ప్రాక్టీసెస్ పేరుతో చట్టాన్ని రూపొందించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. 2005లో ఛత్తీస్‌గఢ్,2013లో ఒడిశా, మహారాష్ట్ర 2015లో రాజస్థాన్, 2018లో, 2020లో కర్ణాటక రాష్ట్రాలు తెచ్చాయి. ఇటువంటి దాడులలో పురుషుల కంటే ఎక్కువగా స్త్రీల సంఖ్యే ఎక్కువ. పేదలు, సామాజికంగా వెనుకబడిన కులాలవారు, వృద్ధులు, ఒంటరి మహిళలు గిరిజనులు బాధితులుగా ఉంటున్నారు. నిందారోపణ బాధితులు రాళ్లతో కొట్టివేతకు, అవయవాల కోతకు,ఉరితీతకు, సజీవంగా దహనానికి గురవుతున్నారు. స్త్రీలపై హత్యాచారాలు కూడా జరుగుతున్నాయి. కొంతమందిపై గ్రామ బహిష్కరణకు కూడా గురవుతున్నారు.వారిలో కొంతమంది మానసిక క్షోభతో ఆత్మహత్యలుకూడా చేసుకుంటున్నారు. పేదరికం, మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, పుకార్లు ప్రచారం, ఆస్తి వివాదాలు వంటివి ప్రధాన కారణాలు. మానసిక ఆరోగ్య సమస్యలు లేదా వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు తరచుగా అజ్ఞానం మూఢనమ్మకాల కారణంగా మంత్రగాళ్లుగా నిందించబడుతున్నారు.నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వలన చైతన్యం ఉండడం లేదు. సరైన సమయంలో వైద్యం అందకపోవడంవలన ఆయా ప్రాంతాలలో మరణాలు ఎక్కువగా నమోదవుతాయి. ఇటువంటి మరణాలు మంత్రతంత్రాల ఫలితంగా జరుగుతాయనే అపోహపడతారు. మరికొన్ని కారణాలు చూస్తే ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. మహిళల ఆస్తిని హరించడానికి,లైంగిక అభివృద్ధిని నిరాకరించే చోటప్రతీకారం తీర్చుకోవడానికి, చిన్న చిన్న వివాదాలకు మహిళలను శిక్షించడానికి మంత్రగత్తే అని నింద వేస్తున్నారు. 2021లో జార్ఖండ్ ప్రభుత్వం కేంద్ర సహాయంతో ప్రాజెక్టు గరిమాను ప్రారంభించింది. బాధితులకు కౌన్సిలింగ్, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ, జీవనోపాధి అవకాశాలను అందించి వారికి సాధికారత కల్పించడం ద్వారా మంత్రగత్తెలపై దాడులను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో ఈ మూఢనమ్మకాలపై చైతన్యం కలిగించాలి. ఎక్కువగా ఇటువంటి హత్యలు జరిగే గ్రామాలలో మౌలికసదుపాయాలను కల్పించాలి. విద్యా,ఆరోగ్యం, వైద్యసౌకర్యాలు అందుబాటులోకి తేవాలి. పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాలి. మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలి.కొంతమంది భూతవైద్యం పేరిటచేసే వ్యాపారులను అరెస్టుచేయాలి. సమాజం దృక్పథాన్ని మూఢనమ్మకాలపై నమ్మకాన్ని మార్చడానికి అవగాహన పెంచడానికి ఈ సమస్యను విద్యార్థుల పాఠ్యాంశాల్లోకి తేవాలి. ●

# పారిశుధ్య కార్మికుల శ్రమశక్తిని గుర్తించలేరా?



మేకిరి దామోదర్

మనదేశ ప్రజానీకం ఆరోగ్యంగా ఆనందంగా అత్తరు సెంట్లు చల్లుకొని ఆదమరిచి నిద్రిస్తుంటే పారిశుధ్య కార్మికులు కోడికూత పొద్దున్నే నిద్రలేచి చెత్తాచెదారం, అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధ మయమైన వాసనలను అత్తరుల్లా పూసుకుంటూ శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు కూడళ్లు పరిశుభ్రంగా కలకలాడుతుంటాయి. అలాంటి వారి సేవలు అనన్యసామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పులేదు. దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజాశ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణప్రధానం అని వందేళ్లక్రితమే గాంధీ పిలుపునిచ్చారు. ప్రజారోగ్యం బాగుండాలంటే ఇల్లువాకిలితోపాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రతపైనే ఆధారపడి ఉంటుంది. అంతేకాదు ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలని నొక్కి చెప్పారు. ఆయన ఆవేదనకు మన్నన దక్కడం లేదు. స్వతంత్ర భారతంలో 1981 నాటికిఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి అది కాస్త పారిశుధ్య వసతులు ఉన్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతం చేరింది. ఈ నత్తనడక ప్రగతి వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న 'స్వచ్ఛ భారత్‌కు' శ్రీకారం చుట్టారు నాటి, నేటి ప్రధాని మోడీ. కానీ నిధులు కేటాయించి ప్రచారం, పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనేలేదు.'స్వచ్ఛభారత్' కింద నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీసంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్ల వాడకం తగ్గుతుందని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం కమిటీ నిరుడు పేర్కొంది. స్వచ్ఛభారత్ పూర్తయిన సందర్భంగా ఈ ఉద్యమం విజయవంతం అయిందని పాఠశాలలో పిల్లలతోపాటు చీపురుపట్టి ఊడుస్తూ ప్రచారం చేశారు. ఈ విజయవంతానికి ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల జీవి



తాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో, పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు.ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యేచెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలుపట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పున:శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తుంది. మరోవైపు పారిశుధ్య కార్మికులు బతుకుల్లో ఆర్థిక పరిస్థితి మారడం లేదు.తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాలవారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాల్లోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల బతుకుల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో మహానగరాల్లో పారిశుధ్య మురికి పనులు చేస్తున్న కార్మికులు, ఎస్సీ,ఎస్టీ ఓబిసి వర్గా లవారే 92శాతానికిపైగా ఉన్నారు. మురుగు నీరుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రంచేసే సఫాయి (కార్మికు)లు అధికభాగం వారే ఉన్నారు. భారత్‌లోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిచేస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి మూడువేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న 38వేల మంది కార్మికుల్లో 91.9 శాతం మంది ఎస్సీ,ఎస్టీ,ఓబిసిల నుంచే ఉన్నారు. వీరిలో ఎస్సీవర్గం నుంచి అధికంగా 68.9శాతం మంది ఉండగా, 14.7 శాతం మంది ఓబిసిలు, 8.3శాతం మంది ఎస్టీలున్నారు. ఎనిమిది శాతంమంది జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు.దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం సమాచారాన్ని వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల బతుకులను ప్రజాపాలనలో కూడా మార్చలేకపోతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికులు చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశింప చేసి వారిని ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. పాలకులు వారి వేతనాలు పెంచి ఆ వృత్తి పట్ల గౌరవం, భరోసా, భద్రత కల్పించి వాళ్ల బతుకుల్లో వెలుగు నింపాలి. పారిశుధ్య (సఫాయి) కార్మికులు యాచకులు కాదు. వారి వెలకట్టలేని శ్రమశక్తిని గుర్తించి న్యాయం చేయాలి. ●

## గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** స్థానిక విద్యానగర్ 3వలైనులోని శ్రీసాయి నాథ సన్నిదానంలో శ్రీదేవీ శరన్నవరాత్ర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారిని శ్రీగాయత్రీ దేవిగా అలంకరించారు.



గుంటూరు వార్త

## అగ్నిప్రమాదంలో వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధం

**భట్టిప్రోలు(నిజాంపట్నం), అక్టోబరు 4, ప్రభాతవార్త:** ప్రమాదవ శాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ట్రాక్టర్‌పై తరలిస్తున్న వరిగడ్డి దగ్దమైన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలులో శుక్రవారం రాత్రి జరిగింది. భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య కథనం ప్రకారం ఎపి39యుడబ్ల్యు5687 నెంబరుగల ట్రాక్టర్ వరి గడ్డితో వస్తున్నది. చావలి బస్టాండ్ సెంటర్లో ట్రాక్టర్‌పైనున్న వరి గడ్డికి విద్యుత్ వైర్లు తగలటంతో నిప్పు అంటుకుంది. చుట్టుప్రక్కల ప్రజలు కేకలు వేయటంతో ట్రాక్టర్‌ను నిలిపివేసి వరిగడ్డిని ట్రక్కునుంచి తొలగించారు. ట్రాక్టర్‌కు,ట్రక్కుకు ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. సకాలంలో ప్రజలు స్పందించటంతో ప్రమాదం తప్పిందని తెలిపారు .



# ఐసిఐసిఐ బ్యాంకులో తవ్వే కొద్ది భారీ అక్రమాలు

- -ఐసిఐసిఐ బ్యాంక్ వద్ద కొనసాగుతున్న బాధితుల ఆవేదన-బారులు తీరిన లబ్దిదారులు
- - కోట్ల రూపాయిల బంగారు వస్తువులు, డిపాజిట్లు కోల్పోయామని గగ్గోలు పెడుతున్న ఖాతాదారులు
- - పోలీస్ స్టేషన్‌లో పిర్యాదుచేసిన 100మంది ఖాతాదారులు
- -దీనికి పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం : బ్యాంకుజియం
- - ఖచ్చితంగా నష్టపోయిన ఖాతాదారులకు బ్యాంక్‌నుంచి ఆర్థిక రక్షణ కల్పిస్తాం : జియం సందీప్ మెహతా

చిలకలూరిపేటరూరల్,అక్టోబర్4,ప్రభాతవార్త: చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో డిపాజిట్‌దారులు, గోల్డ్‌లోన్‌లు, లాకర్‌లో దాచుకున్న బంగారు ఆభరణాలను అప్పటి మేనేజర్ నరేష్, అతని బృందంతో కలసి కుమ్మక్కై కోట్లాది రూపాయిలు దోచుకున్న సంఘటన విదితమే. ఈ విషయం చిలకలూరిపేట పట్టణంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది. కష్టపడి పదుల సంవత్సరాలు సంపాదించుకున్న సొమ్మును వడ్డీకోసం, పిల్లల భవిష్యత్ కోసం బ్యాంక్‌లో దాచుకుంటే బ్యాంక్ మేనేజర్ నరేష్,వారి సిబ్బంది అందరూ కలసి దోచుకోవడంతో ఖాతాదారులంతా రోడ్డున పడ్డారు.తమ కుటుంబాలు జీవనం ఎలా గడపాలా అని




పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఐసిఐసిఐ చిలకలూరిపేట శాఖ

బ్యాంక్ వద్ద అధికారులను ప్రశ్నిస్తూ కళ్లనీళ్ల పర్యంతమవుతున్నారు. తమ కొడుకులు, కూతుళ్ల వివాహల కోసం దాచుకున్న డిపాజిట్లపై తమకు తెలియకుండా బ్యాంక్ మేనేజర్ నరేష్ అతని బృందం ఓడీలు తీసుకొని ఆ డబ్బును కొల్లగొట్టారనివివరించారు. అదేవిధంగా పట్టణానికి చెందిన చిరు వ్యాపారి సుంకర నాగేశ్వరరావు తమకు చెందిన 60 సెవర్లు షుమారు రూ40లక్షలు విలువచేసే మొత్తం బంగారు వస్తువులను దొంగల భయం వలన ఐసిఐసిఐ బ్యాంక్‌లో లాకర్ తీసుకొని దాచుకుంటే నేడు ఆ లాకర్‌లో వస్తువులే కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామానికి చెందిన పెద్దిపాక కమలమ్మ కూడా తనకు చెందిన 239 గ్రాములు బంగారు వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెడితే నేడు ఒక్క వస్తువుకూడా లాకర్‌లో లేవని కన్నీరుమున్నీరుగా ఎడుస్తూ చెప్పారు. మండలంలోని పంగులూరివారిపాలెం గ్రామానికి చెందిన గంగా గోపాల్‌రావు తనకు చెందిన 218 గ్రాములు బ్యాంక్‌లో తాకట్టుపెట్టిరూ 5లక్షలు రుణం తీసుకున్నామని, ఇటీవల మే నెలలో దానికి సంబందించి రూ45వేలు వడ్డీకూడా చెల్లించమని సంబందిత సిబ్బందికి ఇవ్వగా దానిని తన ఖాతాలో జమచేయలేదని, నేడు బ్యాంక్‌లో చూడగా తన పేరుమీద గోల్డ్‌లోనే లేదని, అది రద్దయిందని, మరొకరి పేరుమీద అదే వస్తువులతో లోను మేనేజర్ తీసుకున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన కోటేశ్వరమ్మ రూ45లక్షలు బ్యాంక్‌లో డిపాజిట్ చేయగా దానిపై తమకు తెలియకుండా బ్యాంక్ సిబ్బంది ఓడి తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషోత్తమపట్నానికి చెందిన తోట శీనయ్యనాయుడు తమ ఇద్దరు కుమార్తెల పేరుమీద ఇటీవల బైపాస్ రోడ్‌లో తమకు చెందిన పొలం ప్రభుత్వం తీసుకోగా రూ 2కోట్లు ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తే దానిని తీసుకువచ్చి బ్యాంక్‌కి డిపాజిట్‌ను మేనేజర్ నరేష్ ద్వారా చేయగా, అతను తమకు ఇచ్చిన డిపాజిట్ కాగితం ఒరిజినల్ కాదని, ఫేక్ అని ప్రస్తుత మేనేజర్ చెప్పడంతో అతను బ్యాంక్‌లోనే కుప్పకూలిపోయాడు. ఈ విధంగా షుమారు 100మంది తాము పోగొట్టుకున్న బంగారు వస్తువులు, డిపాజిట్లు గురించి బ్యాంక్‌లో వ్రాత పూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ పిర్యాదులన్నింటిని పట్టణ సిఐ పి రమేష్ పరిశీలించారు. ఖాతాదారులందరికి ఒరిజినల్‌గా నష్టపోయిఉంటే వారికి బ్యాంక్ నుంచి ఆర్ధికంగా రక్షణ కల్పిస్తామని ఐసిఐసిఐ బ్యాంక్ జియం సందీప్ మెహతా తెలిపారు. ఖాతాదారుల పిర్యాదులన్నింటిని బాంబేలో ఉన్న తమ సెంట్రల్ ఆఫీస్‌కు కూడా పంపుతున్నామని, ఆవసరమైతే ఈ కేసును సిబిఐకి కూడా అప్పచెపుతామని తమపై అధికారులు చెప్పారని ఆయన వివరించారు. ఖాతాదారులకు బ్యాంక్ నుంచి నష్టం కలుగకుండా మోసం చేసిన మేనేజర్, తనకు సహకరించిన సిబ్బందిపై కేసులు నమోదు చేస్తున్నట్లు పట్టణ సిఐ రమేష్ తెలిపారు.



లాకర్‌లో పెట్టిన 60 సవర్ల బంగారు వస్తువులు కనిపించడంలేదని వాపోతున్న సుంకర నాగేశ్వరరావు, తాకట్టు పెట్టిన 214 గ్రాముల బంగారు వస్తువులు బ్యాంక్‌లో లేకుండా పోయాయని ఆవేదన చెందుతున్న గంగా గోపాలరావు, లాకర్‌లో పెట్టిన 239 గ్రాములు బంగారు వస్తువులు కనిపించడంలేదని ఆవేదన చెందుతున్న పి కమలమ్మ,రూ45లక్షల తమ డిపాజిట్‌పై ఎవరో ఓడి తీసుకున్నారని పిర్యాదు చేస్తున్న పి కోటేశ్వరమ్మ

## 40వరోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాల వెల్లువ

మంగళగిరి,అక్టోబర్ 4,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి,వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ 40వ రోజు ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు.

-అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లి బ్రహ్మానందపురానికి చెందిన సిహెచ్ ఆగ్నేసు కోరారు.

-భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న తాను ఇటీవల ఓ భవన నిర్మాణం సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డానని,వైద్య ఖరు ్చలకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని నూతక్కికి చెందిన వి.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.జీవనోపాధి అవకాశం కల్పించడంతోపాటు పిల్లలకు చదువులకు కూడాసాయం అందించాలని కోరారు.

-రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనకు శరీరంలోని ఎడమభాగం పూర్తిగా పనిచేయడంలేదని,వికలాంగ పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి 14వ వార్డుకు చెందిన బిట్రు హేమ కిషన్ విజ్ఞప్తి చేశారు.

-గత వైసీపీ ప్రభుత్వ అండతో డబుల్ రిజిస్ట్రేషన్ చేసి తాము కొనుగోలు చేసిన స్థలాన్ని కబ్జా చేశారని కృష్ణాజిల్లా బట్లపెనుమర్రుకు చెందిన సంగిశెట్టి వెంకట సీతారావమ్మ,మాచర్ల విజయలక్ష్మీ ,మునగాల మాధవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.



-గతేడాది విజయవాడ బస్‌స్టేషన్ లో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్లాట్‌ఫామ్ పై ఉన్న ప్రయాణీకుపై బస్సు దూసుకొచ్చిన ఘటనలో తన ఆరు నెలల కుమార్తు మరణించాడని,ఆ మనోవేదనతో ఉద్యోగం కోల్పోయానని బాపట్ల జిల్లా పంగలూరు కు చెందిన కాటి యల్లమంద మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటిపర్యంతమయ్యారు. కుటుంబ జీవనం కోసం ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

-డిఎస్సీ,ఎస్సై.కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు శిక్షణ కోసం స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని రంపచోడవరానికి చెందిన డాక్టర్ పల్లాల రాజ్‌కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

-వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా అసిస్టెంట్ ఇంజనీర్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఏలూరు జిల్లా పెదవేగికి చెందిన రాజబోయిన సీతమ్మ మంత్రి లోకేష్ ను కలసి ఫిర్యాదు చేశారు.గతప్రభుత్వ హాయాంలో అన్ని డాక్యుమెంట్లతో విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేశాను,రూ.44వేలు చెల్లించి డిడి కూడా సమర్పించాను,అయితే పెదవేగి అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ స్థంబాల ఏర్పాటు,విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారు.పలుమార్లు విన్నవించినా ఫలితం లేదు.విచారించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

## నరసరావుపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో కోట్ల రూపాయలు గల్లంతు అంటున్న బాధితులు

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో కోట్ల రూపాయలు గల్లంతైనట్లు బాధితులు చెప్తున్నారు. రెండు రోజుల క్రితం చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో జరిగిన రూ.50 కోట్ల కుంభకోణం వెలుగులోకి రావడంతో నరసరావుపేటలోనూ ఈ బ్యాంక్‌కు సంబంధించి డిపాజిట్‌దారులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం నరసరావుపేటకు చెందిన వెంకటేశ్వరరెడ్డి అనే డిపాజిట్‌దారుడు మాట్లాడారు. నరసరావుపేట ఐసిఐసిఐ బ్రాంచ్‌లో రూ.65 లక్షలు తాను డిపాజిట్ చేశానన్నారు. దాంతో పాటు పెద్ద సంఖ్యలో పలువురు నరసరావుపేటలో డిపాజిట్లు చేయడం జరిగిందన్నారు. చిలకలూరిపేటలో జరిగిన గోల్‌మాల్‌కు సంబంధించి సూత్రదారిగా ఉన్న మేనేజర్ నరసరావుపేటలో పని చేయడం జరిగిందన్నారు. ఆయన హయాంలోనే తమలాంటి వారి డిపాజిట్లు కోట్ల రూపాయలు దారి మళ్ళడం జరిగిందన్నారు. డిపాజిట్‌కు సంబంధించి ఖాతాదారులకు తెలియకుండానే ఓడి తీసుకున్నారన్నారు. అదే విధంగా తాకట్టుపెట్టిన బంగారు నగలకు సంబంధించి ఇదే విధంగా సదరు మేనేజర్ మోసం చేశారన్నారు. మోసం చేసిన మేనేజర్‌కు నరసరావుపేట, చిలకలూరిపేట బ్రాంచ్‌ల సిబ్బంది సహకరించారని ఈ సందర్భంగా బాధితులు తెలిపారు. తమకు జరిగిన మోసంపై ప్రభుత్వం, పోలీసులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని బాధితుడు వెంకటేశ్వరరెడ్డి కోరారు.



మాట్లాడుతున్న బాధితుడు వెంకటేశ్వరరెడ్డి

## కార్డన్ సెర్చ్‌లో మారణాయుధాలు లభ్యం

**అమరావతి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లాది గ్రామంల శుక్రవారం ఉదయం అమరావతి పోలీస్‌స్టేషన్ పరిధిలో 70 మంది సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించామని సి.ఐ.



శ్రీనివాసరావు తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ హనుమంతరావు మల్లాది గ్రామంలో ఇంటింటికి తిరిగి తన బృందంతో మారణాయుధాలు కలిగిన పలు ప్రదేశాలను గుర్తించారు. బడిసెలు, పొడవాటి కత్తు, చిన్న కత్తులు, రాడ్లు, కొడవలి, గొడ్డళ్ళు,రాళ్ళ మూటలు, ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శాంతియుతంగా గ్రామాలలో ప్రజలు జీవించాలని మారణాయుధాలతో దాడులకు దిగకూడదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగాయత్రీదేవి అలంకరణలో శ్రీభ్రమరాంబ అమ్మవారు

**పెదకాకాని, అక్టోబర్4,ప్రభాతవార్త:** పెదకాకాని శివాలయంలో దసరా నవరాత్రులలో భాగంగా రెండువరోజు శ్రీఅమ్మవారు భక్తులకు శ్రీగాయత్రీదేవి అలంకారములో అనుగ్రహించినారు.అనంతరము ఉదయం5.00 సుప్రభాతసేవ,హారతులు, గం.10.00లకు గణపతిపూజ,పుణ్యాహవాచనము, పంచగవ్యం,ప్రాశన,మహన్యాస పూర్వక ఏకాధ రుద్రాభిషేకములు,నవావరణార్చనలు జరిగాయి. సాయంత్రం గం.5.00లకు శ్రీఅమ్మవారికి కుంకమార్చనలు ,హారతులు,ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్థప్రసాద వినియోగము జరిగినవి.భక్తులు ఆలయ యాగశాల నందు చండీ,రుద్రహోమములు జరిపించుకున్నారాని ఆలయ ఉపకమీషనర్ జి.లీలాకుమార్ తెలిపారు.శుక్రవారము సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా పి.వి.ఎ. ప్రసాద్,విజయవాడ వారిచే భక్తిరంజిని, శ్రీవాణిబాగవ తారిణి.విజయవాడ వారిచే హరికథ కాలక్షేపం,ప్రఖ్యచిల్టన్స్ ఆర్ట్స్ థియేటర్,తెనాలివారిచే కూచిపూడి నృత్యం,శ్రీశ్రీనివాస చైతన్యకళానాట్యమండలి,గుంటూరువారిచే శ్రీకనకదుర్గా అమ్మవారిచరిత్ర మొదలైన కార్యక్రమములు భక్తులను కనువిందు చేసినాయి.



## 2వరోజు దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అరండల్‌పేటలోని అష్టలక్ష్మీ మందిరంలో 29వ శరన్నవ రాత్ర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం నిత్య పూజలతోపాటు అమ్మవారిని శ్రీగాయత్రీ మాతగా అలంకరించి పూజలు



వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా విశేష హోమాలు, అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.



నిర్వహించారు. ప్రధాన పూజారి మర్రిపాటి ప్రసాదు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 10గంటల నుండి ముత్తైదువులచే సామూహిక కుంకు మార్చనలు సాయంత్రం దంపతులచే అమ్మవారికి సహస్రనామార్చనలు జరుగుతాయి. వికాస్‌నగర్‌లోని శ్రీషిర్డిసాయి మందిరంలో శుక్రవారం ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు అమ్మవారిని లలితాదేవిగా అలంకరించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందించారు.శ్రీ కనక మహాలక్ష్మీ ఆలయంలో



మల్లారెడ్డినగర్‌లో శ్రీధర శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్‌మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు అమ్మవారిని మీనాక్షి దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.బ్రాడీపేట 14వ లైనులోని శ్రీ శంకరమందిరంలో 45వ శ్రీ శారదా శరన్నవ రాత్ర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని శుక్రవారం మహాలక్ష్మీగా అలంకరించి విశేషపూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందించారు.కృష్ణనగర్‌లోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయ అర్చకులు ధనకుదరం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శరన్నవరాత్ర మహోత్సవాల్లో శుక్రవారం అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందించారు.

## షాహిద్ ఆలీకి జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారం

**గుంటూరు విద్య,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో "అమ్మఒడి చారిటబుల్ ట్రస్ట్"6వ వార్షికోత్సవం సందర్భంగా విద్యారంగలో విశిష్ట సేవలందించినందుకుగాను తాడేపల్లి మండలం ఉండవల్లి మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల్లో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న షేక్ షాహిద్ ఆలీకి జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారం అందజేయ బడిందని అమ్మ ఒడి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాసరావు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణాలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి ఈ అవార్డు ను అందజేయడం జరిగింది.ఎస్‌పిఆర్ విఠల్‌కుమార్ ఏపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్,విమార్క్ ఎన్‌సిఎల్‌పి ప్రాజెక్టు డైరెక్టర్,పి.శేషగిరి,జిఎస్టీ కమీషనర్ బాపట్ల,ఏపి హైకోర్టు న్యాయవాది మద్దిలేటి బోయ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు,విద్యాశాఖ అధికారులు మరియు గుంటూరు రేంజ్ ఉర్దూ డిఐ ఎం.డి.ఖాశీం పురస్కార గ్రహీత షాహిద్ ఆలీని అభినందించారు.



## 6న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం క్యాన్సర్ వాధి కారణాలు చికిత్స అన్న అంశంపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.అక్టోబర్ 6వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించబడే ఆరోగ్యసభలో క్యాన్సర్ వ్యాధి నిపుణులు సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎన్.ఫణీంద్రకుమార్ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.

## విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేషన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** వర్సిటీకి ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేషన్ లభించింది.ఈ గుర్తింపు విశ్వవిద్యాలయం నిర్వహణ,విద్యాప్రమాణాలు,మౌలిక వసతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని తెలియజేస్తుంది.విశ్వవిద్యాలయం నిరంతరం నాణ్యత పెంపొ ందించడానికి కృషి చేస్తుండడానికి ఈ సర్టిఫికేషన్ ప్రాధాన్యత కలిగిందని వైస్ చాన్సలర్ ఆచార్య గంగాధరరావు పేర్కొన్నారు.విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టలు పెంచేందుకు నాణ్యమైన బోధన,పరిశోధన రంగాలను బలోపేతం చేసేందుకు ఇలాంటి గుర్తింపు సంస్థల సహాకారం అవసరమన్నారు.అలాంటి సంస్థల గుర్తింపును తెచ్చుకునేలా అధ్యాపకులు,పరిశోధకులు నిరంతరం శ్రమించాలని సూచించారు.ఈ సమావేశంలో రెక్టార్ ప్రొపెసర్ రత్న షీలామణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం,ఐక్యూ ఏసి డైరెక్టర్ డాక్టర్ కృష్ణసత్య,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గోపీకృష్ణ,ర్యాంకులకు విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ రవి పాల్గొన్నారు.



# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త: టీడీపీ సీనియర్ కార్యకర్తల మరణం పార్టీకి తీరనిలోటని, వారి కుటుంబాలకు అండగా ఉంటానని మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బాలశౌరి శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పట్టణంలోని మృతుని గృహానికి చేరుకొని భౌతికకాయంపై టీడీపీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని తాళ్లపల్లి సర్పంచ్, టీడీపీ



నేత పసుపులేటి బ్రహ్మానాయుడు మృతి తనను కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న బ్రహ్మానాయుడు ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. బ్రహ్మానాయుడు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, సంబోజు వేణు, అనంతరాములు, కజ్జం సైదయ్య, నేరెళ్ల వీరాస్వామి, గుండాల శ్రీనివాసరావు, కొమెర శివ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల - చెన్నై బస్సు సర్వీసును పారంభించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మాచర్ల నుంచి చెన్నైకు బస్సు సర్వీసును శుక్రవారం మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. డిపో మేనేజర్ పిచ్చయ్యతో కలిసి బస్సును నడిపి ప్రారంభించారు. ఈ సర్వీసు వలన




మాచర్ల పరిసర ప్రాంతాల్లో వ్యాపారాలు కొనసాగించే వారికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు ఈ సర్వీసును ఉపయోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మాచర్ల డిపో నుంచి మరిన్ని సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలూరి నరసింహారావు, కొమెర దుర్గారావు, షేక్ మదార్‌సాహెబ్, సంబోజు వేణు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌గా వేణుబాబు



**మాచర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ కమిషనర్‌గా దూళిపాళ్ల వేణుబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గుంటూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

## పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా ప్రియదర్శిని

**గురజాల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** స్థానిక పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తిగా ప్రియదర్శిని శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులతో ఆమె సమావేశమై పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు



శరత్‌బాబు, శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, వీరభద్రుడు, న్యాయవాదులు హనుమంతురావు, కలివెల ప్రభుదాసు, కాశీ విశ్వనాథం, సూర్యరాజు, ఖాన్, శ్యామలాదేవి, జ్ఞాన సుందరి, కిరణ్‌దాసు, సురేష్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు. కాగా గుంటూరు జిల్లా కోర్టు ఫెడరేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు విధులకు గైర్హాజరయ్యారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా కృష్ణకుమార్



**గురజాల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా గురజాలకు చెందిన సాక్షి రిపోర్టర్ అచంట కృష్ణకుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామని, అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలతోపాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు కాలేజీలో, స్కూళ్లలో ఫీజు రాయితీతోపాటు హెల్త్‌కార్డులు రవాణా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు కాకుండా చూడాలని అన్నారు.

## మానసిక ఆరోగ్యం ఒక నిరంతర ప్రక్రియ : ప్రొఫెసర్ పి.నాగభూషణ్

పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త: మానసిక ఆరోగ్యం అనేది ఒక నిరంతర ప్రక్రియని, దీనిపై మనం ప్రతి రోజూ శ్రద్ధ తీసుకోవాల్సిం దేనని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు



మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో పలు డిపార్టుమెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న వరల్డ్ మెంటల్ హెల్త్‌డే ఉత్సవాలను శుక్రవారం వర్సిటీలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించిన బ్రౌచర్‌ను వర్సిటీ అధికారులు ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థులందరూ యూనివర్సిటీ ప్రాంగణంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మానసిక ఆరోగ్యం మన భావోద్వేగాలు, ఆలోచనలు, ప్రవర్తనలపై ప్రభావం చూపుతుం దన్నారు. మానసిక ఆరోగ్యం మనకు సంతోషం, ఒత్తిడి వంటి అనుభవాలను ఎదుర్కొనే విధా నాన్ని, అలాగే ఇతరులతో మన సంబంధాలను ఎలా నిర్వహిసా _మో తెలియజేస్తుంద ^న్నారు. మనలో ఉండే ఆత్మ విశ్వాసం మానసిక ఆరోగ్యానికి పునాదని, ఇది మనకు సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుందనా న్నరు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రిజిస్ట్రార్‌డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు శ్రీరామకృష్ణా గురుకులం విద్యార్థులు

**రెంటచింతల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** విద్యార్థులది పేద, మధ్య తరగతి కుటుంబ నేపథ్యం. ఆత్మవిశ్వాసం, పట్టుదల వారి సొంతం. నిత్య సాధనకు కష్టం తోడైతే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు. అటు చదువుల్లో ఇటు క్రీడల్లో రాణిస్తూ శెభాష్ అనిపించుంటున్నారు. పోటీల్లో నైపుణ్యాలను ప్రదర్శించి పతకాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందుకుంటున్నారు. ఆట ఏదైనా గురిపెడితే పతకం రావాల్సిందేనని నిరూపిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు సిద్ధమయ్యారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని శ్రీరామకృష్ణా గురుకులానికి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యక్షులు ఆత్మకూరి నాగేశ్వరరావు, పీఈటీ వెంకటేశ్వర్లు చెప్పారు. అండర్ 14, 17 విభాగాల్లో జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. నియోజకవర్గ స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను టీచర్లు, యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

# కనువిందుగా అమ్మవారి అలంకరణ



**చుండూరు(పొన్నూరు), అక్టోబరు 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గా సమేత రామచౌడేశ్వరస్వామి వారి దేవాలయంలో గురువారం నుంచి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేకాలంకరణ చేశారు. అమ్మవారి అలంకరణ భక్తులకు కనువిందు చేస్తోంది. అనంతరం అమ్మవారికి విశేషాలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా చండీయాగము, హోమములు నిర్వహించారు. అర్చకస్వాములు కనగాల లక్ష్మీకాంతారావు, మామిళ్ళపల్లి నాగేశ్వరరావు, మామిళ్ళపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. కోలాటాలు, చెక్కభజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యనిర్వహణాధికారి కె.నాగేశ్వరరావు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.


# ఎంపిడిఓగా చంద్రశేఖరరావు



**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** పొన్నూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గుమ్మా చంద్రశేఖరరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల మండలం, భట్టిప్రోలు ఎంపిడిఓగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈయన గతంలో వేమూరు, శావల్యాపురం, ఎన్నికలప్పుడు కృష్ణాజిల్లా మొవ్వ మండలాలలో పనిచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ పొన్నూరు మండలంపై పూర్తి అగాహన చేసుకొని మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు. ఇక్కడ పనిచేసిన అడిగోపుల శ్రీనివాసరావు దుగ్గిరాల మండలాని బదిలీ అయ్యారు.

# ఉచిత ఇసుక అందించాలి: సిఐటియు డిమాండ్

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** ఇసుకను అందుబాటులోకి తెచ్చి ఉచిత ఇసుకను అందించాలని సిపిఐ మండల పార్టీ నాయకుడు నిమ్మకూరి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్నా ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన



ఒక్క హామీని కూడా అమలుచేయకపోవడం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమేనన్నారు. కార్మికులు పనులు దొరకక, కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉచిత ఇసుక హామీని అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరించాని, చంద్రన్న బీమా అమలు చేస్తున్నామనే మాటను నిలబెట్టుకోవాలని కోరారు. రాజధాని నిర్మాణంలో స్థానికులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, ప్రసాద్, వాసుబాబు, పవన్‌కుమార్, కాళిదాసు తదితరులున్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి

## -ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ కొల్లా శ్రీనివాసరావు

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ధేశించుకొని ముందుకు సాగాలని ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ కొల్లా శ్రీనివాసరావు సూచించారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో8,9,10తరగతుల విద్యార్థులకు శుక్రవారం బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివితే మంచి మార్కులు తెచ్చుకోవచ్చన్నారు. సమయం యొక్క విలువను





గుర్తించి విద్యార్థులు చదవాలన్నారు. చదువు ద్వారానే సమాజంలో అసమానతలు తొలుగుతాయన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జ్యోతుల రవి రాకేష్‌దేవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా చదవాలన్నారు. ముఖ్యంగా టెస్ట్‌బుక్స్ చదవడం ద్వారా మంచి పరిపూర్ణమైన జ్ఞానాన్ని ఆర్జించవచ్చన్నారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యాభ్యాసానికి పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని చదవాలన్నారు. చదువుతోపాటు సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల పట్ల కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.బాలకృష్ణ, సీనియర్ రోటరీ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, నారాయణం మేఘనాథ్, కొత్తమాసు రామకృష్ణ, శివరామకృష్ణ, జిఎంఎస్ గుప్తా, యాసం వీరయ్య(రెటీనా), శ్రీనివాస్, బి.రామారావు తదితరులున్నారు.

## బాధ్యతలు చేపట్టిన వివిధ శాఖల అధికారులు

**రెంటచింతల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు శుక్రవారం ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీఓగా కె.సరోజినీదేవి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లుగా గాదె శ్రీనివాసరావు, రాజేష్, పీఆర్ ఏఈగా కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పలువురు వీఆర్వోలు, కార్యదర్శులు విధుల్లో చేరారు.

# దసరా దేవీ శరన్నవరాత్రుల శోభ






**వినుకొండ,అక్టోబర్4,ప్రభాతవార్త:** దసరా దేవీ శరన్నవరాత్రులు రెండవ రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవారుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు చేశారు. మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలోని సాయి బాబా ఆలయం ప్రాంగణంలో శాంతి, ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కనుగండ్ల అనంత కోటేశ్వరరావు, పెండ్యాల మోహన్‌రావు, పెండ్యాల పుల్లారావు, సుధాకర్, రమేష్, మునిరెడ్డి జోగిపర్తి స్వామి, సత్య సురేష్‌జెట్టి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్ల.....** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో దసరా దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం రెండవ రోజు అమ్మవారు మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే, జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన



**వినుకొండ,అక్టోబర్4,ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబును వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. వినుకొండ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ల విద్యార్థుల సౌకర్యార్థం శివశక్తి ఫౌండేషన్ ద్వారా రూ. 15లక్షలు విరాళం అందిస్తామని మంత్రికి ఎమ్మెల్యే జీ.వీ తెలిపారు. వెనుకబడిన వినుకొండ ప్రాంతంలో విద్యాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్‌ను కోరారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రులు



**వినుకొండ,అక్టోబర్4,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నారు. శుక్రవారం రెండవ రోజు అమ్మవారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమించారు. వెయ్యిమంది మహిళా భక్తులచే కుంకుమ పూజ జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ, ఆంజనేయులు, కార్యదర్శి పెనుగొండ రమేష్, కోశాధికారి అనంత కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు వెంకటపాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**బెల్లంకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈవ పవన్ శుక్రవారం తెలియజేశారు. మండల పరిధిలోని విద్యుత్ తీగల పైన ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుటకు మైనర్ రిపేర్లకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం : మద్దిరాల గంగాధర్


**పెదకూరపాడు, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలుగుదేశంపార్టీ బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో



మాట్లాడుతూ నగర, పట్టణాల్లో గత వైకాపా ప్రభుత్వం విధించిన చెత్త పన్నును కూటమి ప్రభుత్వం రద్దు చేయటంతో ప్రజలో హర్షం వ్యక్తమవుతుంద న్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు చెత్త పన్నును రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలియ జేశారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో అన్ని నగర, పురపాలక సంస్థల్లో నెలకు కోట్ల మేర చెత్త పన్ను భారం ప్రజలపై తగ్గనుందన్నారు. వైకాపా ప్రభుత్వం చెత్తపన్ను విధించి ప్రజలపై అధిక భారం మోపడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, స్వచ్ఛందంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని గంగాధర్ గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వం 2021లో ప్రారంభించిన ఈ చెత్త పన్ను విధానంపై ప్రతిపక్షాలు, అన్ని వర్గాల ప్రజల నుండి వ్యతిరేకత వచ్చినా పట్టించుకోలే దన్నారు. అధికారులు, సిబ్బంది బెదిరింపులు, చెత్తను తీసుకొచ్చి దుకాణాల ముందు పారబో యడం వంటివి చేసినా అప్పటి వైకాపా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా బలవంతపు వసూళ్ళకు దిగారని గుర్తు చేశారు. చివరకు చెత్త పన్నులోనూ గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని, చెత్త పన్ను వసూళ్ళలోనూ అవినీతి చోటు చేసుకుందన్నారు. వైకాపా పనితనానికి చెత్తపన్ను విధింపు కూడా ఒక కారణమని పేర్కొన్నారు. ప్రసుత్తం చెత్త పన్ను రద్దుతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని గంగాధర్ తెలియజేశారు.

## ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి అమ్మవారు

**అమరావతి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** అమరావతిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రుల



మహోత్సవం సందర్భంగా శుక్రవారం వాసవి అమ్మవారు ధనలక్ష్మి దేవిగా భక్తులకు ధర్శనమిచ్చారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్దానంలో సుమారు రూ.30 లక్షలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపం కమిటీ అధ్యక్షులు చేగు రాము, సెక్రటరీ పసుమర్తి శివ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల శ్రీనివాసరావు, కమిటీ మెంబర్స్ గోకవరపు అమర్నాథ్, మాజేటి అనుదీప్ ఆధ్వర్యంలో అలంకారము చేయడం జరిగింది. ఆర్యవైశ్య మహిళా మండలి వారిచే కుంకుమ పూజ, లలితా సహస్రనామ పారాయణము, మణిద్వీప వర్ణన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## పెదకూరపాడు నూతన వెలుగు ఏపిఎంగా బాధ్యతలు చేపట్టిన సునీత




**పెదకూరపాడు, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** పెదకూరపాడు నూతన వెలుగు ఏపిఎంగా బి.సునీత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె గతంలో పెదకూరపాడులో పని చేసి రాజుపాలెంకు వెళ్ళారు. అనంతరం మళ్ళీ సాధారణ బదిలీల్లో భాగంగా పెదకూరపాడు ఏపిఎంగా వచ్చారు. ఆమెను పలువురు వెలుగు సిబ్బంది, మహిళా గ్రూపు సంఘాలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆమెను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రెస్‌క్లబ్‌లో ఉచిత కంటి పరీక్షలు

**మాచర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ కమిటి ఆధ్వర్యాన గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సి విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యాన పాత్రికేయులకు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీరామమూర్తి మాట్లాడుతూ పరీక్షలు చేయించుకున్న పాత్రికేయులకు రూ. 500 విలువైన రెటీనా పరీక్షతోపాటు కళ్లజోడు కూడా ఉచితంగా అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు.



## రవినాయుడుకి అవకాశం యువత ప్రాధాన్యతకు నిదర్శనం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, అక్టోబర్4,ప్రభాతవార్త:** యువకుడైన రవినాయుడుకి నామినేటడ్ పదవి అవకాశం కల్పించడం తెలుగుదేశం పార్టీలో యువతకు పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. యువతకు భవిష్యత్తులో మంచి అవకాశాలు రావాలి, క్రీడల పట్ల మంచి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్ధేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రవినాయుడుకి శాప్ ఛైర్మన్‌గా భాద్యతలు అప్పగించారన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలోశాప్ ఛైర్మన్‌గా రవినాయుడు భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రవినాయుడుకు పుష్పగుచ్ఛం అందించిశాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన అభినందన సభలో ప్రత్తిపాటి



మాట్లాడుతూ యువతలో ఉత్సాహం, ప్రోత్సాహం అందించడానికి ఎవరైతే సరిగ్గా సరిపోతారో అలాంటి సమర్దుడైన రవినాయుడను శాప్ ఛైర్మన్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్ర తర్వాత రవినాయుడు అంటే రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ ఉండరని పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. శాప్ ఛైర్మన్ అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించే అత్యున్నతమైన పదవిని రవినాయుడుకు ఇచ్చారని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అతడి భుజస్కందాలపై పెద్ద భాద్యత పెట్టిందన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో గానీ, రాష్ట్రంలో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ఒప్పించి నిధులు కేటాయించేలా చూస్తారన్న ఆశాభావాన్ని ప్రత్తిపాటి వ్యక్తం చేశారు. క్రీడలు, యువతను ప్రోత్సహంచే దానిలో రవినాయుడు తప్పకుండా విజయవంతంఅవుతారని, భవిష్యత్‌లో ఇంకా మరెన్నో పదవులు అధిరోహించే చిత్తశుద్ధి, నిబద్దత కలిగిన నాయకుడు రవినాయుడు అని అన్నారు. అంతకుముందు తాడేపల్లిలో లెదర్ ఇండస్ట్రిస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పదవీ భాద్యతలు చేపట్టిన పిల్లి మాణిక్యారావును కలసి అభినందనలు తెలియచేశారు.

## తెదేపా కార్యకర్త బి వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని గోవిందపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బాచినేని వెంకటేశ్వర్లు శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు



అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, గుత్తా వెంకటేశ్వర్లు తదితరులు నివాళులు అర్పించారు.

## కొండా సురేఖ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన దర్శకులు దిలీప్‌రాజా

**తెనాలి, అక్టోబరు 4 (ప్రభాతవార్త) :** మహిళా మంత్రి తీరు వాత పెట్టి వెన్నరాసి నట్టుందని ఈ విధానం పునరావృతమైతే సినిమావాళ్ళ తడాక ఏమిటో చూపుతామని మా ఎపి వ్యవస్థాపక అధ్యక్షులు సినీ దర్శకులు దిలీప్‌రాజా తెలంగాణా మహిళా మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. శుక్రవారం మా ఎపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ రాజకీయ నాయకులకు, సినీ పరిశ్రమలోని వారికి మధ్య ఓ మంచి సంప్రాదాయం ఉందని చెబుతూ, తెలంగాణ మహిళా మంత్రి కొండా సురేఖ అక్కినేని కుటుంబంతో కోర్టు ద్వారా విడాకులు తీసుకున్న నటి నుద్దేశించి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునే తీరుగా ఉన్నాయని అన్నారు. సినిమావాళ్ళంటేనే ఆ మంత్రికి అంతచులకన భావం తగదన్నారు. మీ రాజకీయ విమర్శలకు సినిమావాళ్ళ వ్యక్తిగత జీవితాలను బజారున పడేస్తారా అని ప్రశ్నించారు. మంత్రి సురేఖ నోటికి అదుపులేని వ్యాఖ్యలు చేసి, సారి చెప్పిన విధానం వాతపెట్టి వెన్నరాసినట్లుగా ఉందని ఎద్దేవ చేశారు. కుటుంబ కలహాలు ఎవరింట్లో లేవని సినిమావాళ్ళ వ్యక్తిగత జీవితాలపై దుమ్మెత్తి పోసే హక్కు ఎవరికీ లేదన్నారు. మంత్రి సురేఖ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరో నటుడు విజయభాస్కర్ సభ్యతా సమస్కారం మరచి మంత్రి సురేఖ ఓ నటిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సమావేశంలో మిలటరీ ప్రసాద్, దర్శకులు రత్నాకర్, మురళీకృష్ణ, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెనాలిలో ఎన్వీఆర్ ట్రస్టు స్మారక అవార్డ్స్ ప్రధానోత్సవం

**తెనాలి, అక్టోబరు 4 (ప్రభాతవార్త) :** విద్యా రంగంలో, రాజకీయ రంగంలో విలువలకు ప్రాధాన్యతనిచ్చిన మహానేత నన్నపనేని వెంకట్రావ్ ట్రస్టు స్మారక అవార్డ్స్ ప్రధానోత్సవ సభకు ఎన్వీఆర్ కన్వెక్షన్ హాల్ వేదిక కానుందని ఎన్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ ఈనెల 5వ తేది సాయంత్రం నిర్వహించే కార్యక్రమంలో, వైద్య రంగం నుండి డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, గ్రంధాలయ ఉద్యమ రంగం



నుండి గుంటూరుకు చెందిన అన్నమయ్య గ్రంధాలయ వ్యవస్థాపకులు సూర్యనారాయణలకు ఎన్వీఆర్ ట్రస్టు పురస్కారములు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఎన్వీఆర్ కళాశాల సిఇవో నన్నపనేని భాస్కర్ మాట్లాడుతూ ఈ విశిష్ట కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. మీడియా సమావేశంలో మారౌతు సీతారామయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**తెనాలి, అక్టోబరు 4 (ప్రభాతవార్త) :** పట్టణంలోని ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు



జటిలమవుతున్న క్రమంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే వ్యక్తి దుర్మరణం పాలైన ఉదంతమిది. పాత బస్టాండ్ సెంటర్ నుండి చెంచుపేట వెళ్ళే ఓవర్ బ్రిడ్జిపైన రోడ్డు దాటుతున్న వ్యక్తిని మితిమీరిన వేగంతో వస్తున్న వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. అతని జేబులోని ఆధార్ కార్డు ఆధారాల ఆధారంగా మారీసుపేటకు చెందిన దోగిపర్తి శివశంకర్‌గా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న త్రీటౌన్ పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఈశ్వర్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు లభించాయి. వివరాలను కళాశాలలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్ లు తెలియజేశారు. బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న ఇసిఇ, సిఎస్ఇ, సిఎస్‌డి విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన ఆర్.జె.ఏ.వై. టెక్నాలజీస్ హైదరాబాద్ సంస్థలో జావా డెవలపర్ ఉద్యోగాలు లభించాయన్నారు. ఆ సంస్థ ప్రతినిధులు విన్నాల్‌చౌదరి, వారి సిబ్బంది పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంస్థ విధి విధానాలను



తెలియజేశారు. మూడు దశల్లో విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగింది. వ్రాతపరీక్ష, టెక్నికల్ రౌండ్, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించి కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారికి వార్షిక వేతనం రూ.2.5 లక్షలు ఉంటుందని కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి షేక్.ముజీర్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# అలరించిన ధనలక్ష్మీ అలంకరణ

**తెనాలి, అక్టోబరు 4 (ప్రభాతవార్త) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో రెండవ రోజైన వివిధ ఆలయాలలో ధనలక్ష్మీ అలంకారంలో భక్తులచే పూజలు అందుకున్నారు. దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని దేవి ఆలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. స్థానిక దేవిచౌక్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో 93వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాలు, కలశ స్థాపన, అంకురార్పణ, శ్రీచక్రార్చన కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో నిర్వహించే దసరా ఉత్సవాల గురించి వివరించారు. ఉత్సవాల్లో రెండవ రోజున అమ్మవారు శ్రీ ధనలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చి భక్తులచే పూజలు అందుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించరు. అదే విధంగా శ్రీ కాళిమాత దేవస్థానం నందు దసరా ఉత్సవాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపం నందు కనకదుర్గ అమ్మవారిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాది కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మడి రమేష్ దంపతులు పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు జరిపారు. గంగానమ్మపేటలోని శ్రీకామాక్షి అమ్మవార క్షేత్రం నందు 65వ శరన్నవరాత్రి మహోత్స వాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో రెండో రోజున శ్రీ వాసవి అమ్మవారు శ్రీధనలక్ష్మీ దేవిగా, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు శ్రీ మంగళ గౌరీదేవిగా దర్శనమిచ్చి పూజలందు కున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి విశేష అర్చనలు, హోమది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు నూకల వెంకట వేణుగోపాల రావు పర్యవేక్షించారు. మారీసుపేటలోని శ్రీ బాలత్రిపుర సుందరి దేవి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయము నందు అమ్మవారు ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు గ్రంధి సేతు మాధవరావు కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. బాలాజీరావుపేటలోని శ్రీ ప్రధాన అయ్యప్ప స్వామి వారి దేవాలయము నందు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీబాలత్రిపుర సుందరీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చి పూజలందుకున్నారు. ఉత్సవ వివరాలను ఆలయ అర్చకులు దుర్భా హరిబాబు శాస్త్రి వివరించారు.



ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆయా ఆలయాలను ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పట్టణంలోని ప్రజావేదిక నందు రూరల్ మండల ముఖ్య నాయకులతో ప్రచార కార్యక్రమాలపై ఆయన సమావేశం నిర్వహించారు. జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓట్ల నమోదుకు అవసరమైన పత్రాలు



అన్ని కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఓటు నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిభావంతులు, అర్హులు ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

**సత్తెనపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని వడ్డవల్లి బొడ్రాయి సెంటర్‌లోని ఉన్నవ వారి వీధిలో ఘనంగా దేవీ శరన్నవరాత్రులు జరిగాయి. కమిటీ సభ్యులు పెద్దింటి భవ్యశ్రీ, ఎల్లినేడి తులసి, ఉన్నం రాణి, మాధవి, లలిత, శ్రీలక్ష్మి, సరళ, ప్రశాంతి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో రెండవ రోజు గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. దీంతో పాటు కొత్తపేట మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద జరుగుతున్న దేవీ నవరాత్రులు శుక్రవారం రెండవ రోజుకు చేరాయి. భక్తులకు అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను కమిటీ సభ్యులు అందజేశారు.



## షెటిల్ క్రీడాకారులకు డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ బహుమతుల అందజేత

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** షెటిల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ యాజమాన్యం, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి బహుమతులను అందజేశారు. వివరాలను డాక్టర్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం



తెలియజేశారు. త్రిపురాంతకం బి.టి.ఆర్.చౌదరి ఇండోర్ షెటిల్ కోర్టులో ఐదు నియోజకవర్గాల షెటిల్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీలలో మార్కాపురంకు చెందిన రమేష్, రహీం జట్టు మొదటి బహుమతిని గెలుచుకోవడం జరిగిందన్నారు. మొదటి బహుమతిని డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ అందజేయడం జరిగిందన్నారు. క్రీడా పోటీలు నిర్వహించిన వారికి ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా క్రీడాకారులను తమవంతుగా ప్రోత్సహిస్తున్నట్లు హాస్పటల్ ఎం.డి. డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## రైతులకు వ్యవసాయశాఖ శిక్షణ

**నకరికల్లు, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలంలోని ఇక్కుర్రు గ్రామ సచివాలయంలో శుక్రవారం శాస్త్రీయ కృషి వికాస్ యోజన కింద రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడిఏ మస్తానమ్మ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పంటలను ఇక్రాఫ్ నమోదు చేయించుకోవాలన్నారు. ఆన్‌లైన్ చేయించుకోవడం వలన ప్రభుత్వ పథకాలు లభిస్తాయన్నారు. ఏవో ప్రవీణ్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం పెరిగిందన్నారు. ఉష్ణో గ్రతలు ఎక్కువగా ఉంటున్నాయని, రాబోయే 50 ఏళ్ళలో వాతావరణంలో విపరీత మార్పులు వస్తాయన్నారు. వ్యవసాయంలోనూ మార్పులు చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పాటించాలన్నారు. డిడిఏ ఎం.శివకుమారి మాట్లాడుతూ వరిలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేంద్రబాబు, పావని, రైతు సోదరులు పాల్గొన్నారు.

## మంచి వ్యక్తిని కోల్పోయాం: ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతలపూడి గ్రామానికి చెందిన ఎంపిడబ్ల్యూఎస్ పాలకవర్గ సభ్యుడు ధూళిపాళ్ళ పాపయ్య శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, డివిసి హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి మృతుడు పాపయ్య మృతదేహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచి వ్యక్తిని కోల్పోయామన్నారు. పరోపకారమే పరమావధిగా పనిచేసేవారని చెప్పారు. నరేంద్రకుమార్ వెంట పలువురు కార్యకర్తలు, నాయకులున్నారు.

## సీపీఎం మండల నూతన కార్యదర్శిగా తిక్క నాగేశ్వరరావు

**రెంటచింతల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ఎన్నికల్లో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్‌ను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.ఆంజనేయనాయక్, బి.మహేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం రెంటచింతల సీపీఎం పార్టీ శాఖ మహాసభలు మహంకాళి ప్రకాశరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా తిక్క నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.ఆంజనేయనాయక్, బి.మహేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతులకు అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అమ్మకు వందనం, ఉచిత ఇసుక, రెంటచింతల గ్రామంలోని ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని, అర్హులైన వారికి కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని, రేగులమాన్యం



చౌకడిపో ఏర్పాటు చేయాలని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. రాబోయే రోజుల్లో స్థానిక సమస్యలపై పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పుతోల్ల గురులింగరాజు, తోటిచర్ల ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ కుమార్తెలపై అసభ్య పోస్టులు పెట్టిన సుధారాణీపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు

**చిలకలూరిపేట, అక్టోబర్4,ప్రభాతవార్త:** జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కుమార్తెలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త పెద్దిరెడ్డి సుధారాణిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ పి రమేష్‌కు జనసేన నియోజకవర్గ



సమన్వయకర్త తోట రాజారమేష్ పార్టీ నాయకులతో కలసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పిర్యాదు చేశారు. ఆమెపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునీర్‌హసన్, మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, జనసేన నాయకుడు ఎ బ్రహ్మస్వాములు, యం చరణ్‌తేజ, లీలాకిషోర్, కె శివశంకర్, సాంబ, రాజేష్, వీరమహిళలు పెద్దింటి సుమలత, అమరేశ్వరి, లక్ష్మి ప్రసన్న కోటేశ్వరమ్మ, సరళ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం విధానంతో జె బ్రాండ్‌లకు చెల్లుచీటి

### -జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,టౌన్,అక్టోబర్4,ప్రభాతవార్త:** గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో మద్యం పేరుతో తెరతీసిన దోపిడికి తెరపడిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దశలవారీగా మద్యం నిషేదిస్తామని చెప్పిన గత వైసిపి ప్రభుత్వం మాట తప్పి, ప్రభుత్వ దుకాణాలు ఏర్పాటుచేసి నాసిరకం మద్యం విక్రయాలు చేసిందని అన్నారు. బ్రాండెడ్ మద్యం అందుబాటులో లేకుండా చేసి, జె బ్రాండ్‌ల పేరిట నాణ్యతలేని



మద్యాన్ని అంటగట్టి, ఇష్టానుసారంగా ధరలు పెంచేసి మందుబాబులను దోచుకున్నారని, వారి ప్రాణాలతో చెలగాటమాడారని గుర్తుచేశారు. ప్రతిపక్షాలు, ప్రజలు గగ్గోలు పెట్టినా వెనక్కు తగ్గలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు రాష్ట్రాలలో అమలవుతున్న విధానాలు, మద్యం ధరలు, నాణ్యతపై అధ్యయనం చేసి నూతన విధానానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.

## మండల సర్వేయర్‌గా భాద్యతలు స్వీకరించిన యద్దనపూడి ప్రసాద్

**చిలకలూరిపేటరూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండల రెవెన్యూ సర్వేయర్‌గా పెదనందిపాడు నుంచి బదిలీపై వచ్చిన యద్దనపూడి ప్రసాద్ శుక్రవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. గతంలో చిలకలూరిపేట మండల సర్వేయర్‌గా పనిచేస్తూ గత ప్రభుత్వ సమయంలో బదిలీపై పెదనందిపాడు సర్వేయర్‌గా వెళ్లారు. తిరిగి ఆక్కడనుంచి చిలకలూరిపేట మండల సర్వేయర్‌గా బదిలీపై వచ్చి భాద్యతలు స్వీకరించారు.



### మునిసిపల్ టిపిఎస్‌గా భాద్యతలు స్వీకరించిన బదిలీపై వచ్చిన సుజాత

**చిలకలూరిపేట, అక్టోబర్4, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారిగా బదిలీపై వచ్చిన సుజాత శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా కమీషనర్ శ్రీహరిబాబును కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.



## తహశీల్దార్ కార్యాలయానికి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఫోటో అందజేసిన జనసేన నాయకులు

నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త : జనసేన పార్టీ నాయకులు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ అధికారులకు సిఎం నారా



చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఫోటోలను అందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు షేక్.అర్రూఫ్, అచ్చుల సాంబశివరావు, టి.వెంకటేశ్వర్లు, సింధు కూరి శ్రీనివాసరావు, ఏడుకొండలు, వాసు, శ్రీకాంత్, వినోద్, గోపి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడి ఘన విజయం సాధించాయన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఫోటోలను ఏర్పాటు చేయాలని జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. అయితే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్లక్ష్యంగా సిఎం చంద్రబాబునాయుడు ఫోటోను కూడా కింద పెట్టారన్నారు. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటం అసలు లేదన్నారు. ఈ విషయం జనసేన పార్టీ దృష్టికి వచ్చిందన్నారు. ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో సిఎం, డిప్యూటీ సిఎం ల ఫోటోలను తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశామని నాయకులు షేక్.అర్రూఫ్, సాంబశివ రావు, శ్రీనివాసరావులు తెలియజేశారు.

## వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపి పోలీస్ యాప్ గోడ పత్రికల ప్రదర్శన

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సి.ఐ. ఎం.విజయ్‌చరణ్ ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపి పోలీస్ యాప్‌కు సంబంధించిన గోడ పత్రికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సి.ఐ. విజయ్‌చరణ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. వన్‌టౌన్ పరిధిలో దసరా పండుగ సందర్భంగా ఎవరైనా ఇంటిని వదిలి ఊళ్ళకు వెళ్తే ఆ సమాచారాన్ని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ఏ రోజు నుండి ఇంట్లో ఉండరో తెలిపి ఏ రోజున ఇంటికి వస్తారో తగిన



సమాచారాన్ని ఏపి పోలీస్ యాప్‌లో తెలపాలన్నారు. యాప్‌లోకి వెళ్ళి ఇంటి చిరునామా, సెల్ నెంబర్, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రర్ చేసుకుంటే ఊరు నుండి తిరిగి వచ్చేవరకు ఆ ఇల్లు సి.సి.కెమేరా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. తాళం వేసి ఉన్న ఇంటి భద్రత కోసం పోలీస్‌శాఖ అందిస్తున్న ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సి.ఐ. విజయ్‌చరణ్ కోరారు.

MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 9:40 AM Page 1



# జాతీయ ర్యాంకుల్లో నాలుగు కేటగిరిల్లో ర్యాంకులను సొంతం చేసుకున్న ఏఎన్‌యు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** ఈ ఏడాది ఆగస్టు నెలలో దేశంలో ప్రతిష్టాత్మకంగా భావించే మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రిలీజ్ అయిన ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ రా ›ంకింగ్ ఫ్రేమ్ వర్క్) ర్యాంకింగ్స్-2024లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వివిధ కేటగిరిల్లో మెరిసిన సంగతి తెలిసిందే,వాటికి సంబంధించిన సర్టిఫికేట్స్ గురువారం యూనివర్సిటీకి చేరాయని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కంచర్ల గంగాధరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్‌యు గతంతో పోల్చుకుంటే జాతీయ ర్యాంకుల్లో నాలుగు కేటగిరిల్లో టాప్100లో నిలవడం గమనార్హం అని జాతీయస్థాయిలో ఓవరాల్ కేటగిరిలో 97వ స్థానాన్ని, యూనివర్సిటీల కేటగిరిలో 59వ ర్యాంక్, స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ కేటగిరిలో 20వ ర్యాంకు,యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలల విభాగంలో 63వ ర్యాంకును సాధించడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ర్యాంకుల సంబంధించిన డేటాను సమర్పించిన ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవిని వీసి అభినందించారు.టీచింగ్,లెర్నింగ్ అండ్



రిసోర్సెస్,రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్,గ్రాడ్యుయేషన్ ఆవుట్‌కమ్స్,అవుట్‌రిచ్ అండ్ ఇంక్లూజివిటి మరియు పర్సెప్షన్ ఆధారంగా ర్యాంకింగ్ కేటాయించారని తెలిపారు.బోధన,బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థుల కృషివల్లే ఈ ర్యాంకులు సాధ్యమైనవని వీసి తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఓఎస్‌డి ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్,సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య,స్పోర్ట్స్ విభాగం డైరెక్టర్ ఆచార్య పిపిఎస్‌పాల్ కుమార్,ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీలరాణి,ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిద్దయ్య,ఆర్ అండ్ డి సెల్ డైరెక్టర్ డాక్టర్ పి.సుధాకర ,ఆచార్య సురేష్ కుమార్,ఐక్యూ ఏసి డైరెక్టర్ డాక్టర్ ఏ.కృష్ణ సత్య,ఐక్యూ ఎసి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యకోల్,ఐక్యూ ఏసి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.గోపీకృష్ణ పాల్గొన్నారు.

# ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్‌కు అరుదైన గౌరవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** వర్సిటీలోని సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ రాజు అయ్యర్ లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా నియమితులయ్యారు.ఈ మేరకు ఆచార్య సరస్వతి రాజు అయ్యర్ ను నియమిస్తూ అమెరికాలోని లైఫ్ బోట్ ఫౌండేషన్ సేఫ్ గార్డెన్ హ్యూమానిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మిస్టర్ ఎరిక్ క్లీన్ సమాచారం పంపారు. లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా గ్లోబల్ లింకేజ్ చేసినందుకు ప్రొఫెసర్ సరస్వతీ రాజు అయ్యర్‌ను శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె.గంగాధరరావు అభినందించారు.ఇది ఆమెకు మాత్రమే కాకుండా యూనివర్సిటీకి కూడా అరుదైన గౌరవం అన్నారు.లైఫ్ బోట్ ఫౌండేషన్ సేఫ్ గార్డింగ్ హ్యూమానిటి అనేది 2002లో గార్డ్‌నెర్ విల్లే,నెవాడా,యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కేంద్రంగా స్థాపించబడిన లాభాపేక్షలేని ఒక ప్రభుత్వేతర సంస్థ అలాగే ప్రపంచ విపత్తు ప్రమాద నివారణకు అంకితం చేయబడింది. టెక్నాలజీ



జర్నలిస్టు ఆష్లీ వాన్స్ లైఫ్‌బోట్‌ను "కొన్ని తీవ్రమైన విపత్తు సాంకేతిక సంబంధిత సంఘటనల నుంచి ప్రజలను రక్షించడానికి ప్రయత్నించే లాభాపేక్ష రహిత సంస్థ" అని వర్ణించారు. లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డులో 1986సాహిత్యంలో నోబుల్ అవార్డు గ్రహీత వోల్ సోయింకా,1993మెడిసిన్‌లో నోబుల్ అవార్డు గ్రహీత రిచర్డ్ రాబర్ట్స్,2002ఆర్థికశాస్త్రాల్లో నోబుల్ గ్రహీత డేనియల్ కాహెన్మాన్‌నలు ఉన్నారు.తనపై నమ్మకంతో బోర్డు మెంబర్‌గా నియమించినందుకు సరస్వతి రాజు అయ్యర్ లైఫ్‌బోట్ ఫౌండేషన్ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.శక్తివంచన లేకుండా సంస్థ నిర్వహించే కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

# బిసి కుల జనగణన మహాధర్నా విజయవంతం చేయాలి

## -ఏపి రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు

**గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** బిసి కుల జనగణన చేయాలని ఈనెల 9వ తేదిన విజయవాడలో బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న మహాధర్నా విజయవంతం



చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కోరారు.స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధికారం దక్కాలన్నా,పదవులు పొందాలన్నా,బిసి బిడ్డలకు విద్య,ఉపాధి పరంగా రిజర్వేషన్‌లు పొందాలన్నా కుల జనగణన ఏకైక మార్గమని ఆయన తెలిపారు.కావున ఈనెల 9వ తేదిన జరుగుతున్న మహాధర్నా విజయవంతం చేయాలని తద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కుల జనగణన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సమావేశంలో మహాధర్నా గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు,జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు,బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,బిఎస్‌పి నాయకులు చీరతానగండ్ల వాసు,బిసి సంక్షేమ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు,కోలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంగం డెయిరీ వార్షిక సర్వసభ్య సమావేశం

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి సంగం డెయిరీ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. 2023-23ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా సంగం డెయిరీ ఆదాయం రూ.1877.70కోట్లగా ప్రకటించారు. వరుసగా టర్నోవర్ వృద్ధిలో 17.21శాతం పెరుగుదల నమోదు



చేసుకున్నట్లు చెప్పారు. కంపెనీ నిఖర లాభం రూ.8.88కోట్లుగా వెల్లడించారు. ఈ ఏడాది టర్నోవర్ సంగం డెయిరీ పరంగా సహకార, ఉత్పత్తిదారుల కంపెనీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో మొదటి స్థానంలో ఉందన్నారు. గతేడాదితో పోలిస్తే 15,96,24,040లీటర్ల సంగం బ్రాండ్ పాలను విక్రయించి, పాల విక్రయాల్లో 6.81శాతం, పెరుగు 15.35శాతం వృద్ధిని నమోదు చేసినట్లు చెప్పారు. ఫసాయ్ ప్రమాణాల ప్రకారం వెన్న, నెయ్యిలో కల్తీని విశ్లేషించడానికి నాణ్యమైన ల్యాబ్‌లో అధిక, పనితీరు గల లిక్విడ్ క్రోమాటోగ్రఫీ, గ్యాస్ క్రోమాటో గ్రఫీ ఉన్నట్లు చెప్పారు. సంగం వినియోగదారులకు సురక్షితమైన ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే గేదెల పాల సేకరణలో 13.71శాతం, ఆవుపాల సేకరణలో 35.48శాతం పెరుగుదల నమోదు చేసుకున్నామన్నారు. కంపెనీ ఉత్పత్తిదారులకు 30వేల మెట్రిక్ టన్నుల పశుదాణాను సరఫరా చేసినట్లు స్పష్టం చేశారు. బియ్యం, పప్పులు, నల్లశనగలు, పచ్చి శనగలు, కూరగాయలు, ఓక్రా,టొమాటో, డోలిచోస్, మిచ్చి 1.5ఎల్ఎల్‌పిడి ప్రారంభ సామర్థ్యంతో మిర్యాలగూడలోని డెయిరీ త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. దీని వల్ల నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడె, హైదరాబాద్, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లోని పట్టణాలకు వర్తిస్తుందన్నారు. సమావేశంలో సంగం డెయిరీ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన గుండె శ్వాస పీల్చుకునేలా చేయడమే సిపిఆర్


**గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** ఒక మనిషి ఆకస్మికంగా స్పృహ కోల్పోయి,శ్వాస పీల్చుకునే శక్తిలేని సమయంలో,ప్రాణాపాయ స్థితి ఏర్పడిన సమయంలో మానవ ప్రయత్నం ద్వారా ఆ గుండె తిరిగి శ్వాస పీల్చుకునేలా చేయడమే సిపిఆర్ గుంటూరు పట్టణం శ్యామలానగర్ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఘంటసాల అన్నారు.చైల్డ్ గైడెన్స్ సెంటర్,రేడియోరంజన్ సంయుక్తంగా గుంటూరు సంతోష్‌నగర్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో సిపిఆర్ అవగాహన సదస్సుకు డాక్టర్ ఘంటసాల ముఖ్యఅతిధిగా విచ్చేసి, విద్యార్థులకు, తల్లిదండ్రుల కు సిపిఆర్ పట్ల అవగాహన కల్పించారు.స్పృహ కోల్పోయి శ్వాస తీసుకోకుండా పడి ఉన్న మనిషిని,పూర్తిగా గమనించి, అతని ఛాతీపై రెండు చేతులు నిలువుగా ఉంచి,గుండెను ఒత్తుతూ,నోటి ద్వారా శ్వాస అందిస్తే కొద్ది నిమిషాలకు ఆ మనిషి




ప్రాణం పోసుకొని జీవించగలిగే అవకాశం ఉందని,ఒక బొమ్మ ద్వారా చేసి చూపించారు.మనిషి దైనందిన జీవితంలో కల్తీలేని పదార్థాలకు,ఫాస్ట్‌ఫుడ్స్ వంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండి,స్వచ్ఛమైన కూరగాయలు పప్పు దినుసులున్న ఆహారం తీసుకుంటే ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించగలుగుతారని ఆయన విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు.కార్యక్రమంలో రేడియోరంజన్ డైరెక్టర్ ఎం.సత్యవాణి,చైల్డ్ గైడెన్స్ సెంటర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆర్.అనిత,క్రైస్తవ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.దీనమ్మ,ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.ప్రశాంతి అధ్యాపకులు సరోజిని, జ్యోతి,వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు

గుంటూరు కల్చరల్,అక్టోబర్ 4,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి విశేషపూజా కార్యక్రమాలు నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగం



సాయంత్రం ఎం.వై.శేషరాణి,భువనేశ్వరీ దేవీ కీర్తనలు గానం చేశారు.ఆలయ పాలకమండలి అధ్యక్షులు,కార్యవర్గం వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలో భక్తి ప్రక్తులతో నిర్వహించారు .శుక్రవారం ఉత్సవాలలో భాగంగా పలుచోట్ల అమ్మవార్లను వివిధ రూపాలలో అలంకరించారు.దీంతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో శ్రీవారాహీదేవిగా,శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి ఆలయాలలో శ్రీగాయత్రీదేవిగా,శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో శ్రీసంతానలక్ష్మీ దేవిగా అమ్మవారిని పండితులు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పరిధిలో తూములూరు, హనుమాన్‌పాలెం, అన్నవరం,దావులూరు, చక్రాయపాలెం,మున్నంగి,అత్తోట గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు.




# ప్రమాదంలో లౌకికవాదం

**గుంటూరు విద్య,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో లౌకికవాదం ప్రమాదంలోపడిందని సోషల్ యాక్టివిటీస్ హేతువాది చింతా రాంప్రసాద్ అభిప్రాయపడ్డారు.స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నమ్మకాలు,విశ్వాసాలు,మనోభావాల పేరుతో మూఢత్వాన్ని ప్రోత్సహించే వారు ఏ మతస్తులు అయినా సరే వారు సామాన్యులైన,సంపన్నులైన,మతాధిపతులైన రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ముఖ్యమంత్రులైన,ఉప ముఖ్యమంత్రి అయిన ప్రధాన మంత్రులైన రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(హెచ్) ప్రకారం అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని పేర్కొన్నారు.సామాజికంగా అది ప్రజలను వంచించటమే అవుతుందన్నారు.ప్రజల్లో వైజ్ఞానిక ,సాంకేతిక దృక్పథాన్ని పెంపొందించడం పాలకుల కర్తవ్యం అన్నారు.కానీ ఈ ప్రభుత్వం లడ్డూ కల్తీపేరుతో ప్రాయశ్చిత్త కార్యక్రమాలు చేయడం చాలా ది గ్భ్రాంతి కలిగించే విధంగా ఉందన్నారు.ప్రజలను అంధ విశ్వాసాల వైపు ప్రోత్సహించే నాయకుల మీద ప్రభుత్వాల మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇప్పటికైనా మేధావులు,దృష్టి పెట్టాల్సి ఉందని అని సోషల్ ఆక్టివిస్ట్ హేతువాది చింతా రాంప్రసాద్ పేర్కొన్నారు.

# పీఆర్ ఏఈ గా సాంబిరెడ్డి పదవీ బాధ్యతలు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** కొల్లిపర మండలం పంచాయతీరాజ్ ఏఈగా అవుతు సాంబిరెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఇప్పటి వరకు కొనసాగిన ఏఈ రవికుమార్ రిటైర్ అయ్యారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సాంబిరెడ్డిని పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఇదేవిధంగా పరిపాలనాధికారిగా ప్రతాపరెడ్డి, ఈవోపీఆర్‌డిగా భార్గవ్, ఏపిఎంగా రమాదేవి,సీసీలుగా విజయ కుమార్, టి.మధులు, కొల్లిపర పంచాయతీ కార్యదర్శిగా అలకనంద, అత్తోట పంచాయతీ కార్యదర్శిగా



లక్ష్మీ,పిడపర్తిపాలెం పంచాయతీ కార్యదర్శిగా మాధురి,జెముడుబాడు పంచాయతీ కార్యదర్శిగా ఉషాప్రియాంక,మున్నంగి పంచాయతీ కార్యదర్శిగా మృత్యుంజయరావు పదవీ బాధ్యతలు చేపట్టారు.

# పూడ్చి పెట్టిన మోషే మృతదేహానికి శవపరీక్షలు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెనాలిలో సంచలనం సృష్టించిన సైనైడ్ మర్డర్ కేసులో శుక్రవారం పోలీసులు కొల్లిపర మండలం హనుమాన్‌పాలెంలో శవాన్ని వెలికి తీసి ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్స్ శవపరీక్షలు నిర్వహించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెనాలి యడ్ల లింగయ్య కాలనీలో నివాసముంటున్న కఠెవరపు మోషే (53) జూన్ 2 వ తేదీన మృతి చెందాడు.అతని స్వగ్రామం కొల్లిపర మండలం తూములూరు శివారు చింతలపాలెం కావటంతో అతని మృత దేహాన్ని హనుమాన్‌పాలెంలో పూడ్చిపెట్టారు.సైనైడ్ మర్డర్ కేసు దర్యాప్తులో తన భార్య మోషేకు సైనెడ్ విషం ఇచ్చిందని కుటుంబ సభ్యురాలైన మేకల పుష్ప ఇచ్చిన పిర్యాదు మేరకు మోషేది



సాధారణ మరణం కాదని తెలుసుకున్న పోలీసులు హనుమాన్‌పాలెం చేరుకుని పూడ్చి పెట్టిన మృతదేశాన్ని వెలికితీసి గుంటూరులోని ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్స్‌ద్వారా శవపరీక్షలు నిర్వహించారు.శవపరిక్షలు నిర్వహించిన వారిలో తెనాలి సిఐ రమేష్‌బాబు,సైనేడ్ డిఎస్పీ భార్గవీ,తెనాలి తహశీల్ధార్ గోపాలకృష్ణ ఉన్నారు.

# అవగాహనలో పట్టభద్రుల నియోజకవర్గ దరఖాస్తుల పంపిణీ

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ కార్యాలయంలో గుంటూరు,కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం చురుగ్గా కొనసాగుతుంది.ఇప్పటివరకు 210మంది వివిధ ప్రాంతాల నుంచి ఫారం-18 తీసుకొని పూర్తిచేయడం జరిగింది.ఓటర్ నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వి.వి.కె.సురేష్ ప్రారంభిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లుగా నమోదు కావాలన్నారు.పాత ఓటర్ల జాబితాలు ఉండవని అందరూ కొత్తగా ఓటుహక్కుకి దరఖాస్తు చేసుకోవాల్సిందేనన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రూపొందించబడే ఓటర్ల జాబితాల ప్రక్షాళనకు అవగాహన సంస్థ గత 30ఏళ్ళుగా విస్తృతంగా కృషిచేస్తుందన్నారు.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,బాపయ్య చౌదరి,విశ్రాంత బ్యాంకు అధికారులు పివి రమణ,ఫణికుమార్ మాట్లాడారు.

# లీడ్ క్యాప్ ఛైర్మన్‌కు ఎమ్మెల్యే కన్నా శుభాకాంక్షలు

**సత్తెనపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** లీడ్ క్యాప్ ఛైర్మన్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ ఛైర్మన్‌గా పిల్లి మాణిక్యాలరావు తాడేపల్లిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావును శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లి మాణిక్యాలరావుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సముచిత స్థానం కల్పించారని తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వానికి అర్చకులు రుణపడి ఉంటారు: కృష్ణమాచార్యులు

**రెంటచింతల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలుపుకుంటూ అర్చకులకు ధూపదీప నైవేద్య పథకాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ ఉత్తర్వుల వల్ల ఎందరో మధ్య తరగతి, చిన్నచిన్న దేవాలయాల్లో చేసే అర్చకులకు ఎంతో చేయూతను అందించినట్లుగా అవుతుందని అర్చకులసేవా సంఘం రాష్ట్ర నాయకులు గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్చకుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ఉండిపోతుందన్నారు. అర్చకులు కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ అర్చక సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకుల సంఘం అధ్యక్షులు చిట్యాల మల్లికార్జునశర్మ, తదితర అర్చకులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ఎంపిడిఓగా శ్రీనివాసరెడ్డి

**సత్తెనపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మండల నూతన ఎంపిడిఓగా శుక్రవారం శ్రీనివాసరెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా సత్తెనపల్లికి రావడం జరిగిందన్నారు. అదే విధంగా మండలంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించి ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్తామని తెలియజేశారు.



# వరిపైరును పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య

**బెల్లంకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో వరి పైరును శుక్రవారం మండల వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య సందర్శించారు. వరిలో అగ్గి తెగులుకు సంబంధించి నూలు కండె ఆకారం మచ్చలు ఆకులపై గమనించడం జరిగిందన్నారు. అలాగే ఆకు చివరలు బాక్టీరియా ఆశించి ఎండుటను గుర్తించారు. నివారణకు ట్రై సైక్లజోలు 120 గ్రాములు, 20



గ్రాముల స్ట్రెప్టో సైక్లిన్ ఎకరాకు చొప్పున మధ్యాహ్నం 3 గంటల తరువాత పిచికారీ చేసుకోవాలన్నారు. నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికంగా ఆపాలన్నారు. పూత దశలో ఉన్న వరిలో రసాయనాలు ఉదయం 8 గంటల నుండి 11 గంటల మధ్య పిచికారి చేయరాదన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో గ్రామ ఉద్యాన సహాయకురాలు డి.రజని, రైతులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ఆర్డీవోగా రమాకాంత్‌రెడ్డి

**సత్తెనపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నూతన ఆర్డీవోగా రమాకాంత్‌రెడ్డి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గురజాల నుండి సత్తెనపల్లికి సాధారణ బదిలీల్లో భాగంగా రావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా రెవిన్యూ సమస్యలకు సంబంధించి తక్షణమే స్పందించి వేగంగా వాటికి పరిష్కారం చూపాలని ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి సూచించారు.



# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఏపీటీడబ్ల్యూఆర్ విద్యార్థిని

**కారంపూడి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని ఏపీటీడబ్ల్యూఆర్ పాఠశాల విద్యార్థిని వి.దేవీబాయి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వి.రమేష్ శుక్రవారం తెలిపారు. స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కారంపూడిలో జిల్లా స్థాయి ఖోఖో అండర్ -14 బాలబాలికల విభాగంలో మొదటి మండల స్థాయిలో జరిగిన నలుగురు విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు విద్యార్థినులు జిల్లా స్థాయిలో ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో వి.దేవీబాయి అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినీని వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు అభినందించారు.



# షిర్డీసాయి, సత్యసాయి మందిరంలో కుంకుమపూజలు

**కారంపూడి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీగాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. శుక్రవారం శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి



దేవాలయం, వీర్ల అంకాళమ్మ దేవాలయం, చెన్నకేశవస్వామి దేవాలయం, షిర్డీసాయి మందిరం, షిర్డీసాయి సత్యసాయి మందిరాల్లో మహిళలు పూజలు చేశారు. దుర్గాదేవికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా దేవాలయల్లో లక్కీ డ్రిప్‌లు ఏర్పాటు చేసి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. నవరాత్రుల సందర్భంగా మహిళలు దేవాలయానికి వెళ్లి పూజలు చేశారు. దేవాలయాలకు వచ్చిన మహిళలకు ఆయా దేవాలయాల అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఇసుక సమస్య పరిష్కరించాలి

**రేపల్లె(నిజాంపట్నం), అక్టోబరు 4, ప్రభాతవార్త:** గృహ నిర్మాణాలకు వినియోగించే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం పట్టణ కార్యదర్శి మణిలాల్ ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఇసుక సమస్యపై శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం తహాశీల్ధార్‌కు వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుకలో దోపిడి చేసిందని విమర్శించిన ప్రభుత్వం నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కిషోర్, ఆశీర్వాదం, గోపి, మావో, రమేష్,అగస్టీన్, భవన నిర్మాణ కార్యకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్ధికసాయం

**కారంపూడి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి చెందిన తిరుమలశెట్టి విజయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం ఆర్థికసాయాన్ని అందజేశారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మట్టి ఖర్చులకు రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, షేక్ బాబు, పలిశెట్టి రాఘవ, గోళ్ల సురేష్‌యాదవ్, బాణావత్ బాలునాయక్, తోట నరసింహారావు, తండా మస్తాన్‌జాని, షేక్ నన్నేసా తదితరులు ఉన్నారు.



5-10Pg5.qxd:5-10Pg5.qxd 01/01/01 8:40 AM Page 1



# ఇజ్రాయెల్‌కు ఇక మనుగడ కష్టమే..

ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖమైనీ



**టెహ్రాన్, అక్టోబరు 4:** పొరుగుదేశాలపై దాడులు చేస్తూ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తున్న ఇజ్రాయెల్ ఇక ఎంతోకాలం మనుగడ సాగించలేదని ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ఖొమైనీ అన్నారు. సుమారు ఐదేళ్ల తర్వాత ఆయన శుక్రవారం తన తొలి బహిరంగసభలో పాల్గొన్ని ప్రసంగించారు. వేలాదిగా తరలివచ్చిన మద్దతు దారులనుద్దేశించి టెహ్రాన్‌లోని ఒక మసీదువద్ద ఆయన ప్రసంగంలో ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. పాలస్తీనా, లెబనాన్‌లకు మద్దతు పలుకుతున్న ఇరాన్ అధినేత తన ప్రసంగంలో ప్రతి చోటా ఇజ్రాయెల్ దురాగతాలకు పాల్పడుతోందని ముస్లిం దేశాలు తప్పదనే హెచ్చరించారు. సభలో ఎలాంటిప్రమాదం రాకుండా ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. ఆయన పక్కనే ఆధునాతన తుపాకీని కూడా ఉంచారు. హమాస్ లేదా హెజ్‌బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎంతోకాలం పోరాటంచేయలేదని పేర్కొంటూ మేం అంతా మీతో మీవెంటే ఉంటాం అంటూ లెబనాన్, పాలస్తీనాలకు మద్దతుప్రకటించారు. సుప్రీం నేతకు ప్రాణహాని ఉందని హెచ్చరికలు అందుతున్నా ఖొమైనీ తొలిసారి తన ప్రసంగం చేసారు. మంగళవారం నాటి క్షిపణి దాడుల తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. తన ప్రసంగంలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ప్రశంసలతో ముంచెత్తారు.

నస్రల్లా మనతో లేకపోయినా ఆయన స్ఫూర్తి, ఆయన నడిచిన మార్గం ఎప్పటికీ మరువలేమని, జియోనిస్టు శత్రువుకు ఆయన నిరంతరం వణుకుపుట్టించిన వ్యక్తి అని అన్నారు. ఆయన అమరత్వం భావితరాలపై ఎంతోప్రభావంచూపుతుందని అన్నారు. నస్రల్లా మరణం వృధాగా పోదంటూ, మనమంతా శత్రువుకు వ్యతిరేకంగా పోరాటంచేయాల్సివుందని ఖొమైనీ చెప్పారు. హెజ్‌బొల్లా ఒక వృక్షాన్ని ఆశీర్వదించారని, ఈ మొక్క మహావృక్షంగా నస్రల్లా నాయకత్వంలో పెరుగుతుందని అన్నారు.

లెబనాన్‌లోని రక్తమోడుతున్న ప్రజలందరికీ ముస్లిం సమాజం రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎంతో ఉందని లెబనాన్ జిహాద్‌కు మద్దతివ్వాలని, అల్‌అక్సా మసీదుకోసం పోరాడాలని కోరారు. అక్టోబరు ఏడోతేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి సరైనదేనని ఆయన అన్నారు. లెబనీయులు, పాలస్తీనీయన్ల యన్లకు వ్యతిరేకంగా వారి హక్కులను కాలరాచే అంతర్జాతీయ చట్టం ఏదీ ఇప్పటివరకూ లేద న్నారు. శుక్రవారం రఫ్తార్‌నల తర్వాత నస్రల్లా కోసం నిర్వహించిన ప్రార్థనలు ముగించుకుని ఆయన బహిరంగసభకు వచ్చారు.

ఇజ్రాయెల్ అమెరికాకు ఒక ఆటవస్తువుగా ఉపయోగపడు తోందని, ఈ ప్రాంతంలోని భూములు, వనరులపై నియంత్రణకోసం అమెరికాచేస్తున్న కుట్రలో ఇజ్రాయెల్ పావుగా పనిచేస్తోందని అన్నారు. జియోనిస్టులు, అమెరికన్లు కలలు కంటున్నారని, ఈ జియోనిస్టు సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలిస్తామని అన్నారు. జియోని స్టులకు ఎలాంటి మూలాలు లేవని అస్థిరమైన దని, అమెరికా మద్దతువల్ల మాత్రమే కొనసాగు తోందన్నారు. ఇరాన్ అత్యున్నత నేతగా ఉన్న ఖమేనీ తమ దేశం ఇజ్రాయెల్‌పై 180కిపైగా క్షిపణులు దాడిచేసిన మూడురోజుల తర్వాత ప్రజల్లోకి వచ్చారు. 2020 జనవరిలో చివరిసా రిగా ఇరాన్ అధినేత శుక్రవారం ప్రార్థనల్లో పాల్గొన్నారు. రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఖాసి సొలైమానీని హత్యకు నిరసనగా ఇరాక్‌లోని ఆర్మీబేస్‌పై క్షిపణి దాడి అనంతరం చివరిసారి ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు. తిరిగి మళ్లీ మొదటిసారి ఆయన నస్రల్లాకు ప్రార్థనలు చేసి బహిరంగ సభలో పాల్గొన్నారు. హమాస్, హెజ్‌బొల్లా రెండు గ్రూపలకు ఇరాన్ సంపూర్ణ మద్దతునిస్తున్న సంగతి తెలిసిందే. ఇరాన్‌కు దక్షిణం, ఉత్తరం వైపులలో ఉన్న ఈ రెండుగ్రూపులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పోరు సలుపుతున్న సంగతి తెలిసిందే.



# రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా 3వ అంతస్తు నుంచి దూకేసిన డిప్యూటీ స్పీకర్

## ఆయనతోపాటే మరో ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా..

**ముంబయి, అక్టోబరు 4:** మహారాష్ట్ర సచివాలయంలో అనూహ్యసంఘటనలు చోటుచేసుకుని ఉద్రిక్తతలకు తావిచ్చింది. మహారాష్ట్ర డిప్యూటి స్పీకర్ నరహరి జిర్వాల్ మరో ఇద్దరు ఎమ్మెల్యేలు సచివాలయం మూడో అంతస్తునుంచి కిందకి దూకి తమ నిరసనను తెలిపారు. ఒక సామాజిక వర్గాన్ని షెడ్యూల్డు జాతుల జాబితాలో చేర్చడంపై వీరంతా నిరసన తెలిపారు. బిజెపి ఎంపి కూడా వీరినిరసనకు మద్దతు తెలిపారు. అయితే సచివాలయం మూడో అంతస్తు నుంచి కిందికి దూకేసినా సేఫ్టీనెట్ ఉండటంతో ప్రాణహానిజరగలేదు. 2018లోనే ఇలాంటి సంఘటనలు కొన్ని జరగడంతో అపట్లో అన్ని అంతస్తులకు సేఫ్టీనెట్ ఏర్పాటు చేసారు. అజిత పవార్ వర్గానికి చెందిన జిర్వాల్ డిప్యూటి స్పీకర్‌గా ఉన్నారు. అదేపార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రాలయంలోని మూడో అంతస్తు నుంచి దూకేసారు. ధంగార్ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని వారు తీవ్రంగా వ్య తిరేకించారు. అంతకుముందు కొందరు గిరిజన ఎమ్మెల్యేలు కూడా మంత్రాలయ కాంప్లెక్స్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాద్ షిండే, డిప్యూటి సీఎంలు అజిత్‌పవార్, దేవేంద్ర ఫడ్నవిస్‌లు పాల్గొన్న కేబినెట్ సమావేశం బయట గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. దంగార్ కులస్తులు ప్రస్తుతం రాష్ట్రం లో ఒబిసి కేటగిరీలో ఉన్నారు. సోలాపూర్ జిల్లాలో ఈ కులస్తులు సుదీర్ఘకాలంగా తమ కులాన్ని ఎస్టీ కేటగిరీలో చేర్చాలని డిమాండ్‌చేస్తూ వస్తున్నారు. దంగడ్‌లతో తమ కులం కూడా సమానమేనని అందువల్లనే ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఇప్పటికే దంగడ్ కులాన్ని రాష్ట్రాల్లో ఎస్టీజాబితాలో చేర్చారని తమకులాన్ని కూడా ఎస్టీజాబితాలోచేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ధంగడ్ కులంకోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వాటికి తమకు అభ్యంతరంలేదని, అయితేఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిరసన ఎమ్మెల్యేలు ప్రకటించారు.

# మొయిజ్జు నాలుగురోజుల భారత్ పర్యటన



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ఈనెల ఆరునుంచి పదో తేదీ వరకూ భారత్‌లో పర్యటించనున్నారు. అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నికైన తర్వాత మొయిజ్జు మొదటిసారి భారత్‌లో పర్యటిస్తున్నారు. గతంలో ఈ ఏడాదిజూన్‌లో ఆయన భారత్‌కు వచ్చారు ప్రధానిమోడీ, కేబినెట్‌మంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా వచ్చారు. మొయిజ్జు తన పర్యటనలో తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. ఆ తర్వాత ప్రధానిమోడీతో భేటీ అవుతారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ఈపర్యటనలో రెండుదేశాలమధ్య పరస్పర సహకారంపెంపొందించుకునేవిధంగా మరింతగా సమగ్ర చర్చలు జరుపుతారని విదేశాంగ శాఖప్రకటించింది. అంతేకాకుండా ముంబయి, బెంగళూరుల్లో కొన్ని బిజినెస్ కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొంటారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మాల్దీవులు భారత్‌కు కీలక సముద్రజల భాగస్వామి. ప్రధానమంత్రి కార్యాచరణగా చెపుతున్న సాగర్ కార్యాచరణలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. పొరుగుదేశంతో సత్సంబంధాలు అన్న భారత్ విధానానికి అనుగుణంగా మాల్దీవులతో భారత్ సత్సంబంధాలనే కోరుకుంటున్నది. ఇటీవలే విదేశాంగమంత్రి జైశంకర్ మాల్దీవులు పరనయటించారు. చైనా సానుకూల వైఖరితో ఉన్న అధ్యక్షుడు మొయిజ్జు రెండోసారి ఎన్నికైన తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా విదేశాంగ మంత్రి పర్యటన జరిపారు. గత ఆగస్టులో జైశంకర్ తన పర్యటనలో మాల్దీవుల అధ్యక్షుడితో పాటు ఇతర ఉన్నతస్థాయి ప్రతినిధులను కూడా కలిసారు. మొయిజ్జు చైనా సానుకూల ధోరణులు అవలంభిస్తుండటంతో ఆదేశంలో భారత్ సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. రెండోసారి అధనయక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మాల్దీవుల్లో ఉన్న భారత సైనిక స్థావరాలన్నింటినీ ఖాళీచేయాలని ఆదేశాలు జారీచేసారు. ఆ తర్వాత ప్రధానిమోడీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. పైగా తన ప్రసంగంలో మాల్దీవులు భారత్‌తో అత్యంత సన్నిహిత సంబందాలునెరపుతున్న దేశంగా చెప్పుకొచ్చారు. మాల్దీవులకు అవసరం ఉన్నపుడల్లా భారత్ చేయూతనిచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు.

# ఆసుపత్రి నుంచి రజనీకాంత్ డిశ్చార్జి

**చెన్నై, అక్టోబరు 4:** కాలేయ సంబంధితసమస్యలపై ఆసుపత్రిలోచేరిన సూపర్‌స్టార్ రజనికాంత్ ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయ్యారు. జీర్ణాశయంలో సమస్యలు రావడంతో ఆయన వెంటనే ఆసుపత్రిలో చేరారు. ఎంపికచేసిన కొత్త విధానంలో శస్త్రచికిత్స అవసరంలేని పద్ధతిలో ఆయనకు స్టెంట్ వేసారు. గుండెనుంచి సరఫరా అయ్యే రక్తనాళంలో స్రావం అవుతుండటాన్ని గుర్తించిన వైద్యులు వెంటనే ఆయనకు స్టెంట్ వేసారు. నాన్‌సర్జికల్ ట్రాన్స్ కేథర్ పద్ధతిలో ఈస్టెంట్ అమర్చినట్లు తెలిపారు.

ఈస్టెంట్‌ను ఆయన బృహద్ధమనిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో ఆయనకు ప్రస్తుతం ఎక్కువగా ఉన్న వాపును కట్టడిచేసారు. చెన్నైలోని అపోలో ఆసు పత్రిలో డా.ఆర్‌కె వెంకటాచలం ఆధ్వర్యంలో వైద్యనిపుణులు ఆయనకు చికిత్సలు అందిం చారు. తనకు సేవలందించిన అందరికీ రజనీ కాంత్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తాను సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అభిమానులు, అన్నివర్గాలప్రజలు, చిత్ర పరిశ్రమకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



శుక్రవారం న్యూఢిల్లీలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసిన తల్లిదండ్రులతో వెళుతున్న మాజీ సిఎం క్రేజీవాల్

# సిఎం నివాసాన్ని ఖాళీ చేసిన అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిఎం నివాసాన్ని ఖాళీ చేశారు. సివిల్ లైన్స్ ఏరియాలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని ఆ ఇంటినుంచి శుక్రవారం తన కుటుంబంతో కలిసి బయటకు వచ్చారు. ఇటీవల ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆప్ పార్టీ కేంద్ర కార్యాలయం సమీపంలోని బంగ్లాలో ఇకపై నివాసం ఉండనున్నారు. పంజాబ్‌కు చెందిన ఆప్ రాజ్యసభ ఎంపి అశోక్ మిత్తల్‌కు అధికారికంగా కేటాయించిన ఆ భవనం ఫిరోజ్‌షా రోడ్డులో ఉంది. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దాంతో అతిశీ నూతన సిఎంగా బాధ్యతలు చేపట్టారు.

దాంతో సిఎం నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఇటీవల పార్టీ కార్యకర్తలకు కేజ్రీవాల్ వెల్లడించారు. తమ ఇంటికి రావాలని, తమతో ఉండిపోవాలని పలు వురు చట్టసభ్యులు, కార్యకర్తలు ఆయన్ను కోరా రు. 2013లో తొలిసారిగా సిఎంగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఆయన తిలక్ లేన్‌లో ఉం డేవారు. 2015లో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఇంటికి మారారు.

# మీర్జాపూర్ హైవేపై ట్రక్కు, ట్రాక్టర్ ఢీ

## 10 మంది కూలీలు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



**లక్నో, అక్టోబరు 4:** రాష్ట్రంలోని మీర్జాపూర్‌లో గత రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో పదిమంది కార్మికులు చనిపోయారు. ట్రాక్టర్ ట్రాలీ, ఒక ట్రక్కు ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఖచ్‌వా సరిహద్దుల్లో ఈప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ట్రాలీలో 13 మంది కార్మికులు వారణాసివైపు వెళుతుండగా రోడ్డుపై ఒక ట్రక్కు వేగంగా వస్తూ అదుపుతప్పి వెనకనించి ట్రాలీని ఢీకొట్టింది. రాత్రి ఒంటిగంటప్రాంతంలో ప్రమాదం సమాచారం తమకు అందిందని జిటిరోడ్డుపై కచ్వా సరిహద్దుల్లో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. మొత్తం 13 మంది వారణాసివైపు వెళుతుండగా ట్రక్కు ఢీకొట్టిందని 13 మందిలో పదిమంది అక్కడికక్కడే చనిపోయినట్లు మీర్జాపూర్‌ఎస్పీ అభినందన్‌కుమార్ తెలిపారు. ఇతర గాయపడినవారిని బనారస్ హిందూ వర్సిటీ ట్రామాకేర్ కేంద్రంలో చికిత్సలునిర్వహించారు. భధోహి జిల్లాలో పనులుచేసుకున్న అనంతరం 13 మంది దినసరికూలీలు ఇళ్లకు తిరిగి స్తున్నారు. వారి స్వగ్రామం వారణాసిలోని మిర్జామురాద్‌కు వస్తుండగా ఈప్రమాదం జరిగింది. మృతదేహాలను మార్చురీకి తరలించి కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. ఈ ప్రమాదంపై నియోజకవర్గ ఎంపి అయిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. రాష్ట్రప్రభుత్వం, స్థానిక అధికారులు గాయపడిన క్షతగాత్రులక పూర్తి సాయం అందించాలనికోరారు. కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.



# మహారాష్ట్రలో పవార్ ఎన్సీపీలో చేరుతున్న బిజెపి మాజీ మంత్రి

**ముంబయి,అక్టోబరు 4:** అసెంబ్లీ ఎన్నికలు సమీపించేకొద్దీ మహారాష్ట్ర రాజకీయాలు మారుతున్నాయి. బిజెపి నాయకుడు మాజీ మంత్రి హర్షవర్ధన్ పాటిల్ త్వరలో శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్‌ను కలిసి ఆయన చర్చలు జరిపారు. శుక్రవారం పార్టీ కార్యకర్తలు మద్దతు దారులతో సమావేశం అయి తాను బిజెపినుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను గత రెండునెలలుగా ఇందాపూర్ నియోజకవర్గం అంతటా పర్యటిస్తూ వివిధ వర్గాలప్రజలను కలుస్తున్నానని, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని ప్రజలు పట్టుబడుతున్నారని, నా మద్దతుదారులతో మాట్లాడిన తర్వాతనే శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలోచేరాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. అయితే పుణెలోని ఇందాపూర్ నియోజకవర్గంలో ఎన్సీపీ ఎమ్మెల్యే దత్తమామ భర్నేపై పోటీచేయాలని హర్షవర్ధన్ భావిస్తున్నారు. ఈనెల 7వ తేదీ ఇందాపూర్‌లోజరిగే భారీ ర్యాలీలో ఎన్సీపీ ఎస్పీలో ఆయన చేరతారని మద్దతుదారులు ప్రకటించారు. ఆయన కుమార్తె అంకితా పాటిల్; పూణె జిల్లా మాజీ జడ్పీ సభ్యురాలు కూడా శరద్‌పవార్ వర్గంలో చేరనున్నట్లు సమాచారం. పాటిల్ ఇందాపూర్‌నుంచి నాలుగుసార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 2019 సెప్టెంబరులో కాంగ్రెస్‌నుంచి బిజెపిలో చేరారు. ప్రస్తుతం ఇందాపూర్‌నుంచి ఎన్సీపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీనితో ఇక్కడినుంచి బిజెపి తమ అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ఆసక్తి చూపించడంలేదు. ఇందాపూర్ నుంచి తన అభ్యర్థిత్వంపై సరైన నిర్ణయం తీసుకోనందుకు బిజెపిపై అసంతృప్తితో ఉన్న పాటిల్ పార్టీమారాలనే నిర్ణయించుకున్నారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు.

# రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయండి..

## కేంద్రానికి శరద్ పవార్ సూచన

**ముంబయి, అక్టోబరు4:** మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు ప్రస్తుతం ఉన్న 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్సిపి నేత శరద్‌పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వేషన్లు మంజూరు చేసే సమయంలో ఇతర వర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50 శాతం ఉందన్నారు. కాగా తమిళనాడులో 78 శాతం ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకువస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్‌పవార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం మహారాష్ట్రలో బిజెపి, శివసేన, ఎన్సిపిలతో కూడిన మహాయుతి అధికారంలో ఉంది. ఎంవిఎం భాగస్వామ్య పార్టీలైన ఎన్సిపి, ఉద్ధవ్‌ఠాకరే నేతృత్వంలోని శివసేన, కాంగ్రెస్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసి, రాష్ట్రంలోని 48 స్థానాలకుగాను 30 స్థానాలు గెలుచుకున్నాయి. కాగా నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. విపక్షాలు చాలాసార్లు తనకు ప్రధానమంత్రి కుర్చీని ఆఫర్ చేశాయని నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను పవార్ కొట్టిపడేశారు. తాము అలాంటి ఆఫర్లేమీ చేయలేదని పార్టీలో అవసరమైనంతమంది ఎమ్మెల్యేలే లేనప్పుడు అలాంటి ఆఫర్ ఎలా చేస్తామని ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ ఇప్పటికే సార్వత్రిక సమరం కోసం భారీ హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్రంలో తాము అధికారంలోకి వస్తే విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లపై ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేపడతామని హామీ ఇచ్చింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందించే 10 శాతం కోటాను అన్ని కులాలు, వర్గాల వారికి ఎలాంటి వివక్ష లేకుండా అమలు చేస్తామని తెలిపింది.

# రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ ఎన్ఐఎ డిఎస్‌పి అరెస్టు

## సిబిఐ వలలో చిక్కుకున్న మరో ఇద్దరు దళారులు




**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశంలోనే దర్యాప్తుల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తున్న ఎన్ఐఎకు చెందిన డిప్యూటి సూపరింటెండెంట్‌ను లంచం తీసుకుంటుండగా వలపన్ని సిబిఐ అధికారులు పట్టుకున్నారు. ఒక కేసులో నిందితులకు సానుకూలంగా వ్యవహరించేందుకుగాను ఈ ఎన్ఐఎ డిఎస్‌పి 20 లక్షలరూపాయలు లంచం తీసుకున్నట్లు సిబిఐ నిర్ధారించింది. రమైయా కన్‌స్ట్రక్షన్ యజమాని రాకీ యాదవ్‌నుంచి సిబిఐకి ఫిర్యాదురావడం ఆపై ఎన్ఐఎ డిఎస్‌పి అజయ్‌ప్రతాప్‌సింగ్‌పై నిఘా పెట్టడంజరిగింది. తన కుటుంబాన్ని అక్రమకేసుల్లో ఇరికిస్తామని, వీరంతా అక్రమంగా లైసెన్సులేని ఆయుధాలు కలిగి ఉన్నారన్న కేసులు నమోదుచేస్తామని బెదిరిస్తూ వచ్చారు. ఎన్ఐఎ ఇటీవలే యాదవ్ ఇళ్లు కార్యాలయాలపై గత సెప్టెంబరు 19న దాడులుచేసింది. సెప్టెంబరు 26వ తేదీ ప్రశ్నించేందుకు రావాలని డిఎస్‌పి సింగ్ ముందు హాజరుకావాలని హుకుం జారీచేసింది. ఆదాయపు పన్నుశాఖనుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన సింగ్ యాదవ్‌ను 2.5 కోట్లు చెల్లించాలని, లేదంటే తదుపరి పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. లేనిపక్షంలో మొత్తం ఆయన కుటుంబంపై కేసులునమోదుచేయాల్సి ఉంటుందని బెదిరించారని రాకీ యాదవ్ సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. నిందితుడు డిఎస్‌పి ముందు 25 లక్షలు గత సెప్టెంబరు 26న తీసుకురావాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి తన మధ్యవర్తి మొబైల్‌నంబరు ఇచ్చి చేతిరాతతోకూడిన లేఖను అందచేసాడు. అందుకు తగినట్లుగానే బాధితుడు 25 లక్షలు ఏర్పాటుచేసాడు. తన బంధువును పంపించి మధ్యవర్తి మొబైల్‌నంబరును సంప్రదించి ఎక్కవ సొమ్ము ఇవ్వాలో అక్కడ అందచేసినట్లు వివరించాడు. ఈసొమ్ము స్వీకరించేందుకు మధ్యవరినత బీహార్‌లోని ఔరంగాబాద్‌కు వచ్చాడు. డిఎస్‌పి సింగ్ నిందితుడు, ఆతడు పంపిన దళారీలతో కాంటాక్ట్‌లోనే ఉన్నాడు. మరోసారి ఈనెల 1వ తేదీ రావాలని 70 లక్షలు చెల్లించాలని ఇందులో సగం మొత్తం పాట్నాలో చెల్లించాలని ఆదేశం చినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. మళ్లీ అదే చేతిరాతతోకూడిన లేఖను ఇచ్చి మధ్యవర్తి మొబైల్‌నంబరును కూడా ఇచ్చాడు. గయలో అక్టోబరు 3న ఈ సొమ్ముఅందచేస్తామని కూడా బాధితులు చెప్పాడు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ ఎన్ఐఎ ఉన్నతాధికారులకు కూడా తెలియజేసారు.

మొత్తం సమగ్ర పరిశీలన తర్వాత సిబిఐ ట్రాప్ చేసి ఎన్ఐఎ సహకారంతో డిప్యూటి సూపరింటెండెంట్‌ను అరెస్టు చేసింది. డిఎస్‌పితోపాటు ఆతడి ఇద్దరుఏజెంట్లను కూడా అరెస్టుచేసినట్లు సిబిఐతోపాటు ఎన్ఐఎ కూడా ప్రకటించింది. హిమాంశు, రితిక్‌కుమార్‌సింగ్ వీరిద్దరూ కూడా డిఎస్‌పికి దళారులుగా పని చేస్తున్నారు. గయా, పాట్నా, వారణాసిల్లో జరిపిన తనిఖీల్లో 20 లక్షల లంచం సొమ్మును కూడా స్వాధీనం చేసుకున్నారు.


# ఎన్నికల నిర్వహణకు అంత తొందర దేనికి?

## ఎల్జీకి సుప్రీం జస్టిస్‌ల సూటిప్రశ్న



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలోని చివరిసీటు కోసం ఎన్నిక జరిపించేందుకు అంత తొందర ఎందుకని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను ఢిల్లీకోర్టు ప్రశ్నించింది. ఇందుకు సంబంధించి ఛైర్మన్ ఎన్నికపైనా స్టే ఉత్తర్వులు జారీచేసింది. జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ ఆర్ మహదేవన్ నేతృత్వంలోని బెంచ్ ఈకేసుకు సంబంధించి విచారణ చేపట్టింది. నామినేషన్ అంశం కూడా ఉంది. దానిని పర్యవేక్షించేందుకు అక్కడ మేయర్ ఉన్నారు. మీకు అధికారం ఎక్కడినుంచి వచ్చింది ఇలా జోక్యంచేసుకుంటూ పోతే ప్రజాస్వామ్యం ఏమవుతుంది. దీనిలో కూడా రాజకీయాలా అని న్యాయమూర్తులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను నిలదీశారు. అనంతరం బిజెపికి చెందిన సుందర్‌సింగ్ తన్వర్‌ను కమిటీలోకి ఎన్నుకోవడంపై మేయర్ షెల్లీ ఒబ్రాయ్ దాఖలుచేసిన పిటిషన్‌పై స్పందన తెలపాలని ఎల్జీని బెంచ్ ఆదేశించింది. మరోవైపు ఆప్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా బెంచ్ స్పందించింది ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించవద్దు. రెండువారాల తర్వాత చూడండి అని సూచన చేసింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలో ఖాళీగా ఉన్న ఆరోస్థానం కోసం గతనెల నిర్వహించ తలపెట్టిన ఎన్నికల్లో చివరి క్షణాన ఎల్జీ సక్సేనా జోక్యంతో నాటకీయ పరిణామాలు జరిగాయి. అంతకుముందు జరిగిన ఎంసిడి సమావేశంలో కౌన్సిలర్లను తనిఖీ చేసారన్న కారణంగా తలెత్తిన గందరగోళం మధ్య స్థాయి సంఘం ఎన్నికను మేయర్ షెల్లీ ఒబెరాయ్ అక్టోబరు ఐదోతేదీకి వాయిదా వేసారు.

# మళ్లీ అదేచోట డొనాల్డ్ ట్రంప్ సభ: మీకు మద్దతుగా ఉంటా: ఎలాన్‌మస్క్



**వాషింగ్టన్, అక్టోబరు 4:** వచ్చే నెల అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో జూలైలో పెన్సిల్వేనియాలోని ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం విదితమే. తాజాగా అదేచోట ట్రంప్ మరో సభలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఈ సభకు తాను హాజరవుతానని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. 'ఐ యామ్ కమింగ్ బ్యాక్ టు బట్లర్' అంటూ డొనాల్డ్ ట్రంప్ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేశారు. ఈ పోస్టును స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్ రీపోస్టు చేస్తూ.. 'నేను మీకు మద్దతుగా అక్కడ ఉంటాను' అని రాసుకొచ్చారు. ఇక, గత జూలైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయనను కాపాడారు. తనపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తానని గతంలో ట్రంప్ ప్రకటించారు. ఇక, ఇటీవల ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఆయనపై హత్యాయత్నం చోటుచేసుకుంది. ఫెన్సింగ్ నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

5-10Pg6exHMNWJQE.qxd:5-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:25 AM Page 1



# సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నాం: కలెక్టర్ జి సృజన

## - శ్రీ గాయత్రి మాతగా దుర్గమ్మ అనుగ్రహ దర్శనం



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 4, ప్రభాత'వార్త' :** దసరా ఉత్సవాల్లో దుర్గమ్మవారిని దర్శించుకునేసామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి సృజన వెల్లడించారు. శుక్రవారం శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారిని దర్శించున్న కలెక్టర్ క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూలైన్లలో వున్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను పరిశీలించారు. భక్తులకు మంచినీరు, పసిపిల్లలకు వేడిపాలు అందుతున్న క్రమాన్ని భక్తులనడిగి తెలుసుకున్నారు. దర్శనం ఆలస్యంగా అవుతోందని కలెక్టర్‌కు భక్తులు చెప్పగా అధికారులను వివరాలడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కావడంతో భక్తులరద్దీ అధికంగా వుందని అధికారులు తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ సాధ్యమైనంత మేర సాధారణ భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులకు కేటాయించిన సమయంలో దర్శనానికి రావాలని సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ నిరంతరం కొనసాగిస్తామన్నారు. షిఫ్టుల వారిగా ఉద్యోగులు భక్తులకు సేవలందిస్తున్నారని, సత్వర దర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శని, ఆదివారాల్లో మరింత భక్తుల రద్దీ పెరిగే అవకాశమున్నందున దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు అక్కడే ఆదేశాలిచ్చారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎటువంటి రాజీ పడరాదన్నారు. అనంతరం కలెక్టర్ జగన్మాతను దర్శించుకున్నారు.



ఎంపి సిఎం రమేష్‌కు దుర్గమ్మవారి ప్రసాదం అందజేస్తున్న దృశ్యం

**- శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దుర్గమ్మ అనుగ్రహం:** ఇంద్రకీలాద్రిపై వెలసిన బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అవతారంతో అనుగ్రహించారు. రెండవరోజు శుక్రవారం కావడంతో వెల్లువెత్తిన భక్తజనం దుర్గమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. శ్రీ అమ్మవారు భక్తుల ఆరాధనలు అందుకుని అనుగ్రహించారు.

జై దుర్గా, జై దుర్గా నామస్మరణతో దుర్గమ్మను భక్తజనం దర్శించుకుని తరించారు. భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో క్యూలైన్లన్నీ క్రిక్కిరిసిపోయాయి.

**- వైభవంగా నగరోత్సవం:** దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ గంగా భవానీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేలాది భక్తుల జయజయ నాదాల నడుమ, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లు పల్లకీపై నగరోత్సవం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. ముందుగా డక్క, ఢమరుక, కాకల, మురజ, దుంధుబి, పతహ ధ్వనులతో, భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ వేషధారణలతో వివిధ దేవతా స్వరూపదారులు శ్రీ స్వామి అమ్మవార్లను సేవిస్తూ సాగుతుండగా కోలాహలంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి ఆలయంలోకి తీసుకెళ్లిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- నేడు శ్రీ అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ:** దుర్గమ్మవారు దసరా ఉత్సవాల్లో మూడవరోజు శనివారం శ్రీ అన్నపూర్ణా దేవిగా దర్శనమివ్వనున్నారు. సకల వేదస్వరూపం, సకల దేవతల ప్రతిరూపం అయిన గాయత్రిమాతగా దర్శనమిచ్చే దుర్గమ్మవారిని దర్శించుకుంటే సకల శుభప్రదమని వేదోక్తి. శుక్రవారం నాడు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశమున్నట్లు అధికారులు అంచనాలు వేసి ఆమేరకు ఏర్పాట్లను చేస్తున్నారు. కలెక్టర్ జి సృజన, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, ఇఓ కెవిస్ రామారావు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు.

**- మొదటి రోజు ఆదాయం రు.27లక్షలు:** దుర్గమ్మవారిని దసరా ఉత్సవాల్లో దర్శించుకున్న భక్తులు కొనుగోలు చేసిన సేవా టికెట్లు, ప్రత్యేక పూజా టికెట్లు, కేశఖండన టికెట్లు, ప్రసాదం టికెట్లు, దర్శనం టికెట్లు, తదితర టికెట్ల ద్వారా రు.27లక్షల 91వేల 779లు లభించినట్లు ఇఓ కెవిస్ రామారావు వెల్లడించారు.





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎస్.సవిత

# రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టడమే ముఖ్యమంత్రి లక్ష్యం

## - కేంద్రం సహకారంతో చేనేత అభివృద్ధి :మంత్రి సవిత

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. శుక్రవారం స్వర్ణంధ్ర -2047 జిల్లా విజన్ ప్లాన్ పుట్టపర్తి జిల్లా స్థాయి సమావేశంను పుట్టపర్తిలోని సాయిఅరామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సవితతో పాటు పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్, సిపిఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాబోయే 5 యేళ్ళలో రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టాలని, ఇందుకు జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. సిఎం ఆలోచనలకు తగ్గట్టు అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సిన అవసరం ఉందని, అన్నిశాఖల అధికారులు నియోజకవర్గాల వారీగా తమ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో ఎటువంటి అభివృద్ధి చేపట్టాలో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయం, హార్టికల్చర్, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని, అభివృద్ధికి కావాల్సిన వనరులను సద్వినియోగం చేసుకుంటే జిల్లాను అభివృద్ధి బాటపట్టించవచ్చన్నారు. జిల్లా అభివృద్ధి సమావేశానికి హాజరైన ఎంపి, ఎమ్మెల్యేలు ఎన్నో విలువైన సలహాలు అందించారని, వాటిని నమోదు చేసుకున్నామని, అందరూ బాధ్యతతో క్షేత్రస్థాయిలో నియోజకవర్గాల వారీగా యాక్షన్‌ప్లాన్ రూపొందించాలన్నారు. అలాగే చేనేత కార్మికులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు చిత్తశుద్ధితో ఉన్నారని, గతంలో మాదిరిగా నూలుపై సబ్సిడీని పునరుద్ధరించాలని నిర్ణయించారన్నారు. చేనేతపై జిఎస్‌టి మినహాయింపు కొరకు త్వరలోని ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయిన రాష్ట్ర ప్రభుత్వమే జిఎస్‌టి భారం మోసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చేనేతలకు మరింత ఆర్థిక దన్నుగా ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టు నూతన డిజైన్‌లపై, కళంకారి వినియోగం, ప్రకృతి సంబంధరంగుల వినియోగం వంటివాటిపై శిక్షణ ఇవ్వనున్నామని, చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని, త్వరలో క్రయ, విక్రేతల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఖాదీ బోర్డు ద్వారా రుణ సదుపాయంకల్పిస్తామని, త్వరలోనే నియోజకవర్గంలో ఖాదీ బోర్డు రుణాల సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహస్తామన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. కొత్త టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకొని స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 ప్రణాళికలు రూపొందించాలని, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై తాను కూడా కొన్ని ప్రణాళికలు పంపనున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో కూడా ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిపరచడం జరిగటిందని, ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ 2047 తీసుకురావడం జరిగిందని, అందుకు తగ్గట్టు జిల్లాను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు ఒక్కరూ కృషి చేయాలన్నారు.



# జగన్ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం

## - కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీకి జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు, శ్రీవారి లడ్డూ కల్తీ అంశంపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పందించారు. లడ్డూ కల్తీపై విచారణకు సుప్రీంకోర్టు ఐదుగురితో కమిటీ వేసింది. ఈ వివాదంపై వాస్తవాలు బయటపెట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. జగన్ హయాంలో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయి. రథం తగులబెట్టినా రాముడి విగ్రహం తల తొలగించినా చర్యలులేవు. తిరుమలలోని నిబంధనలను జగనే తుంగలో తొక్కారు. దంపతులే స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. జగన్ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం అని కేంద్రమంత్రి తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న ఆరోపణల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిలో సీబీఐ నుంచి ఇద్దరు ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏ ఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది.

స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపింది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను స్వాగతిస్తున్నా మన్నారు.

# మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు అశోక్ గజపతికి ఆహ్వానం

## - ముఖ్య అతిధిగా హాజరుకానున్న సిఎం చంద్రబాబు



మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు శ్రీ అశోక్ గజపతికి ఆహ్వానం అందిస్తున్న గజల్ శ్రీనివాస్

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మహారాజా డా.పివిజి రాజు శతజయంతి ఉత్సవ సభకు శ్రీ అశోక్ గణపతిరాజుకు ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, ప్రముఖ గాయకులు డా! గజల్ శ్రీనివాస్‌లు స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ విషయాన్ని డాక్టర్ గజల్ శ్రీనివాస్ మీడియాకు తెలియచేసారు. ఇటీవల విజయనగరం లో పి.అశోక్ గజపతి రాజు స్వగృహంలో కలిసి అక్టోబరు చివరి వారంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుప తలపెట్టిన డా.పూసపాటి విజయరామ గజపతి రాజు శత జయంతి సభకు విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. డా.పివిజి రాజు మనసున్న మహారాజని, దాతృత్వానికి ప్రతీక గా తెలుగు ప్రజల మనస్సులలో చిర స్థాయిగా నిలిచిన మహనీయుని శత జయంతి సభ గుంటూరులో ఘనంగా జరపడానికి కృషి చేస్తున్నామని పి.అశోక్ గజపతి రాజుకి తెలిపారు. డా.పివిజి రాజు శతజయంతి సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆహ్వానించామని వారు సామకూలంగా స్పందించారని అశోక గజపతి రాజుకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థలను విస్వార్థంగా కృషి చేస్తున్న మహనీయులను పౌర సంస్థల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని ఉత్సవ సంచాలకులు శ్రీ బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి సహ సంచాలకులు శ్రీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిలు తెలిపారు.

# సంప్రదాయంగా 2025 క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబర్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రతిమలతో అత్యంత కమనీయంగా ముద్రించిన 2025 వ సంవత్సరం టిటిడికాల్యండర్లు,డైరీలను సిఎం చంద్రబాబునాయుడు దంపతులు ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం మూలవిరాట్టును శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం సాంప్రదాయంగా 12పేజీల పెద్దక్యాలండర్ ,పెద్దడైరీ, చిన్నడైరీ, టేబుల్‌టాప్‌క్యాలండర్, శ్రీవారి పెద్దక్యాలండర్, పద్మావతివేంకటేశ్వర స్వామివారి క్యాలెండర్, పద్మావతి అమ్మవారి క్యాలండర్‌లను చంద్రబాబు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలు , టిటిడి ఇఒ జె.శ్యామలరావు , అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,

ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, వివిఎస్ఒ ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.కాగా తిరుమల, తిరుపతిలో నేటి నుండి క్యాలండర్లు అందుబాటులోఉంటాయి.

# విజయ్‌పాల్ పిటిషన్ దర్యాప్తుకు సహకరించాల్సిందే సుప్రీం ఆదేశం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ పోలీసు అధికారి విజయ్‌పాల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. రఘురామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ వ్యవహారంలో విజయ్‌పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ప్రతివాదులకు జస్టిస్ విక్రమ్‌నాథ్ జస్టిస్ ప్రసన్న బి వరాలే ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణ వరకు విజయ్‌పాల్ పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని ధర్మాసనం ఆదేశించింది. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిందేనని చెప్పింది. విజయ్‌పాల్ తరపున సీనియర్ లాయర్లు అభిషేక్ మను సింఘ్వీ సిద్దార్థ దవే హాజరుతో ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇద్దరు సీనియర్లు సరిపోతారా అని వ్యాఖ్యానించింది.

# హైదరాబాద్- విజయవాడ రోడ్డులోని టోల్‌ప్లాజాలు నూతన ఏజన్సీలకు అప్పగింత

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టు మూడు సంస్థలకు అప్పగించింది. జిఎంఆర్ సంస్థకు 2025 వరకు ఈ రహదారిపై ఉన్న మూడు టోల్ ప్లాజాలో వాహనాల నుంచి టోల్‌వసూలు చేసుకొనే కాంట్రాక్టు ఉన్నప్పటికి వారు తప్పుకోవడంతో మూడు ఏజన్సీలకు ఈ బాధ్యత తొలుత తాత్కాలికంగా ఇచ్చారు. ఈ జాతీయ రహదారిపై

జిఎంఆర్ సంస్థకు టోల్ వసూలుచేసే కాంట్రాక్టు బాధ్యతన 2012లో పొందింది. ఒక సంవత్సరం ముందుగానే ఆ సంస్థ ఆ బాధ్యతలనుంచి నిష్క్రమించింది.దీనితో ఎన్‌హెచ్ఏఐ జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలల పాటు టోల్ వసూలు చేసే కాంట్రాక్టు తాత్కాలికంగా రెండు ఏజన్సీలకు ఎన్‌హెచ్ఏ అప్పగించింది. పంతంగి,కొర్లపహాడ్ వద్ద స్కైలాబ్ ఇన్‌ఫ్రా, చిల్లకల్లు వద్ద కోరల్ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేసే బాధ్యతను చూసుకొంది.

నేషనల్‌హైవే అధికారులు ఏడాది టోల్ ప్లాజా నిర్వహణ కాంట్రాక్టును మూడు సంస్థలకు అప్పగించారు.

ఇండియా మార్ట్‌కు పంతంగి టోల్ ప్లాజా కొర్లపహాడ్ ఈగల్ ఇన్‌ఫ్రాసంస్థకు, అప్కోరోడ్‌సర్వీస్

కంపెనీకి చిల్లకల్లు టోల్‌ప్లాజాలో టోల్ వసూలు చేసుకోవడానికి కాంట్రాక్టుఇచ్చింది. కొత్తసంస్థలు వచ్చే ఐదురోజుల్లో టోల్ ప్లాజా వసూలు బాధ్యతలు స్వీకరించనున్నాయి.

# స్విగ్గీని బాయ్‌కాట్ చేయాలని ఏపి హోటల్స్ యాజమాన్యం నిర్ణయం

**విజయవాడ అక్టోబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్విగ్గీని బహిష్కరించాలని హోటళ్ల యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. నగదు చెల్లింపులు చేయకుండా ఇబ్బందిపెడుతున్న స్విగ్గీపై హోటల్ రెస్టరెంట్ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. స్విగ్గీకి 14 నుంచి అమ్మకాలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. స్విగ్గీ జొమాటో వల్ల హోటళ్లు రెస్టరంట్లకు నష్టం జరుగుతోంది. ఈ రెండు సంస్థల యాజమాన్యాలతో గతంలో చర్చలు జరిపాం.

# తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నాం: టిటిడి మాజీ చైర్మన్, వైవి సుబ్బారెడ్డి



**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు టీటీడీ మాజీ చైర్మన్,రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు.ఈ తీర్పుపై శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో ఈ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్ధానం నుంచి వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందనే ఆశాభావంతో తామున్నట్లు తెలిపారు.ఇదే సమయంలో సీబీఐ విచారణతో న్యాయం జరుగుతుందనే నమ్మకంతో ఉన్నానన్నారు.టీటీడీ లడ్డూ విషయంల గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.అవకతవకలు జరిగితే ఇప్పటి ప్రభుత్వంలోనేనన్నారు.రాజకీయ వ్యాఖ్యానాలను చేయవద్దని సుప్రీం కోర్టు చెప్పింది. చంద్రబాబు వ్యాఖ్యల కారణంగా కోట్లాది మంది భక్తుల మనోభావాల దెబ్బతిన్నాయన్నారు.సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో నిజాలు బయటపెట్టేలా విచారణ జరిపించాలని పిటిషన్ వేయడం జరిగిందన్నారు.ఆరోపణలు నిజమైతే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని చెప్పామన్నారు.తన హయంలో ఏఆర్ కంపెనీ నుంచి ఎప్పుడు నెయ్యి సరఫరా జరగలేదన్నారు.ఎన్నికల సమయంలో టెండర్ ఆమోదించారు.కల్తీ జరిగితే ఎలాంటి పదార్ధాలు కలిసాయి అన్నది కుడా తెలుస్తోందన్నారు.రాష్ట్రకట ప్రభుత్వం తమ నింద వేసింది.తరువాత చేసింది అసత్య ఆరోపణనని గుర్తించినా ప్రభుత్వం నిందను నిజం చేయాలనే దిశలో తిప్పలు పడుతుందన్నారు. వీలైనంత త్వరగా న్యాయం జరుగుతుందనే విశ్వాసం తమదన్నారు.

# నకిలీ డాక్యుమెంట్ల తయారీతో స్థలాలు ఆక్రమించే ముఠా అరెస్టు

## బిఆర్ఎస్ మహిళా నేత కుత్బుల్లాపూర్ పద్మక్కసహా ఆరుగురి రిమాండ్

## మూడు పోలీస్‌కమిషనరేట్ల పరిధిలో ఆరు కేసుల నమోదు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఖాళీగా వున్న ప్రైవేటు స్థలాలకు నకిలీ డాక్యుమెంట్లను తయారు చేయటమేకాక నిజమైన స్థల యజమానులను నయాన, భయాన బెదిరించి అందినకాడికి దండు కుంటున్న ముఠా ఆగడాలకు జీడిమెట్ల పోలీసులు చెక్ పెట్టారు. బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్ కుమార్ గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క స్థానికంగా టిఆర్ఎస్ పార్టీలో నాయకురాలు. సుభాష్‌నగర్‌లోని ఓ ఖాళీస్థలంపై కన్నేసింది. నగరంలో నకిలీ డాక్యుమెంట్లను తయారీచేసే ముఠా నాయకుడు కరుణాకర్‌ను కలిసింది. సుభాష్‌నగర్‌లోని ప్లాట్‌నెంబరు 147 లో గల 200 గజాల ఖాళీస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి పద్మజారెడ్డి తన సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుతో ఈ డాక్యుమెంట్లను 2023 ఫిబ్రవరి22న తయారు చేయించుకుంది. ఈ డాక్యుమెంట్ల తయారీకి రు.లు.3లక్షల యాభైవేల రూపాయల వ్యయం ఒప్పందం కుదుర్చుకుంది. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ డాక్యుమెంట్‌లకు సంబంధించిన సిసి కాపీలను పద్మజారెడ్డి పొంది సదరు సిసి కాపీలను కరుణాకర్ ముఠాకు అందజేసింది. ఈ ముఠా సిసి కాపీలకు నకిలీ డాక్యుమెంట్ల నమూనాలను నకిలీవి వినియోగించి ఒరిజినల్ డాక్యుమెంట్లుగా తయారు చేశారు. దీనితో సదరుప్లాటుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమల కుమారి పేరుపైకి మార్చబడ్డాయి. సదరు స్థలయజమాని లెండ్యాల సురేశ్ తనస్థలం కబ్జాకు గురయినట్లు గుర్తించి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు.

పాతనగరంలోని ఉప్పుగుడకు చెందిన లెండ్యాల సురేశ్ తనవద్ద ఉన్న అసలైన డాక్యుమెంట్లను పోలీసులను అప్పగించాడు .జీడిమెట్ల పోలీసులు విచారించగా పద్మజారెడ్డి ఆలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క లాడ్ మాఫియా ముఠాకు చెందిన కరుణాకర్ తన అనుచరులతో ఈ తతంగం నిర్వహించినట్లు పోలీసులు నిర్ధారించారు. నకిలీ డాక్యుమెంట్ల సృష్టిలో భాగస్వాములైన కరణాకర్ అనుచరులు గగనం నరేంద్ర, గట్టురవిశంకర్, మేకుల హరీష్‌లు ఈ ప్లాటుకు నకిలీ డాక్యుమెట్ల సృష్టించడంతో భాగమని తేలింది.జీడిమెట్ల పోలీసులు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించే ముఠాను అరెస్టుచేయడంతో మరికొన్ని ఆర్థిక నేరాలు జరగకుండా నిలువరించినట్లు బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు.ఈ నకిలీ డాక్యుమెంట్ల ముఠా ఇప్పటికే జుబ్లీహిల్స్‌లో 1000 గజాల స్థలానికి, హాయత్‌నగర్‌లో 274 గజాల స్థలానికి, మైజాగ్ నగరంలో ఒకస్థలానికి నకిలీ డాక్యుమెంట్లను ఇప్పటికే సృష్టించి అమ్మేందుకు సిద్ధంగా ఉన్నట్లు బలానగర్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి విచారణ నిర్వహించి జీడిమెట్ల సుభాష్‌నగర్‌కు చెందిన నాగిరెడ్డి కోమలికుమారి(49), కుత్బుల్లాపూర్‌కు చెందిన పద్మజ (32), పెద్ద అంబర్‌పేట్ కళానగర్‌కు చెందిన గగనం నరేంద్ర అలియాస్ నందు, గుంటూర్ కొరటిపాడుకు చెందిన వరం రవిశంకర్(38), గుంటూరు కరటిపాడుకు చెందిన మేకల హరీష్(38), హయత్‌నగర్‌కు చెందిన రాపాక కరుణాకర్(34)ను దోషులుగా భావించి వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు . ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగుకుండా కేసును ఛేధించిన జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తోపాటు ఆయన బృందాన్నిడిసిపి కె.సురేశ్‌కుమార్ అభినందించారు.



నకిలీ డాకుమెంట్ల తయారీ ముఠా వివరాలను మీడియాకు వివరిస్తున్న బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ కె.సురేశ్‌కుమార్, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ తదితరులు

# కివు సరస్సులో పడవ బోల్తా

## 78 మంది మృతి

**బ్రెజ్జావిల్లీ, అక్టోబరు 4:** కాంగోలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా పట్టణం నుంచి గోమా పట్టణానికి 278మంది ప్రయాణీకులతో బయలుదేరిన పడవ ఓవర్‌లోడ్‌కారణంగా గోమా తీరానికి కేవలం 100 మీటర్ల దూరంలో బోల్తాపడింది. కివూ సరస్సులో జరిగిన ఈప్రమాదంలో 78 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 200 మందిని రెస్క్యూబృందాలు తీరానికి తీసుకురవచానచయి. ఈ పడవ ప్రమాదంలో మొత్తం 78 మంది అక్కడే చనిపోయినట్లు కాంగోప్రభుత్వంన ప్రకటించింది. మిగిలిన వారిలో కొందరు ఈదుకుంటూఒడ్డుకురాగా కొందరిని రక్షణదళాలు కాపాడినట్లు దక్షిణ కివూ ప్రావిన్స్ గవర్నర్ జీన్ జాక్వెస్ పురుషి తెలిపారు. అయితేమరణాలకు సంబంధించి ఖచ్చితమైన సంఖ్య తెలవడానికి మరో రెండురోజులు పడుతుందన్నారు. ఎందుకంటే రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని గల్లంతయిన 78 మందిలో అందరి మృతదేహాలు లభించలేదని అన్నారు. కాంగో ప్రభుత్వ బలగాలకు ఎం23 తిరుగుబాటుదారులకు మధ్య గడచిన మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధం కారణంగా పలు రోడ్డుమార్గాలను మూసివేసారు. గోమాకు చేరుకోడానికి చాలా మంది పడవల్లోనే వెళుతున్నారు. దీనితో క్రిక్కిరిసిన జనంతో పడవలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ ప్రమాదం జరిగింది.





# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**నిజాంపట్నం, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గ్రామంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెదెపా నాయకుడు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక రజకపేటలో



ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనతో మాట్లాడుతూ పేటలో నూతన విద్యుత్ స్థంభాలు వేయాలని, వర్షపునీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని, విపరీతంగా పెరిగిన పిచ్చిచెట్లు తొలగించాలని కోరారు. స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడారు. సమస్యలు త్వరలో పరిష్కారం చేయిస్తానన్నారు. అనంతరం శివయ్య మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయన వెంట తెదెపా నాయకుడు ఖాదర్‌బాబు తదితరులున్నారు

# చిలకలూరిపేట డిపోలో నూతన బస్సులను ప్రారంభించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,అక్టోబర్4,ప్రభాతవార్త:** వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి చెడగొట్టిన ప్రజారవాణా వ్యవస్థను ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్‌న్యూగా మారుస్తున్నారని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీకి కొత్త బస్‌లతో కళకళలాడేలా ముఖ్యమంత్రి చేస్తున్నారని అన్నారు. చిలకలూరిపేట డిపో పరిధిలో4 కొత్త బస్సులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో రెండు ఇంద్ర, రెండు పల్లెవెలుగు బస్‌లు నేటినుంచి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ప్రత్తిపాటి బస్‌లో కొంతదూరం ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎక్కువ కాలం తిరిగి సమయం ముగిసిన బస్‌లను తొలగించి అధునాతన వాటిని ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలు కాలుష్యం, అనారోగ్యాల బారిన పడకుండా చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అందుకోసమే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ద్వారా కొన్ని బస్‌లు అద్దె ప్రాతిపదికన ప్రవేశపెడుతున్నారని అవికూడా బ్రాండ్ న్యూగా ఉండేవి చూస్తున్నారన్నారు. దీనిలో భాగంగా బిఎస్-6బస్‌లను



ఒక్కొక్కటి కోటిరూపాయలు విలువచేసే రెండు ఇంద్రబస్‌లను చిలకలూరిపేట డిపోలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. గతంలో రెండు బస్‌లను ప్రారంభించామని, నేడు మరో రెండు పల్లెవెలుగు బస్‌లను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినాక చిలకలూరిపేట డిపోలో 6 నూతన బస్‌లను ప్రారంభించడం జరిగిందని ప్రత్తిపాటి వివరించారు. ఇంకా మరికొన్ని బస్‌లు కూడా చిలకలూరిపేట డిపోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా, కాలుష్యం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది కొత్త బస్‌లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. వీటి సాయంతో నిర్దేశిత గమ్యస్థానాలకు సమయానికి ప్రయాణికులను సురక్షితంగా చేర్చేందుకు ఆర్టీసికి వీలు చిక్కుతుందని అన్నారు. సురక్షిత ప్రయాణం అంటే ఆర్టీసి అని రాష్ట్ర ప్రజలంతా భావిస్తున్నారని, దీనిని సద్వినియోగం ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆర్టీసిని పూర్తిగా నిర్వీర్యమైందని, ఆర్టీసిని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# మాక్స్‌యాక్ట్ చేపలుపట్టే యానాదులకు, మత్స్యకారులకు వరం

**నిజాంపట్నం, అక్టోబరు 4, ప్రభాతవార్త:** చెరువులలో, నదుల్లో, కాలవల్లో చేపలవేట చేసే యానాదులకు, మత్స్యకారులకు మాక్స్ యాక్ట్ ఒక వరమని మత్స్యశాఖ ఎడి సైదా నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కళ్ళిఫలంలో యానాదులకు , మత్స్ యకారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు ఏర్పాటు చేసుకుంటే చేపల వ్యాపారం కోసం



ద్విచక్రవాహనాలు, వలలు అందిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు వారి జీవన విధానం మెరుగుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# గాయత్రీదేవిగా భక్తులకు దర్శమిచ్చిన అమ్మవారు

**యడ్లపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. సకలదేవతల స్వరూపం గాయత్రీదేవి, అన్ని మంత్రాలకు మూలశక్తి అమాత, ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో శంఖం, చక్రం, గద అంకుశం ధరించి అమ్మవారు దర్శనమిస్తుంది. ఈమెను ధ్యానిస్తే అనంత మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలు శాంతిస్తాయి. బ్రహ్మజ్ఞానం కలుగుతుంది. గాయత్రీ ఉపాసనవల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. గాయత్రీ మంత్రజపం చతుర్వేదం పారాయణ ఫలితాన్ని ఇస్తుందని పండితులు తెలుపుతున్నారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# సిఎం చంద్రబాబు చెత్త పన్ను రద్దు చేయడంపై హర్షం : కొమ్మాలపాటి

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో చెత్త పన్నును రద్దు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు టిడిపి జిల్లా



అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. చెత్తపన్ను రద్దు అమలుపై వారు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పారిశుద్ధ్యాన్ని ఏ మాత్రం పట్టించు కోకుండా, ఇళ్ల నుండి ఎటువంటి చెత్త సేకరణ చేయకుండా చెత్తపన్ను భారం మోపారని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం విధించిన చెత్తపన్నును రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం ఊరట కల్పించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పురపాలక సంస్థలలో నెలకు కోట్ల మేర చెత్తపన్ను భారం ప్రజలకు మిగిలిందన్నారు. చెత్తపన్నుపై ప్రజలు గతంలో తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసి స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు, ప్రజలు చెత్తపన్నుపై వ్యతిరేకత వ్యక్తం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పన్ను కట్టకపోతే మున్సిపల్ అధికారులు, సిబ్బంది బెదిరింపులకు దిగేవారని గుర్తు చేశారు. అంతేకాకుండా ఇళ్ళ నుండి, షాపుల నుండి వ్యర్థాలను తీసుకువెళ్ళలేదన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది బలవంతపు వసూళ్ళకు పాల్పడ్డారని తెలిపారు. వైకాపా ప్రభుత్వ పతనానికి చెత్తపన్ను అమలు కారణమని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

# ఇసుక కొరత లేకుండా పటిష్టమైన విధానం అమలు చేయాలి

## - కార్మిక సంఘ నాయకులు డిమాండ్

**తెనాలి, అక్టోబరు 4 (ప్రభాతవార్త) :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిర్మాణ రంగానికి అత్యంత ప్రధానమైన ఇసుకను అందుబాటులో ఉంచాలని కోరుతూ సిపిఎం తెనాలి కమిటీ ఆధ్వర్యంలో కోసం పార్లమెంట్ చేసిన చట్టాన్ని అమలు చేయాలని, కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్దరించాలని కోరారు. తాపీ వర్కర్స్ యూనియన్ తెనాలి డివిజన్ కమిటీ కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుక



గురువారం పట్టణంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీచౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుని సమస్యలపై సబ్ కలెక్టర్ సంజనా సింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం తెనాలి కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ నిర్మాణ పనులకు ఇసుక కీలకమని, ఇసుక నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా నిర్మాణ రంగంపై ఆధారపడిన 13 రకాల కార్మికులకు పని లభిస్తుందని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల అందుబాటులో లేనందున కార్మికులకు పనులు లేక అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇసుక మాఫియాను అరికట్టి ప్రజలకు నిరంతరం ఇసుక అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ పకీర్ అహ్మద్, భూపతి కృష్ణయ్య, ఆనం దుర్గారావు, రెడ్డి సాయికుమార, ఏసోబు, టి.అబ్రహం, వెంకట్, అంకమ్మ, దాసు, ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.రాజ్యలక్ష్మి, ఈశ్వరి, ఏసు, పాదం తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్‌ఎంఈ ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

- -ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- -నిరుద్యోగ యువతకు ఎంఎస్‌ఎంఈ తోడ్పాటు
- -సీఎం దార్శనికత,పవన్ నిజాయితీ రాష్ట్రాభివృద్ధికి దోహదం
- -ప్రాయశ్చిత్తం అంటే అవగాహ లేని వైసీపీ నాయకులు
- -ఎంఎస్‌ఎంఈ అభివృద్ధ సంస్థ చైర్మన్‌గా తమ్మిరెడ్డి శివశంకర్ బాధ్యతల స్వీకరణ

**గుంటూరు,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు అన్నారు.శుక్రవారం ఎంఎస్‌ఎంఈ ప్రధాన కార్యాలయంలో ఎంఎస్‌ఎంఈ డిసి చైర్మన్‌గా శివశంకరరావు పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు



కల్పిస్తామని ఆశజూపి వారిని దారుణంగా మోసగించిందన్నారు.ఎంఎస్‌ఎంఈ ద్వారా యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్దంచేస్తామన్నారు. ఉద్యోగాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలనే భావన నుండి నిరుద్యోగ యువత ఎంఎస్‌ఎంఈ ద్వారా అందించే ప్రోత్సాహకాలు అందిపుచ్చుకొని స్థిరపడాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందన్నారు.అందులో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తుందని స్పష్టంచేశారు. ఎంఎస్‌ఎంఈ పై తనకు సమగ్ర అవగాహన ఉందన్నారు.దేశంలో 7వ స్థానంలోఉన్న ఏపి ఎంఎస్‌ఎంఈని అత్యున్నత స్థానానికి తీసుకెళ్ళేం దుకు తనవంతు కృషిచేస్తానన్నారు.తనపై ఎంతో నమ్మకముంచి కీలకమైన ఎంఎస్‌ఎంఈ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సీఎం చంద్రబాబు నాయుడుకి,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఈ సర్ప్ శాఖ కొండపల్లి శ్రీనివాస్,ఎంపి కొలిశెట్టి అప్పలనాయుడు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్,జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,జనసేన నేతలు అజయ్ వర్మ ఠాకూర్,రావుల రాజేంద్ర ప్రసాద్,కొప్పురావూరి అమరలింగయ్య, దళవాయి భార్గవ్ తదితరులు శివశంకర్‌కు శుభా కాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఏపి ఎంఎస్‌ఎంఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.సుదర్శన్‌బాబు,ఏ.ఓరంగారావు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**-ప్రాయశ్చిత్తం అంటే కనీస అవగాహన లేని వైసిపి నాయకులు**

బూతులు మాట్లాడే వైసీపీ నాయకులకు ప్రాయశ్చిత్తం అంటే ఏమిటో తెలియదు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షపై విమర్శలు తగదు,ఎన్నికల్లో వైసీపీ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పినా వారికి బుద్ధి రాలేదు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని మల్లమ్మసెంటర్‌లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. దసరా నవరాత్రి ఏర్పాట్లు వైభవంగా చేసిన దేవస్థానం ఛైర్మన్ కొత్తమాసు మెహర్‌ను, ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు అభినందించారు. రెండవ రోజు అమ్మవారు మహేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు తెలిపారు. అదే విధంగా కుంకుమ పూజలకు పెద్ద ఎత్తున మహిళా భక్తులు హాజరు కావడం జరిగిందన్నారు. రద్దీగా ఉండే మల్లమ్మసెంటర్‌లో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లను చేసిందన్నారు. పోలీస్‌శాఖకు సహకారం



అందించాలని, ఎక్కడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కన్యకా పరమేశ్వరి అమ్మవారి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆకాంక్షించారు. తొలుత కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి


**పెదకాకాని, అక్టోబర్4,ప్రభాతవార్త:** పెదకాకాని తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని,ఇసుక విషయంలోఅవినీతిని అరికట్టి,అందరికి అందుబాటులోకి తేవాలని గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శిసభ్యులు వై.నేతాజీ ప్రభుత్వాన్ని కోరారు.ముందుగా పెదకాకాని తాసిల్ధార్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.ధర్నా కార్యక్రమంలోముఖ్యఅతిధిగా పాల్గొని వై.నేతాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 30లక్షల మంది భవననిర్మాణం కార్మికుల కుటుంబాలకు ఇసుక కొరత వలన జీవనం అస్తవ్యస్తమైందని పనులు లేక ఇసుక అధికధర వల్ల అనేక నిర్మాణాలుఆగిపోయి గత ఐదు సంవత్సరాలుగా అనేక మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి భవననిర్మాణకార్మికులకు ఇచ్చిన వాగ్ధానాన్ని



వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో కె.సత్యనారాయణ,ఉల్లంగులశివయ్య, నాగేశ్వరావు,రామకృష్ణ,రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి,హనుమకుమారి,ఏసుపాదం,ఎస్.సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల తనిఖీ

**కారంపూడి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది ఎప్పటికప్పుడు



అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని మండల ప్రత్యేకాధికారి బూసిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మిరియాల సచివాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కారంపూడిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యసిబ్బంది పనితీరును, పీహెచ్‌సీ వైద్యాధికారి రమ్యను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించాలని, రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల్లో వైద్యశాలకు వచ్చే రోగుల జాబితాను ఎప్పటికప్పుడు పొందుపర్చాలని వైద్యాధికారికి సూచించారు. కార్యక్రమంలో ఏఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# నూతన ఎంపిడిఓగా రమణ

**భట్టిప్రోలు(నిజాంపట్నం), అక్టోబరు 4, ప్రభాతవార్త:** మండల నూతన ఎంపిడిఓగా ఎస్‌వి రమణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా విస్సనపేట నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న గుమ్మా చంద్రశేఖర్ పొన్నూరుకు బదిలీపై వెళ్ళటంతో ఆమె ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.



# అసంపూర్తిగా రూ.3.49కోట్ల రోడ్డు నిర్మాణ పనులు

**చెరుకుపల్లి, అక్టోబరు 4, ప్రభాతవార్త :** కోట్లరూపాయలునిధులు మంజూరు చేసిసంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పట్టుమని 10 గజాలరోడ్ కూడా నిర్మించకపోవటం పట్ల మండలంలోని మూడు గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గోవాడ శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవాలయం ప్రధాన రహదారి నుంచి కావూరు డొంకరోడ్, ఆరుంబాక నెల్లెమ్మ గుడివద్ద నుంచి చెరుకుపల్లి కొత్తపేట , కస్తూరివారిపేట , హిందూ స్మశానవాటిక, చెన్నకేశవస్వామి నగర్ మీదుగా చెరుకుపల్లి ఆర్అండ్‌బి ప్రధాన రహదారిని కలుపుతూ రహదారి నిర్మాణానికి రూ.3.49కోట్లు మంజూరయ్యాయి.



2014లో తెదెపా అధికారంలోకి వచ్చాక ప్రతిపాదన మేరకు 2019 తర్వాత నిధులు మంజూరైన్నప్పటికీ గత ప్రభుత్వం 5 సంవత్సరాల పరిపాలనలో కాలంవెళ్లదీసిందేకాని రోడ్ నిర్మాణం పూర్తి చేయలేకపోయింది. 3 గ్రామాలకేకాకుండా మండలానికే ప్రయోజనకరమైన రీతిలో ఈ రోడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా గతంలో తెదెపా ప్రభుత్వం మంజూరు చేయించింది. అయితే 2024 ఏప్రిల్ నెల ఎన్నికల సమయంలో టెండర్ కోట్ చేసి కాంట్రాక్టర్ హడావుడిగా పనులు మొదలు పెట్టారు. కానీ నేటికీ పది గజాల దూరం కూడా ఎటువంటి రోడ్ నిర్మాణం పూర్తి చేయకపోవటంతో ఇప్పటికే ఈ నిధులు మరుగున పడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకుని రోడ్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయించాలని నిధులు నిరుపయోగం కాకముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కావూరు,ఆరుంబాక, చెరుకుపల్లి గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# జాతీయ బాలల పార్లమెంట్‌కు దుర్గి సెక్రెట్‌హార్ట్ విద్యార్థి

**దుర్గి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** జాతీయ బాలల పార్లమెంట్‌కు దుర్గి సెక్రెట్‌హార్ట్ స్కూల్ విద్యార్థి పల్లె సిరిలతారెడ్డి ఎన్నికయ్యారు. జనవికాస్ సొసైటీలో భాగమైన సమ్మాన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు జరిగిన జాతీయ బాలల పార్లమెంట్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 100 మంది బాలబాలికలు, 30 మంది కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. సమావేశంలో బాలల హక్కులు, వారి ఎదుర్కొంటున్న సమస్యలు,



వాటి పరిష్కారంపై చర్చ జరిగింది. న్యూస్ లెటరు తయారీలో శిక్షణ ఇచ్చారు. జె.యం.జె -యస్‌యస్‌యస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నగా ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో పల్లె సిరిలతారెడ్డి హోం మినిస్టర్‌గా, బి.మహేష్ సీనియర్ సిటిజన్ మినిస్టర్‌గా ఎన్నికయా ్యరు. సమ్మాన్ డైరెక్టర్ ఫాదర్ సైమన్ జేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గోపాల్‌నగర్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ పంకజ్ శ్రీవత్సవ ముఖ ్య అతిథి పాల్గొన్నారు. తమ పాఠశాల నుంచి ఎన్నికైన సిరిలతారెడ్డిని పాఠశాల హెచ్.యం, ఉపాధ్యాయులు అభినందించారు.

# నూతన ఎంపీడీఓను కలిసిన తెదేపా నాయకులు

**రెంటచింతల, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మండల నూతన ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సరోజినీదేవిని శుక్రవారం రెంటచింతల మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన



అధికారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షులు చప్పరపు అబ్బిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మండల పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ అందరినీ సమన్వయం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోడపాటి రామకృష్ణ, ప్రభురాజు, రవికిరణ్‌రెడ్డి, శౌరెడ్డి, రాజ్‌కుమార్, లింగయ్య, రెంటచింతల పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఈసి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** జాతీయ ఫెస్ట్‌లో ఎన్ఈసి కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు అభినందించారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జాతీయస్థాయిలో కళ్ళం హరినాథ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గుంటూరులో నిర్వహించిన సంకల్ప టెక్ ఫెస్ట్‌లో ఎన్ఈసి విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. నాల్గవ సంవత్సరం చదువుతున్న తమ విద్యార్థులు రామారావు, రామాంజనేయులు ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో మొదటి బహుమతిని సాధించారన్నారు. వేణుగోపాల్, మోహన్‌లు టెక్నికల్ క్విజ్‌లో రెండవ బహుమతిని గెలుపొందడం జరిగిందన్నారు. తమ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో పాల్గొని బహుమతులను సాధించడం సంతోషంగా ఉందన్నారు. చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేందుకు అవసరమైన శిక్షణ కళాశాలలో అందిస్తున్నామన్నారు. పరిశ్రమలపై అవగాహన కల్పించి వారిలో ఉన్న విశ్లేషణ సామర్థ్యాలను పెంచుతున్నామన్నారు. నూతన సాంకేతికత, సామాజిక స్పృహ విద్యార్థులలో ఉండటం వలనే ఇటువంటి పోటీలలో విజేతలుగా నిలుస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని ఈ సందర్భంగా ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌లు తెలియజేశారు.

05-10pg10fGORS.qxd:05-10pg10fGORS.qxd 01/01/01 9:44 AM Page 1



# టీమిండియాలోకి డేంజరస్ బౌలర్!



## 6న టి20 సిరీస్‌కు టీమ్ సిద్ధం

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ మధ్య మూడు మాచ్‌ల టి20 సిరీస్‌కు సర్వం సిద్ధమైంది. ఈ నెల 6వ తేదీ నుండి ఈ సిరీస్ మొదలు కానుంది. మొదటి టీ20 మ్యాచ్ ఈ నెల 6వ తేదీన గ్వాలియర్ వేదికగా జరగనుంది. రెండో టి20 9వ తేదీన ఢిల్లీ వేదికగా, మూడో టి20 12న హైదరాబాద్ వేదికగా జరగనున్నాయి. రెండు మ్యాచ్‌ల టెస్టులో బంగ్లాదేశ్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్ జట్టు 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక గ్వాలియర్‌లో ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం ఇప్పటకే టీమిండియా జట్టును ప్రకటించగా, ఈ సారి కొందరు కొత్త ముఖాలను కూడా చేర్చారు. ఈ సిరీస్ కోసం ఇప్పటికే సీనియర్లకు భారత్ సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు. యువ జట్టును ఎంపిక చేశారు.

ఈ టీమ్‌కు సూర్యకుమార్ నాయకత్వం వహిస్తు న్నాడు. ఇందులో ఫాస్ట్ బౌలర్ మయాంక యాదవ్ పేరు కూడా ఉంది. మయాంక్ యాదవ్ తన వేగం, ఖచ్చితమైన లైన్ అండ్ లెన్త్ కోసం ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024తో వెలుగులోకి వచ్చాడు. మయాంక్ తొలిసారిగా జాతీయ స్థాయికి చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే ఈ సిరీస్‌లో అరంగేట్రం చేసే అవకాశం వస్తుందా లేదా అనే విషయం ఏమీ చెప్పలేకుండా ఉంది. ఈ జట్టులో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్య, రియాన్ పరాగ్, శివమ్ దూబే, రింకూ సింగ్, రవి బిష్ణయ్, వాషింగ్టన్ సుందర్, మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్, జితేశ్ శర్మ, నితీస్‌రెడ్డి, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు. కాగా యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్‌కు విశ్రాంతి నిచ్చిన నేపథ్యంలో అభిషేక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే వీలుంది. వన్ డౌన్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆ తర్వాత రియాన్ పరాగ్, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ వరుసగా క్రీజు లోకి వచ్చే అవకాశం ఉంది. పేస్ ఆల్ రౌండర్లుగా హార్దిక్, దూబే తుది జట్టులో ఉండటం దాదాపుగా ఖరారైంది. దీంతో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి ఎదురు చూపులు తప్పేలా లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కోటాలో రవి బిష్ణోయ్ ఎంపిక దాదాపు ఖరారు అయినట్లే. వరుణ్ చక్రవర్తికి నిరాశ తప్పేటట్లు కనిపిస్తోంది.



## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ టాప్

### 16 పతకాలతో అదరగొడుతున్న అథ్లెట్లు

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్లు అదరగొట్టేస్తున్నారు. 19 దేశాలు తలపడుతున్న ఈ పోటీల్లో టీమిండియా పతకాల పట్టికలో దూసుకుపోతోంది. పెరూలోని లిమా వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ హవా కొనసాగుతోంది. భారత్ అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో పతకాలను కైవసం చేసుకుంటున్నారు. పురుషుల విభాగంలో టీమిండియా త్రయం తాజాగా స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ముకేశ్ నేలపల్లి, రాజవర్ధన్, హర్సిమర్ సింగ్ రత్తా 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో బంగారు పతకంతో మెరుపులు మెరిపించారు. దీంతో పతకాల పట్టికలో భారత్ అగ్ర స్థానంలో కొనసాగుతోంది.

ఇప్పటి వరకూ భారత్‌కు 16 పతకాలు లభించాయి. ఇందులో 11 బంగారు పతకాలు ఉండగా, ఒక రజత పతకం, 4 కాంస్య పతకాలు ఉన్నాయి. అంతకు ముందుకు భారత్ క్రీడాకారిణి ఖుషి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషనల్‌లో ఖుషీ 477.3తో మూడో స్థానంలో నిలిచింది. ఎనిమిది మంది బరిలోకి దిగిన ఫైనల్లో నార్వేకు చెందిన సినోవీ బర్గ్ 458.4తో స్వర్ణం, నార్వేకు చెందిన కరోలిన్ లుండ్ 458.3తో రజతం సాధించారు. అంతకు ముందు అర్హత రౌండ్‌లో ఖుషి ఏడో స్థానంలో నిలిచింది. నలుగురు క్రీడాకారిణులు పాయింట్లు సమమవగా, కౌంట్ బ్యాక్‌లో ఖుషి ఏడు, ఇటలీకి చెందిన అనా షివాన్ 8వ స్థానం సాధించి ఫైనల్లో అడుగు పెట్టారు.

## మ్యాచ్ ఫిక్సింగ్‌లో..
## శ్రీలంక స్పిన్నర్‌పై నిషేధం

**న్యూఢిల్లీ:** శ్రీలంక స్టార్ క్రికెటర్, లెఫ్టార్మ్ స్పిన్నర్ ప్రవీణ్ జయ విక్రమపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) కొరడా ఝుళిపించింది. ఈ లంక స్పిన్నర్‌ను ఏడాది పాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి బ్యాన్ విధించింది. ఐసిసి అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు జయవిక్రమ అంగీకరించడంతో అతనిపై నిషేధం విధించింది. ఇందులో భాగంగా కోడ్‌లోని ఆర్టికల్ 2, 4, 7ని జయ విక్రమ ఉల్లంఘించినట్లు తేలింది. జయ విక్రమ చివరిసారిగా 2022లో శ్రీలంక తరపున ఆడాడు.

అంతకు ముందుకు జయ విక్రమపై అంతర్జా తీయ క్రికెట్ కౌన్సిల్ అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినట్లు అభియోగాలు మోపింది. 25 ఏళ్ల జయ విక్రమ మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించారని ఐసిసి ఆరోపించింది. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు, 2021 లంక ప్రీమియర్ లీగ్ సీజన్‌లో అతనిపై ఈ అభియోగాలు మోపింది. జయ విక్రమ లంక ప్రీమియర్ లీగ్‌లో 2021లో జఫ్నా కింగ్స్ తరపున ఆడగా, ఆ జట్టు టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత 2024 సీజన్‌లో జయ విక్రమ దంబుల్లా సిక్సర్ తరపున ఆడాడు.

# టీమిండియాకు బిగ్ షాక్



### విక్టరీతో మహిళా టోర్నీ ప్రారంభించిన పాకిస్థాన్

### ఈ రెండు జట్ల మధ్య 6న హై ఓల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్-2024 రెండవ మ్యాచ్ పాకిస్థాన్-శ్రీలంక మధ్య గ్రూప్ ఎలో చేరింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. శ్రీలంకను 31 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో అన్ని వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక శ్రీలంక మహిళా జట్టు తన మొత్తం ఓవర్లు ఆడి 9 వికెట్లు కోల్పోయి 85 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్‌తో మ్యాచ్‌కు ముందు శ్రీలంకపై విజయం పాకిస్థాన్‌కు మనో ధైర్యాన్ని పెంచిందనే చెప్పాలి. పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా 30 పరుగులు, 2 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికైంది. టాస్ గెలిచిన పాకిస్థాన్ మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించింది. అయితే చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్ గుల్ ఫిరోజా 2 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆమె భాగస్వామి మునిబా అలీ 11 పరుగులు అందించింది. సిద్రా అమీన్ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేక 10 బంతుల్లో 12 పరుగులు చేసి 32 పరుగుల వద్ద 3వ వికెట్‌గా ఔటైంది. ఒమైమా సొహైల్ 18 పరుగులు చేయగా, నిదా దార్ 22 బంతుల్లో 23 పరుగులు చేసింది. ఈ క్రమంలో మరికొన్ని వికెట్లు పడిపోయాయి. దీని వల్ల పాకిస్థాన్‌కు 100 స్కోరు చేయడమే కష్టమేమో అనిపించింది.

కానీ చివరి ఓవర్లలో ఫాతిమా సనా తుఫాను బ్యాటింగ్‌తో 20 బంతుల్లో 3 ఫోర్ల సహాయంతో 30 పరుగులు చేసింది. ఇందులో ఒక సిక్స్ కూడా ఉంది. శ్రీలంక తరపున ఉదేశిక ప్రబోధిని 3 వికెట్లు, సుగందిక కుమారి 3 వికెట్లు తీశారు. కాగా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో శ్రీలంకకు మూడో ఓవర్‌లోనే తొలి భారీ దెబ్బ తగిలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు కేవలం 6 పరుగులకే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత విష్మి గుణరత్నే సహా కొన్ని వికెట్లు వేగంగా పడిపోయాయి.. గుణరత్నే బ్యాట్ నుండి 20 పరుగులు వచ్చాయి. ఇతర బ్యాట్సమెన్లలో నీలక్షిక సిల్వా మాత్రమే గరిష్టంగా 22 పరుగులతో రెండంకెల స్కోరు చేరుకోవడంలో విజయవంతమైంది. ఇది కాకుండా ఎవరూ గణనీయమైన సహకారం అందించ లేకపోయారు. పాకిస్థాన్ తరపున సాదియా ఇక్బాల్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టింది. శ్రీలంకపై అద్భుత ప్రదర్శన చేసి విజయం సాధించిన పాక్ జట్టుకు తదుపరి సవాల్ భారత్ జట్టుతోనే ఉంది. ఈ రెండు జట్ల మధ్య ఈ నెల 6వ తేదీన మ్యాచ్ జరగనుంది.

## ఇరానీ కప్‌లో ముంబాయి భారీ స్కోర్

### లక్ష్య ఛేదనలోనరెస్టాఫ్ ఇండియా దూకుడు



**న్యూఢిల్లీ:** ఇరానీ కప్‌లో రంజీ ఛాంపియన్ ముంబాయ్ జట్టు భారీ స్కోరు సాధించింది. 537 పరుగులు చేసి ముంబయి ఆటాగాళ్లు సత్తా చూపించారు. అయితే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించే దిశగా బరిలోకి దిగిన రెస్టాఫ్ ఇండియా దూకుడును ప్రదర్శిస్తోంది. లక్నో వేదికగా జరుగుతున్న ఇరానీ కప్ రంజీ ఛాంపియన్ మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా ఆ జట్టు 74 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. అభిమన్యు ఈశ్వరన్ 212 బంతుల్లో 151 పరుగులతో నాటౌట్‌గా 12 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి శతకంతో మరిశాడు. ఇక ఇషాన్ కిషన్ 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ 30 పరుగులతో నిలకడగా ఆడుతున్నాడు. కాగా తొలి ఇన్నింగ్స్‌లో రెస్టాఫ్ ఇండియా ఇంకా 248 పరుగులు వెనుకవడి ఉంది. అంతకు ముందు ఓవర్ నైట్ స్కోరు 9 వికెట్ల నష్టానికి 536 పరుగులతో ఆట ప్రారంభించిన ముంబయ్ ఒక్క పరుగు మాత్రమే జత చేసి ఆలౌట్ అయింది.

# ఐదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు: సీతారామన్


**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ప్రభుత్వం తీసుకుంటున్న నిర్మాణాత్మక చర్యల వల్ల సామాన్యుల జీవన ప్రమాణాల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన కౌటిల్య ఎకనామిక్ సదస్సులో పాల్గొన్న ఆమె, వచ్చే ఐదేళ్లలో భారత్‌లో తలసరి ఆదాయం రెట్టింపవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అసమానతలు తగ్గడంతో పాటు గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయన్నారు. తలసరి ఆదాయం 2,730 డాలర్లకు చేరేందుకు మనకు 75 సంవత్సరాలు పట్టింది. మరో రెండు వేల డాలర్లను 5యేళ్లలో చేరుకోగలం. 2047 నాటికి స్వాతంత్ర్యం సంపాదించి శతాబ్దం పూర్తి కానుంది. ఆ సమయానికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ నిలవనుంది అని సీతారామన్ అన్నారు. రానున్న దశాబ్దంలో జీవన ప్రమాణాలు బాగా పెరగనున్నాయని అంచనా వేశారు. అందుకు గత పదేళ్లలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమన్నారు. బ్యాంకుల్లో



నిరర్థక ఆస్తుల విలువ కొన్నేళ్ల కనిష్టానికి చేరిందన్నారు. ప్రస్తుతం బ్యాంకుల వద్ద సమర్థవంతమైన రుణ రికవరీ విధానాలు ఉన్నాయని ఈ సందర్భంగా చెప్పారు.

## పెరిగిన కరెంట్ అకౌంట్ లోటు..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** దేశానికి వచ్చిపోయే విదేశీ మారక ద్రవ్యం మధ్య నికర వ్యత్యాసాన్ని ప్రతిబింబించే కరెంట్ అకౌంట్ లోటు (సిఎడి) పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 9.7 బిలియన్ డాలర్ల అంటే రూ.81 వేల కోట్లు కరెంట్ అకౌంట్ లోటు నమోదైంది. అదే త్రైమాసికానికి చెందిన స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) లో ఈ విలువ 1.1 శాతంగా ఉంది. గతేడాది ఇదే త్రైమాసికంలో దీని విలువ 8.9 బిలియన్ డాలర్లు అంటే 74వేల కోట్లుగా నమోదైంది. అయితే 2024 జనవరి-మార్చి మధ్య కరెంట్ అకౌంట్ 4.6 బిలియన్ డాలర్లు అంటే రూ.38వేల కోట్లు మిగులును నమోదు చేసుకుంది. ఈ మేరకు ఆర్‌బిఐ ఇటీవల నివేదిక విడుదల చేసింది. తొలి త్రైమాసికంలో కరెంట్ అకౌంట్ లోటు పెరగడానికి వాణిజ్య లోటు కారణమని ఆర్‌బిఐ గణాంకాలు పేర్కొం టున్నాయి. 2023 మొదటి త్రైమాసికంలో వస్తు వాణిజ్యలోటు 56.7 బిలియన్ డాలర్లు అంటే రూ.4.7 లక్షల కోట్లు కాగా, 2024 ఇదే కాలంలో ఈ విలువ 65.1 బిలియన్ డాలర్లు అంటే రూ.5.4లక్షల కోట్లకు పెరిగింది. ఎన్నికల అనిశ్చితి నేపథ్యంలో నికర విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్స్ (ఎఫ్‌పిఐ) 2024-25 ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో కేవలం 0.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.5వేల కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్-జూన్ మధ్య విదేశీ వాణిజ్య రుణాలు (ఇసిబి) 5.6 బిలియన్ డాలర్లు అంటే 47వేల కోట్లు నుంచి 1.8 బిలియన్ డాలర్లు రూ.15వేల కోట్లకు పడిపోయాయి. రెమిటెన్సులు మాత్రం 27.1 బిలియన్ డాలర్ల నుంచి 29.5 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా 4.7 బిలియన్ డాలర్ల నుంచి 6.3 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఎన్‌ఆర్‌ఐ డిపాజిట్లు 2.2 బిలియన్ డాలర్ల నుంచి 4 బిలియన్ డాలర్లకు చేరాయి.



## శాంసంగ్ కొత్త ఎత్తు.. వెనక్కి తగ్గని ఉద్యోగులు


**చెన్నై, అక్టోబర్ 4:** చెన్నైలోని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్‌లో కార్మికులు సమ్మె చేస్తున్నారు. మెరుగైన వేతనాలు, తమ యూనియన్‌కు గుర్తింపు కోసం దాదాపునెల రోజులుగా నిరసనలు చేస్తున్నారు. సమ్మె ఆపాలని యాజమాన్యం ఎంత హెచ్చరించినా వెనక్కితగ్గడం లేదు. దీంతో కంపెనీ కొత్త ఎత్తు వేసింది. శాంసంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్-సిఐటియూ నేతృత్వంలో ఉద్యోగులు చేస్తున్న సమ్మెతో గృహోపకరణాల విక్రయానికి కీలకమైన పండుగ సీజన్‌కు ముందు ఉత్పత్తి 80శాతం తగ్గిపోయింది. సమ్మె ఇప్పుడు నాల్గవ వారానికి చేరుకోవడంతో ఉద్యోగుల కుటుంబాలను మచ్చిక చేసుకుని సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు వారి ఇళ్లకు స్నాక్ కిట్‌లను పంపుతోందని నివేదించింది. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి యాజమాన్యం రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. నిరసనను కొనసాగిస్తే వేతనాలు ఆపేస్తామని, విధుల నుంచి తొలగిస్తామని గత నెలలో కంపెనీ హెచ్చరించినట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఇప్పుడు ఉద్యోగుల కుటుంబాలను మచ్చిక చేసుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా వారికి పండ్లు, చాక్లెట్‌లతో కూడిన స్నాక్ కిట్‌లను పంపుతోంది. అంతేకాకుండా కంపెనీ ప్రతనిధులు నేరుగా కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నట్లుగా కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను శాంసంగ్ యాజమాన్యం ఖండించింది.




# వాణిజ్యం

## 25% ఐఫోన్ల ఉత్పత్తి భారత్‌లోనే..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 4:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. త్వరలోనే మరో నాలుగు ఆపిల్ రిటైల్ స్టోర్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ముంబై, ఢిల్లీలో ఉన్న స్టోర్లకు వచ్చిన ఆదరణ నేపథ్యంలో విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించింది. భారత్‌లో ఐఫోన్16 సిరీస్ తయారీ గురించి ఈ సందర్భంగా ప్రస్తావించింది. భారత్‌లో తమ స్టోర్లను పెంచడంపై ఆపిల్ రిటైల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డీర్డ్రే ఓబ్రియన్ ఆనందం వ్యక్తం చేశారు. బెంగళూరు, పుణె, ఢిల్లీ-ఎన్సీ ఆర్, ముంబైలో కొత్త స్టోర్లు తీసుకొస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఐఫోన్ 16 సిరీస్ ఫోన్ల ఉత్పత్తిని భారత్‌లో ప్రారంభించినట్లు ఆపిల్ వెల్లడించింది. మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్ 16ప్రో, 16ప్రో మ్యాక్స్ మోడళ్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది. వీటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలకు ఎగుమతులు చేయనున్నట్లు పేర్కొంది. రానున్న కొన్నేళ్లలో 25శాతం ఐఫోన్ల ఉత్పత్తి భారత్‌లోనే చేయాలని ఆపిల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఐఫోన్16 సిరీస్ మేడ్ ఇన్ ఇండియా ఫోన్లు ఈ నెలలోనే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. వచ్చే యేడాదిలో కొత్త స్టోర్లు అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, 2017లోనే ఆపిల్ భారత్‌లో ఐఫోన్ల తయారీని ప్రారంభించింది. 2023 ఏప్రిల్‌లోనే ఢిల్లీ, ముంబైలో రెండు రిటైల్ స్టోర్లను ప్రారంభించిన విషయం విదితమే.



## బెజోస్‌ను దాటేసిన జుకర్ బర్గ్

**వాషింగ్టన్, అక్టోబర్ 4:** మెటా సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. జెఫ్ బెజోస్‌ను దాటి తొలి సారిగా ఈ స్థానానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం జుకర్ బర్గ్ సంపద 206 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సంపద 205 బిలియన్ డాలర్లు. ఇక ఈ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 256 బిలియన్ డాలర్లతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నారు. భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీ 107 బిలియన్ డాలర్ల సంపదతో 14వ స్థానంలో ఉండగా, 100 బిలి యన్ డాలర్లతో గౌతమ్ అదానీ 17వ స్థానంలో ఉన్నారు. ఇటీవల మెటా షేర్లు అంచనాలకు మించి రాణించాయి. రెండో త్రైమాసికం లో అమ్మకాల్లో మెరుగైన వృద్ధి నమోదవ్వడంతో పాటు ఏఐ చాట్‌బాట్‌లను మరింత శక్తివంతంగా మార్చేందుకు లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లను పెంచడంతో మెటా షేర్లు 23 శాతం పెరిగాయి. ఏఐ రేసులో ముందంజలో నిలిచేందుకు డేటా సెంటర్‌లు, కంప్యూటింగ్ పవర్‌పై మెటా పెద్ద ఎత్తున డబ్బుల్ని వెచ్చిస్తోంది. తాజాగా ఓరియన్ ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్లాసెస్‌ను కూడా పరిచయం చేసింది.



## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబర్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిసాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, కనిష్టాల వద్ద కొనుగోళ్లతో సూచీలు రాణించాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో వరుసగా ఐదో రోజూ నష్టాల్లో ముగిసాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ భయాలు, చమురు ధరలు ఒక్కసారిగా పెరగడం, విదేశీ ఇన్వెస్టర్ల సంపద తరలిపోవడం వంటివి సూచీల పతనానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. రిలయన్స్‌తో పాటు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. ఐటి స్టాక్స్ రాణించాయి. చివరికి సెన్సెక్స్ 808.65 పాయింట్లు నష్టపోయి 81,688 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా ఓ దశలో 25వేల పాయింట్ల దిగువకు చేరి, చివరికి 200.25 పాయింట్లు నష్టపోయి 25,049.85 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు లాభా ల్లో ముగి సాయి. పశ్చిమా సియాలో యుద్ధ వాతా వరణం కారణంగా అంతర్జా తీయంగా ముడిచమురు ధర మళ్లీ పెరిగింది. బ్యారెల్ ధర ప్రస్తుతం 78.38 డాలర్ల వద్ద కొనసాగింది. బంగా రం ఔన్సు 2677 డాలర్ల వద్ద ట్రేడయింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14